# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, మే 15, 2025 | సంపుటి - 20 | సంచిక 124 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## రైతులకు భారీ శుభవార్త



### వచ్చే నెలలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ 2లో

## పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్

### స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటన



2

న్యూఢిల్లీ : పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్ ఇచ్చింది. ఓవైపు భారత్‌తో పాక్ యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ.. తాము పాక్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటించు కుంది. తమకు తామే స్వతంత్ర దేశంగా ఏర్పడినట్టు వెల్లడించింది.

## ఈ సంవత్సరం కుంభవృష్టి!!

- జోరందుకున్న నైరుతీ రుతుపవనాలు!
- మే 27న కేరళను తాకే అవకాశం
- మే 31లోగా రాష్ట్రంలో విస్తరించే అవకాశం



2



## నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..


- 12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు
- పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్
- సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం
- హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు

జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు.

కాళేశ్వరం : దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించు కున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణ లోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగు తుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన 2లో

## 6000 మంది ఉద్యోగులు తొలగింపు

- టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం
- 3 శాతం ఉద్యోగులను తొలగిస్తున్న సంస్థ




2

న్యూఢిల్లీ : ఇటీవల గూగుల్ లేఆఫ్స్ తర్వాత ఇప్పుడు మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఉద్యోగులను తొలగించ్ నుంది. 6000 మంది ఉద్యోగులు అంటే మొత్తం ఉద్యోగులలో దాదాపు 3 శాతం మందిని మైక్రోసాఫ్ట్ తొలగించనుంది.

## చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

- యుద్ధ సమయాన బయటపడిన చైనా, టర్కీ బుద్ధి
- చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు
- పాకిస్థాన్‌కి అండగా ఉంటామని చైనా ముందే ప్రకటన

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో హిందూ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడి తర్వాత భారత్ దానికి కారణమైన వారిని శిక్షించేందుకు 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం పాకిస్థాన్ లోపల ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసి, ప్రపంచానికి తన సైనిక శక్తిని చాటింది. 2లో

## పేదలజీవితాలతో చెలగాటమా

- రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా?
- మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూరపు చర్య
- నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి??
- బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు
- మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?
- 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

హైదరాబాద్ : రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతు న్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభు త్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడా లంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం 2లో

## బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

- ఇండియన్ ఆర్మీ హుంకారానికి తలొగ్గిన పాక్
- గొప్ప మనసు చాటుకున్న భారత్..
- పాక్ రెంజర్‌ను వదిలేసిన ఇండియన్ ఆర్మీ



న్యూఢిల్లీ : భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ అంగీకారం నడుస్తుంది. ఈ క్రమంలో.. భారత్ జవాన్..పూర్ణమ్ కుమార్ షా.. 2025 ఏప్రిల్ 23న అనుకోకుండా బోర్డర్ దాటడంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ షాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఇండియన్ ఆర్మీ పాక్ తో చర్చలు జరుపుతుంది. ఈ నేపథ్యంలో.. పాక్ రేంజర్ల అదుపులో ఉన్న %దీూఖీ% జవాన్ పూర్ణమ్ కుమార్ షాను భారత్ కు అప్పగించారు. బీఎస్ఎఫ్.. జవాన్ పూర్ణమ్ సాహును అటారీ బార్డర్ వద్ద సరిహద్దు దళాలకు పాక్ అప్పగించింది. దీన్ని బీఎస్ఎఫ్ అఫిషియల్‌గా తెలిపింది. బీఎస్ఎఫ్ 182 క బెటాలియన్‌కు చెందిన పూర్ణమ్.. 3లో

## 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

- 2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు



### ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి


### పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని

న్యూఢిల్లీ : న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర పతి భవన్‌లో జరిగిన కార్యక్ర మంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్ర లోని అమరావతిలో జన్మిం చారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు.

మిగతా 2లో

## స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'

- సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ అభివృద్ధి
- ఒడిశాలో విజయ వంతమైన పరీక్షలు



న్యూఢిల్లీ : దేశ రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. శత్రు డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'భార్గవాస్త్ర' కౌంటర్ డ్రోన్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్) ఈ అత్యాధునిక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇటీవలి కాలంలో పెరుగుతున్న డ్రోన్ల ముప్పును ఎదుర్కోవడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. 2లో

## రాష్ట్రంలో 20 శాతం మేర పశుసంపత్తి వృద్ధి లక్ష్యం

- ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో వ్యాక్సిన్ కీలక పాత్ర
- వ్యాక్సిన్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉంది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- బయోలంపివాక్సిన్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



అమరావతి : భారత్ బయోటెక్ అనుబంధ సంస్థ బయోవెట్ రూపొందించిన లంపీ స్కిన్ డిసీజ్ వ్యాక్సిన్ బయోలంపివాక్సిన్?ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ఆవిష్కరించారు. విజయవాడలో పశు సంవర్ధకశాఖ- జీఎఫ్ఎస్టీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైవ్‌స్టాక్ టెక్ ఏఐ 2.0 కాన్‌క్లేవ్‌లో ఈ టీకాను ఆవిష్కరించారు. 2లో

# 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమిలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు. కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రశాంత్ భూషణ్ పోస్టు కోర్టు ధిక్కారమని బెంచ్ తేల్చింది.

## రైతులకు భారీ శుభవార్త

మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చివరి విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా తమ ఈ కేవైసీని పూర్తి చేయాలి. పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్లో కూడా ఈ రూల్ పాటించాలని స్పష్టంగా చెప్పారు. ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రూ. 2,000 మొత్తం రైతుల అకౌంట్లో జమ కాదు. అంతేకాదు రైతులు తమ భూమి రికార్డులు సరి చూసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్స్ ఆధార్ కార్డులతో లింక్ అయి ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఈ ముఖ్యమైన పనులు పూర్తవ్వకుంటే రావాల్సిన డబ్బులు అకౌంట్లో ఆగిపోతాయి. రైతులు తమ ఇళ్ల నుంచే ఓటీపీ ఆధారిత పద్ధతిలో సులభంగా ఈ కేవైసీని పూర్తి చేయవచ్చు. హెూంపేజీలో కనిపించే ఈ కేవైసీ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. తర్వాత ఆధార్ కార్డ్ నెంబర్, అక్కడ కనిపించే సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేయాలి. సెర్చ్ పై క్లిక్ చేసి ఆ తర్వాత ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి. మొబైల్ కు ఓటీపీ వస్తుంది. దాన్ని అక్కడ ఎంటర్ చేస్తే ఇ కేవైసీ ప్రక్రియ కంప్లీట్ అవుతుంది.

## పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్

ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సన్నాహాలు చేస్తున్నామని రాజధాని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ భవనం ఫొటోలు జాతీయ చిహ్నం జాతీయ గీతాన్ని సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేస్తుంది బలూచిస్థాన్. 70 ఏళ్లుగా బలూచిస్తాన్ ప్రజలను పాక్ అణచివేస్తుందంటూ ప్రధాని మోడీకి, ఐక్యరాజ్యసమితికి బలూచ్ వెల్ఫేర్ అసోసియేషన్ లేఖ రాసింది. తమను స్వతంత్ర దేశంగా గుర్తించాలని అందులో పేర్కొంది. భారత్ సహా ఇతర దేశాలు తమ ఎంబసీలు ఏర్పాటు చేసుకోవాలని కోరింది.

## చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

ఈ విజయాన్ని అంతర్జాతీయ వేదికపై పంచుకునేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ ఢిల్లీలో 70 దేశాల రక్షణ ప్రతినిధులను ఒక ప్రత్యేక సమావేశానికి ఆహ్వానించింది. కానీ, ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించలేదు. ఎందుకంటే.. చైనా.. పాకిస్థాన్‌కి అండగా ఉంటామని ముందే ప్రకటించింది. ఇక పాకిస్థాన్‌కు సన్నిహితంగా మారిన టర్కీని సమావేశానికి భారత్ ఆహ్వానించినప్పటికీ, ఆ దేశ రక్షణ ప్రతినిధి రావడం అవసరం లేదని భావించారు. చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు ఉన్నాయి. పాకిస్థాన్‌ని నిరంతర స్నేహితుడిలా మారిన చైనా, భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్‌కి ఆయుధాలు సరఫరా చేస్తోంది. అంతేకాదు.. పాక్‌తో కలిసి.. భారత్‌కి వ్యతిరేకంగా చాలా కుట్రలు పన్నుతోంది. అందుకే భారత్ ఈ సమావేశానికి చైనాను పూర్తిగా దూరం పెట్టింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్, పాకిస్థాన్ సరిహద్దులో చైనా తయారుచేసి, ఇచ్చిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను ధ్వంసం చేసింది. ఈ సమాచారం చైనా ముందు బహిర్గతం కాకూడదని భారత్ భావించింది. అందుకే ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించడం వ్యూహాత్మకంగా సరైనది కాదని నిర్ణయించింది. పాకిస్థాన్‌కు మరో సన్నిహిత స్నేహితుడైన టర్కీని ఈ సమావేశానికి ఆహ్వానించారు, కానీ ఆ దేశ ప్రతినిధి రాకుండా నిరాకరించారు. టర్కీ ఒక జూనియర్ అధికారిని పంపాలని భావించింది, కానీ భారత్ అలాంటి తక్కువ స్థాయి ప్రాతినిధ్యాన్ని అంగీకరించబోమని స్పష్టం చేసింది. దీని అర్థం స్పష్టం. భారత్ ఇప్పుడు దౌత్యపరంగా కూడా తన స్నేహితులు, శత్రువులు ఎవరనే విషయాన్ని నిర్ణయిస్తోంది. ఈ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా 70 దేశాల ప్రతినిధులకు ఆపరేషన్ సిందూర్ విజయాల గురించి వివరించారు. సైన్యం, వాయుసేన, నౌకాదళం, అంతరిక్షం, సైబర్, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలను కలిపి, ఉగ్రవాద కేంద్రాలను ఎలా నాశనం చేశారో వివరించారు. ఈ దాడి కేవలం ఉగ్రవాదులపైనే జరిగిందనీ, పాకిస్థాన్‌లో సామాన్య పౌరులపై కాదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ తప్పుడు ప్రచారాలను కూడా ఈ సమావేశంలో బట్టబయలు చేశారు. సమాచార యుద్ధంలో కూడా భారత్, పాకిస్థాన్‌ను ఎలా వెనక్కి నెట్టిందో చూపించారు. అంతర్జాతీయ వేదికపై కచ్చితమైన వాస్తవాలతో భారత్ వాదనను బలంగా ప్రదర్శించారు. ఈ ఘటనను బట్టీ.. భారత్ ఇప్పుడు సరిహద్దుల దగ్గర మాత్రమే కాకుండా, దౌత్యపరమైన అంశాల్లో కూడా తన స్థానాన్ని బలోపేతం చేస్తోందని స్పష్టం చేసింది. చైనా, టర్కీలకు ఒక రకమైన హెచ్చరికలు పంపినట్లైంది. ఈ రెండు దేశాలూ.. భారత్ దృష్టిలో ఇప్పుడు బ్యాడ్ నేమ్ తెచ్చుకున్నాయి. ఈ యుద్ధం ద్వారా భారత్‌కి రష్యా మరింత దగ్గర అవ్వగా.. చైనా, టర్కీ బుద్ధి బయటపడింది. ఆ రెండు దేశాలతో అప్రమత్తంగా ఉండాలనే విషయం స్పష్టమైంది.

## నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హెూమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

## ఈ సంవత్సరం కుంభవృష్టి!!

న్యూఢిల్లీ, మే14 (ఆర్ఎన్ఏ): నైరుతీ రుతుపవనాలు మే 13న దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. ఇంత త్వరగా రావడం గత ఏడు సంవత్సరాల్లో ఇదే తొలిసారి. ఈ కారణంగా.. ఆల్రెడీ అండమాన్ సముద్రం దగ్గర మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ గాలులు ఇప్పుడు కేరళవైపు తమ ప్రయాణం సాగిస్తాయి. ఇవి మే 27 నాటికి కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా. ఐతే.. ఇప్పటికే కేరళతోపాటూ.. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతీ ఆగమన సమయంలో ఇలా వర్షాలు కురుస్తుండటం కలిసొచ్చే అంశం.వాతావరణంలో వచ్చిన మార్పులు.. ఈ సంవత్సరం అతి భారీ, కుండపోత వర్షాలు కురిపించేందుకు అనుకూలంగా ఉన్నాయి. పైగా నాలుగు రోజులు ముందే వస్తున్నాయి కాబట్టి.. ఈ సంవత్సరం సాధారణంగా కంటే కొంత ఎక్కువగా.. 104 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది అని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మామూలుగా జూన్ 1న కేరళను తాకే నైరుతీ రుతుపవనాలు.. ఈసారి 27నే తాకేలా ఉండటం వల్ల.. దక్షిణాది రాష్ట్రాల్లోకి కూడా త్వరగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.అంచనాలకు తగినట్లే మే 27న కేరళను తాకితే.. 28, 29 తేదీల్లో కర్ణాటకలో విస్తరించే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత 30, 31 తేదీల్లో తమిళనాడు, ఏపీలోని రాయలసీమలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. క్రమంగా అవి ఏపీ, తెలంగాణ అంతటా విస్తరించగలవు. ఐతే.. ఇక్కడే ఒక సమస్య ఉంది. ప్రతీ సంవత్సరం నైరుతీ గాలులు ఏపీ, తెలంగాణకు త్వరగా రావట్లేదు. మన రాష్ట్రాలకు వచ్చేసరికి నెమ్మది అయిపోతున్నాయి. ఇందుకు కారణం.. బంగాళాఖాతం నుంచి వ్యతిరేక దిశలో వచ్చే గాలులే. అందువల్ల జూన్ 2వ వారంలో ఏపీ, తెలంగాణలోకి నైరుతీ రుతుపవనాలు వచ్చే అవకాశాలు ఉంటాయనుకోవచ్చు.మామూలుగా మనం వర్షాల కోసం నైరుతీ గాలులపై ఆధారపడతాం. ఈసారి ఆ అవసరం ఎక్కువగా రావట్లేదు. నైరుతీ రాకముందే.. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు రెండు రాష్ట్రాల్లో తరచూ కురుస్తూనే ఉన్నాయి. పగలంతా వేడి ఉంటూ, రాత్రిళ్లు వానలు పడుతున్నాయి. మరో అదృష్టమేంటంటే.. బంగాళాఖాతంలో భారీగా మేఘాలు ఉన్నాయి. వాటికి తోడు.. ఆగ్నేయ ఆసియా మొత్తం మేఘాలు ఉన్నాయి. అలాగే.. భూమధ్య రేఖ దగ్గర కూడా చాలా మేఘాలు పోగై ఉన్నాయి. ఇవన్నీ అతి భారీ వర్షాలు కురిపించే అవకాశాలు ఉన్నాయి.అంటార్కిటికా నుంచి వస్తున్న సుడి గాలులు.. ఓ వారంలో.. భూ మధ్య రేఖను తాకే అవకాశాలు ఉన్నాయి. ఈ గాలులు కూడా తోడైతే.. ఇక కుండపోత వర్షాలకు అనుకూల వాతావరణం తయారైనట్లే. అందువల్ల ఈసారి వర్షాకాలంతో జాగ్రత్తగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటి నుంచి ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టుకోవాలి. గతేడాది విజయవాడలో కొంత భాగం మునిగిపోవడం చూశాం. ఈసారి అలా జరగకుండా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలు అప్రమత్తం అవ్వాల్సిన పరిస్థితి ఉంది.ఈసారి నైరుతీ రుతుపవనాలు.. రైతులకు బాగా మేలు చేస్తాయి. ఖరీఫ్ సీజన్ పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడతాయి కాబట్టి.. రైతులకు మేలు చేస్తుంది. ఐతే.. ఒక సమస్య కూడా ఉంది. భూమధ్య రేఖ దగ్గర ఉన్న మేఘాలను బట్టీ చూస్తే.. కుండపోత వర్షాలు కురిసేలా ఉన్నాయి. అలా కురిస్తే, రైతులకు ఇబ్బందులు తప్పవు. పంటలు నీట మునిగే ప్రమాదం ఉంటుంది. దీనిపై అధికారులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. ఐఎండీ అంచనాల ప్రకారం.. ఈ సంవత్సరం నైరుతీ రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి జూన్ మొదటి వారంలో ప్రవేశించే అవకాశం ఉంది. అమరావతి శాస్త్రవేత్త ఎస్.కరుణ సాగర్ ప్రకారం, ఉత్తర కోస్తాంధ్రలో అధిక వర్షపాతం నమోదవుతుంది. గత సంవత్సరం రాష్ట్రంలో 21 శాతం అధిక వర్షపాతం నమోదైంది, ఈ సంవత్సరం కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని అంచనా. ఐతే.. గతేడాది వర్షాకాలం ప్రారంభంలో కొద్దిగా వర్షాలు కురిసి.. తిరిగి వర్షాకాలం చివర్లో భారీగా కురిశాయి. ఈసారి ప్రారంభం నుంచే భారీగా కురిసే అవకాశాలు ఉంటాయి. తెలంగాణలో జూన్ 12 నాటికి నైరుతీ రుతుపవనాలు చేరుకునే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం రాష్ట్రంలో సాధారణం కంటే అధిక వర్షం కురిసే అవకాశం ఉందనీ, రైతులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపింది. ఐతే.. ఇప్పటికే తెలంగాణలో వాతావరణం వర్షాలకు అనుకూలంగా ఉంది. అందువల్ల అనుకున్నట్లే నైరుతీ అదే జోరు కొనసాగిస్తే, తెలంగాణలో కూడా కుండపోత వర్షాలు కురిసే ప్రమాదం ఉంటుంది. అంటే ఈ వర్షాలు కొందరికి కలిసొస్తాయి, కొందరికి కష్టాలు తెస్తాయి అనుకోవచ్చు. పైగా మధ్యప్రదేశ్‌లో అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఆ నీరు తెలంగాణకు వస్తే, తెలంగాణలో వరదలు వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. అప్రమత్తంగా ఉండటమే మేలు. మొత్తంగా ఈ సంవత్సరం అధిక వేడిని తెచ్చే ఎల్‌నినో పరిస్థితులు లేవు. పైగా అంటార్కిటికా.. అనుకూల పరిస్థితులు కల్పించింది. అందువల్ల ఈసారి న్యూట్రల్ %జుచీూా% పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటి కారణంగా ఈ సంవత్సరం మంచి వర్షాలు కురుస్తాయని అంచనా. ఈ వర్షాల వల్ల మన తెలుగు రాష్ట్రాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. చెరువులు, కుంటలు కూడా నిండుతాయి. నదులు ఉప్పొంగి ప్రవహించే పరిస్థితి రానుంది. ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉందాం. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో మరో మూడు రోజులు పాటు ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువ అవుతాయని, రానున్న మూడు రోజులు ఎండలకు తీవ్రంగా ఉంటాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ వివరించారు. ఏపీ రాష్ట్రంలో రానున్న రెండు రోజులు భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు వెల్లడించారు. కొన్నిచోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల ఎండలు ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బుధవారం అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, వైఎస్సార్, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, కోనసీమ, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 50-60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున హెూర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు.ఇక గురువారం అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, వైఎస్సార్, కర్నూలు, తిరుపతి జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.అలాగే ఉష్ణోగ్రతలు 41-43ళీ%జ% మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు. విజయనగరం-3, పార్వతీపురంమన్యం-8, తూర్పుగోదావరి-1 మండలాల్లో తీవ్రవడగాలులు (12), మరో 35 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అటు మంగళవారం తిరుపతి జిల్లా వెంకటగిరిలో 43.2, అల్లూరి సీతారామరాజు జిల్లా కొండాయిగూడెం 42.9ళీ%జ%, నెల్లూరు జిల్లా దగదర్తి, ప్రకాశం జిల్లా దరిమడుగులో 42.8ళీ%జ%, ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, ఏలూరు జిల్లా రాజుపోతెపల్లె, పల్నాడు జిల్లా అమరావతిలో 42.7ళీ%జ%, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 42.4ళీ%జ% చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని 16 ప్రాంతాల్లో, పల్నాడు 10, ఏలూరు 8, ప్రకాశం 8, తిరుపతి 8 సహా ఇతర చోట్ల కలిపి 74 ప్రాంతాల్లో 41ళీ%జ% కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డైనట్లు వివరించారు. ఎండ తీవ్రంగా ఉండి బయటకు వెళ్ళేప్పుడు తలకు టోపీ, కర్చీఫ్ కట్టుకోవాలి, గొడుగు కూడా ఉపయోగించాలి. చెవుల్లోకి వేడి గాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని సూచించారు.

## స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'

ఒడిశాలోని గోపాల్‌పూర్ వద్ద గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ పరీక్షలు జరిగినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు తెలిపారు. మొత్తం మూడు దశల్లో ట్రయల్స్ నిర్వహించగా, అన్నింటిలోనూ 'భార్గవాస్త్ర' తన లక్ష్యాలను కచ్చితంగా ఛేదించినట్లు వెల్లడించారు. మొదటి రెండు పరీక్షల్లో ఒక్కో మైక్రో రాకెట్‌ను ప్రయోగించగా, మూడో విడతలో రెండు రాకెట్లను కేవలం రెండు సెకన్ల వ్యవధిలో ప్రయోగించి, డ్రోన్ల సమూహాన్ని విజయవంతంగా నిర్వీర్యం చేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, డ్రోన్ల ద్వారా ఎదురవుతున్న భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థను రూపొందించారు. 'భార్గవాస్త్ర' వ్యవస్థ శత్రు డ్రోన్లను సుమారు 2.5 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి, మైక్రో రాకెట్ల సాయంతో వాటిని కూల్చివేయగలదు. దీనిలోని శక్తివంతమైన రాడార్ వ్యవస్థ 6 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలోని గగనతల ముప్పులను పసిగట్టగలదు. ఈ వ్యవస్థలో రెండు అంచెల రక్షణ ఉంటుంది. మొదటి అంచెలో అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లు ఉంటాయి. ఇవి 20 మీటర్ల పరిధిలోని డ్రోన్ల గుంపును నాశనం చేస్తాయి. రెండో అంచెలో ఉండే గైడెడ్ మైక్రో క్షిపణులు నిర్దేశిత లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదిస్తాయి. తక్కువ ఖర్చుతో, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 'భార్గవాస్త్ర' సముద్ర మట్టానికి 5000 మీటర్ల ఎత్తులోని పర్వత ప్రాంతాలు, కొండల ప్రదేశాల్లో కూడా సమర్థవంతంగా పనిచేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఆత్మనిర్భర్ కార్యక్రమంలో దీన్ని కీలక పరిణామంగా భావిస్తున్నారు.

## పేదల జీవితాలతో చెలగాటమా

మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## 6000 మంది ఉద్యోగులు తొలగింపు

ఇందులో అన్ని స్థాయిల ఉద్యోగులు ఉండనున్నారు. ఇది సంస్థపై విస్తృత ప్రభావం చూపుతుంది. గతంలో 2023లో మైక్రోసాఫ్ట్ 10,000 మంది ఉద్యోగులను తీసివేసింది. కంపెనీ చరిత్రలో అది అతిపెద్ద ఉద్యోగుల తొలగింపు కాగా, తాజాగా తీసుకుంటున్న నిర్ణయం మైక్రోసాఫ్ట్ చరిత్రలో 2వ అతిపెద్ద లేఆఫ్స్ అని చెప్పవచ్చు. కంపెనీ నుంచి తొలగింపునకు గురైన ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ సంస్థ రెండు ఛాయిస్‌లు ఇస్తుంది. ఫస్ట్ ఛాయిస్: ఉద్యోగుల సేవలు నిలిపివేసిన తర్వాత 60 రోజులపాటు జీతం ఇవ్వడం. ఆ ఉద్యోగులు బహుమతులు, బోనస్‌లు పొందడానికి అర్హులు. ఒక ప్రకటనలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధి సీఎన్‌బీసీతో మాట్లాడుతూ.. డైనమిక్ మార్కెట్‌లో సంస్థ విజయానికి అవసరమైన నిర్మాణాత్మక మార్పులను ఎప్పటికప్పుడూ మార్పులు చేస్తుంటామని తెలిపారు. పనితీరు ఆధారంగా తొలగించనున్న ఉద్యోగులకు మెరుగు పడేందుకు సంస్థ కొంత సమయం ఇవ్వనుంది. లేదా వారు 16 వారాల వేతనంతో గ్లోబల్ వాలంటరీ సెపరేషన్ అగ్రిమెంట్ సెలక్ట్ చేసుకోవచ్చు. గత సంవత్సరం జూన్ నాటికి మైక్రోసాఫ్ట్‌లో మొత్తం 2,28,000 మంది ఉద్యోగులు ఉండగా, వారిలో వాషింగ్టన్‌లో 1985 మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. అందుకే సంస్థ తన మొత్తం ఉద్యోగులలో 3 శాతం మందిని తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఖర్చుల నియంత్రణతో పాటు కృత్రిమ మేధస్సు (%ూ×%)లో భారీ పెట్టుబడిని పెట్టాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. ఖర్చుల తగ్గింపు, కొత్త టెక్నాలజీ కోసం పెట్టుబడులు మళ్లించాలన్న నిర్ణయాలతో మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగుల తొలగింపుపై నిర్ణయం తీసుకుంది. మైక్రోసాఫ్ట్ అన్ని నిర్వహణ నియంత్రణలను మరింత పెంచి, వ్యవస్థీకృత వర్క్ విధానం పాటించడంతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పై ఫోకస్ చేస్తోంది. ఏఐపై భారీగా పెట్టుబడులతో కొత్త టెక్నాలజీ ఆవిష్కృతం చేసే దిశగా మైక్రోసాఫ్ట్ అడుగులు వేస్తోంది. కానీ మైక్రోసాఫ్ట్ నిర్ణయం కారణంగా కంపెనీ ఉద్యోగుల్లో 3 శాతం మంది ఉపాధి కోల్పోయి తీవ్ర సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలుస్తోంది.

## రాష్ట్రంలో 20 శాతం మేర పశు సంపత్తి వృద్ధి లక్ష్యం

ఈ వ్యాక్సిన్ పశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వ్యాధిలేని పశు పోషణను ప్రోత్సహించడం ద్వారా రైతులకు, పశుసంపత్తి యజమానులకు మేలు చేస్తుందని బయోవెట్ ప్రతినిధులు సీఎంకు వివరించారు. ప్రపంచంలోనే తొలి, అత్యంత సురక్షితమైన మార్కర్ వ్యాక్సిన్‌గా ఇది గుర్తింపు పొందిందని బయోవెట్ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. లంపీ స్కిన్ వ్యాధి నిర్ధారణ, నియంత్రణకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి బయోలంపివాక్సిన్ ఆమోదం పొందినట్లు చెప్పారు. మన దేశంలో తయారై ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా వ్యాక్సిన్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పశుపోషణ రంగ అభివృద్ధికి ఇది ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో పశుసంపత్తి వృద్ధి లక్ష్యం 20 శాతం మేర ఉందని ఈ వ్యాక్సిన్ ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ టీకా ప్రతి ఏడాది ఒక్కసారి మూడు నెలల పైబడి ఉన్న పశువులకు ఇవ్వాల్సి ఉంటుంది. బయోవెట్ సంస్థ బెంగళూరులోని తమ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 500 మిలియన్ డోసుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. ఈ వ్యాక్సిన్ గ్రామాల్లో పశువుల ఆరోగ్యాన్ని కాపాడటంలో, డైరీ రంగ అభివృద్ధి, గ్రామీణ జీవనోపాధిని పరిరక్షించడంలో గణనీయంగా సహాయపడుతుందని సంస్థ ప్రతినిధులు అధికారులకు తెలిపారు. మరోవైపు పశువుల్లో కాప్రిపాక్స్‌వైరస్ కారణంగా లంపీ స్కిన్ వ్యాధి సంభవిస్తుందని నిపుణులు పేర్కొన్నారు. ఇది గోట్‌పాక్స్, షీప్‌పాక్స్ కుటుంబానికి చెందిన వైరస్ అని తెలిపారు. ఇది సోకిన పశువులు జ్వరం బారినపడడమే కాకుండా వాటి చర్మంపై గడ్డలు ఏర్పడుతాయని చెప్పారు.

# వాణిజ్యమే ట్రంప్ కార్డ్!



మొత్తానికి భారత్– పాకిస్తాన్ ఘర్షణకు తెరదించిన ఘనతను అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ తన ఖాతాలో వేసుకున్నారు. 'ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించింది. సరైన సమయంలో విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించినందుకు రెండు దేశాలకూ ధన్యవాదాలు' అంటూ తన ట్రూత్ సోషల్‌లో ట్రంప్ చేసిన పోస్ట్ సభ్యదేశాలనే కాదు, మన దేశంలోని రాజకీయ పక్షాలను కూడా ఆశ్చర్యంలో ముంచెత్తింది. భారత్– పాకిస్తాన్ ఘర్షణలో తలదూర్చబోమంటూ కాల్పుల విరమణకు సరిగ్గా రెండు రోజుల ముందు అమెరికా ఉపాధ్యక్షుడు స్వయంగా చేసిన ప్రకటన ఏ గాలికి కొట్టుకుపోయిందో తెలియదు. ట్రంప్ ప్రకటన వెలువడిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి సైతం తాము ఇరు దేశాల ప్రధానులతోను, జాతీయ భద్రతా సలహాదారులతోనూ చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. ఉద్రిక్తతలకు తెరదించని పక్షంలో ఇరు దేశాలతో వాణిజ్యం నిలిపేస్తానంటూ తాను తేల్చిచెప్పడంతోనే అవి దిగివచ్చాయని, వాణిజ్యాన్ని తాను వాడినట్లుగా ఇతరులెవరూ వాడలేదని ట్రంప్ చెప్పుకున్నారు. నిజమే, వియ్యానికైనా, కయ్యానికైనా వాణిజ్యమే ఆయనకు ట్రంప్ కార్డు. ఇప్పుడు అదే కార్డును ఉపయోగించి, భారత్– పాక్‌లతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోబోతున్నారు. స్వదేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆయన సామ దాన భేద దండోపాయాలన్నీ ప్రయోగిస్తున్నారు. సుంకాల కొరడా ఝుళిపించి, అనేక దేశాలను వాణిజ్య చర్చలకు రప్పించేలా చేయగలిగారు. రష్యాతో యుద్ధానికి కాలు దువ్విందంటూ ఉక్రెయిన్‌ను తప్పుబట్టి, ఇప్పటివరకూ అమెరికా అందిస్తున్న సహాయాన్ని నిలిపివేస్తామంటూ బెదిరించి, ఆ దేశంలో అరుదైన ఖనిజాల తవ్వకాన్ని గుత్తకు తీసుకున్నారు. కాల్పుల విరమణ తమకు అంగీకారమేనంటూ రష్యా–ఉక్రెయిన్ చేసిన తాజా ప్రకటన దరిమిలా, ఈ ఘనత కూడా ట్రంప్ ఖాతాలోనే పడటం ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే, రష్యాతోనూ ఆయన నేరుగా వాణిజ్య ఒప్పందాలకు ఎగబడతారనడంలో సందేహం లేదు. కొత్త బిచ్చగాడు పొద్దెరగడన్నట్లు అధికార పగ్గాలు చేపట్టిందే తడవు దేశదేశాలనూ బెదిరించి మరీ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం పనిగా పెట్టుకున్న ట్రంప్ మహాశయుడు చైనా కొమ్ములు మాత్రం వంచలేకపోయారు. దాంతో బతిమాలి, బుజ్జగించి బీజింగ్‌ను దారికి తెచ్చుకున్నట్లు తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది. పోటాపోటీగా విధించుకున్న సుంకాలను తగ్గించుకునేందుకు ఇరుదేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా అంగీకారం కుదరడానికి ట్రంప్ ఓ మెట్టు దిగిరావడమే కారణం. రేపోమాపో ఇరాన్‌తోనూ ఇదే విధంగా ఆయన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకున్నా ఆశ్చర్యపోనక్కరలేదు. అణు ఒప్పందానికి తలొగ్గాలని, లేనిపక్షంలో ఏకాకిని చేసి, ఏ సహాయమూ అందకుండా చేస్తామంటూ ఆ దేశాన్ని దారికి తెచ్చుకునేందుకు అమెరికా కుయుక్తులు పన్నుతోంది. విచిత్రమేమంటే, ఈ ఘర్షణలో ట్రంప్ మహాశయుడు భారత్‌తో సమానంగా పాకిస్తాన్‌ను చూడటం. ఉగ్రవాదానికి పాకిస్తాన్ పాలుపోసి పెంచిందన్న నగ్నసత్యం ఆయనకు తెలియనిదేమీ కాదు. ట్విన్ టవర్స్‌పై దాడికి మూలకారకుడైన ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయమిచ్చి ఆదుకున్నది దాయాది దేశమే. పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన ఉగ్రవాదులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారన్నది చేదు నిజం. పహల్గాంలో అమాయక ప్రజల ప్రాణాలు తీసింది కూడా పాక్ ఉగ్రవాదులే. ఇవన్నీ తెలిసినా ప్రస్తుత ఘర్షణలో భారత్‌కు ఎంత ప్రాధాన్యమిచ్చారో అంతే ప్రాధాన్యాన్ని పాకిస్తాన్‌కూ ఇవ్వడం వెనుక కారణాలు వేరు. క్రమక్రమంగా చైనా గుప్పిట్లోకి వెళ్లిపోతున్న దాయాది దేశాన్ని మళ్లీ తన అధీనంలోకి తెచ్చుకోవడం, వీలైతే అప్పులిచ్చి 'ఆదుకోవడం' ఆయన ప్రధాన వ్యూహంగా కనబడుతున్నది. భారత్ వద్దు వద్దంటున్నా పాకిస్తాన్‌కు అంతర్జాతీయ ద్రవ్యనిధి తాజాగా బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం చేయడం వెనుక అమెరికా హస్తం ఉందన్న వార్తలు కూడా వినవస్తున్నాయి. ఇది చాలదన్నట్లు కశ్మీర్ విషయంలోనూ మధ్యవర్తిత్వం నెరిపేందుకు ట్రంప్ ఉత్సాహపడుతున్నారు. ఇరుదేశాలకు చెందిన ఈ వివాదంలో ఇతరుల జోక్యం సహించేది లేదంటూ భారత్ పదేపదే తెగేసి చెబుతున్నా, పట్టించుకోకపోవడం ట్రంప్ తెంపరితనానికి నిదర్శనం. ఒకప్పటిలా పాకిస్తాన్‌తో అంటకాగాలని అగ్రరాజ్యం ఆశిస్తే, ఆసియాలో ప్రబల ఆర్థిక శక్తిగా చైనాకు పోటీగా ఎదుగుతున్న భారత్‌ను దూరం చేసుకున్నట్లే. అదే జరిగితే చైనాను దీటుగా ఎదుర్కొనేందుకు ఆసియాలో పాగా వేయాలన్న అమెరికా కల నెరవేరడం జరగని పని.

## వరంగల్‌లో అందాల అతివల సందడి

### సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు

### వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన

వరంగల్ : మిస్ వరల్డ్ కంటెస్టంట్లు– వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరు కున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు. అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## కల్నల్ సోఫియాపై అనుచిత వ్యాఖ్యలు

### మధ్యప్రదేశ్ బిజెపి మంత్రిపై కేసుకు హైకోర్టు ఆదేశం

భోపాల్ : కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షా చేసిన అవమానకర, మతపరమైన, లైంగిక వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించింది. మంత్రి విజయ్ షాపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర పోలీస్ చీఫ్‌ను ఆదేశించింది. లేకుంటే దీనిని కోర్టు ధిక్కరణగా భావిస్తామని తెలిపింది. పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతీకరంగా భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో కలిసి మీడియాకు బ్రీఫింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన సైనిక చర్యల గురించి వివరించారు. కాగా, మధ్యప్రదేశ్ గిరిజన వ్యవహారాల మంత్రి విజయ్ షా, మంగళవారం మోవ్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కల్నల్ సోఫియా ఖురేషి నుద్దేశించి వ్యాఖ్యలు చేశారు. 'వారు హిందువుల బట్టలు విప్పి చంపారు. వారి సోదరిని మోదీ పంపారు. మేం వారి బట్టలు విప్పలేకపోయాం. కాబట్టి వారి మతానికి చెందిన ఒక కుమార్తెను పంపాం. మా సంఘంలోని సోదరీమణులను మీరు వితంవులు చేశారు. కాబట్టి మీ సంఘంలోని ఒక సోదరి మిమ్మల్ని వివస్త్రను చేస్తుంది. ప్రతీకారం తీర్చుకోవడానికి మీ మతం కుమార్తెలను పాకిస్థాన్‌పైకి పంపవచ్చని మోదీ నిరూపించారని అన్నారు. మరోవైపు మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షా చేసిన ఈ వ్యాఖ్యలపై మజీ సైనిక అధికారులతోపాటు– ప్రతిపక్ష పార్టీలు మండిపడ్డాయి. ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. అయితే తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని విజయ్ షా తెలిపారు. ఎవరైనా తప్పుగా భావిస్తే ఒకసారి కాదు పదిసార్లు క్షమాపణ చెబుతానని అన్నారు.

## బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ సెక్టార్ లో.. విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన ఏప్రిల్ 23న సరిహద్దు వద్ద కొంత మంది రైతులతో కలిసి గస్తీ కాస్తుండగా.. అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే చెట్టు కన్పించడంతో.. అక్కడ విశ్రాంతి తీసుకున్నాడు. అది పాక్ భూభాగంలో ఉన్న విషయం గుర్తించలేకపోయాడు. దీంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ ను కస్టడీలోకి తీసుకున్నాయి.ఈ క్రమంలో జవాన్ విడుదల కోసం.. రెండు దేశాల మధ్య భద్రత దళాలు చర్చలు జరిపాయి. ఈ క్రమంలో ప్రెగ్నెంట్ అయిన జవాన్ భార్య..కేంద్రాన్ని తన భర్తను విడిపించాలని అభ్యర్థించింది. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీ పలు పర్యాయాలు పాక్ తో సంప్రదింపులు జరిపింది. ఈ నేపథ్యంలో దిగొచ్చిన పాక్.. పూర్ణమ్ ను విడుదల చేసింది. ప్రస్తుతం పూర్ణమ్ షాను అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. ప్రస్తుతం మనదేశ జవాన్ కు ఇండియన్ ఆర్మీ వెంటనే సీక్రెట్ ప్రదేశంలో తీసుకెళ్లి పలు మెడికల్ టెస్టులు చేయిస్తుందని తెలుస్తోంది.గతంలో భారత వైమానిక దళం వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ భారత్ బార్డర్ దాటి పాక్ భూభాగంలోకి విమానం లాండ్ చేశాడు. దీంతో పాక్ రేంజర్ లు..అభినందన్ వర్ధమాన్ ను అదుపులోకి తీసుకున్నారు. అప్పుడు కూడా ఇండియా.. దాయాదితో చర్చలు జరిపింది. 10 రోజుల తర్వాత వింగ్ కమాండర్ అభినందన్ వర్తమాన్ ను పాక్ విడుదల చేసింది. ఆయనకు నిర్వహించిన టెస్టులే ఇప్పుడు బీఎస్ఎఫ్ జవాన్ కు కూడా నిర్వహిస్తారు. ముఖ్యంగా బీఎస్ఎఫ్ జవాన్ శరీరంలో ఏదైన బగ్ లేదా మరేదైన గూఢాచార్య పరికరాలు, చిప్ లు అతని శరీరంలో అమర్చారా..? అన్నదానిపై ఇండియన్ ఆర్మీ మెడికల్ అధికారులు నిర్వహిస్తారు. కొన్నిరోజుల పాటు.. బీఎస్ఎఫ్ జవాన్ ను సీక్రెట్ గా అబ్జర్వేషన్ లో ఉంచి, అతని కదలికల్ని ప్రత్యేకంగా అబ్జర్వ్ చేస్తారు. అప్పటి వరకు ఆయనను ఇతరులతో మాట్లాడటానికి కూడా అధికారులు అనుమతించరు.ముఖ్యంగా పాక్ అదుపులోకి తీసుకున్న తర్వాత జరిగిన పరిణామాలు.. మొదలైన విషయాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు జవాన్ తో లోతుగా విచారించనున్నారు. ఆయన చెప్పే విషయాలు, బాడీ మూవ్ మెంట్ అన్నింటిని కూడా సిబ్బంది పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సీక్రెట్ టెస్టుల్ని నిర్వహించి.. అతని శరీరం అంతా స్కాన్ చేసి.. ఆ తర్వాత మాత్రమే మరల అతనిని విధుల్లోకి తీసుకుంటారని తెలుస్తోంది. మరోవైపు ఇండియా,పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుంది. అయిన కూడా ఈ వివాదం మాత్రం ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా ఉందని చెప్పుకొవచ్చు. ఇప్పటికే భారత్ ప్రధాని మోదీ.. ఇక మీద పాక్ నుంచి ఏచిన్న దాడి జరిగిన పాక్ పైయుద్ధం ప్రకటించి నామరూపాల్లేకుండా చేస్తామన్నారు. పాక్ తమను పదే పదే అణుదాడులతో భయపెట్టాలని చూస్తుందన్నారు.తమ వద్ద ఉన్న అణుబాంబులు దీపావళి కోసం దాచుకొలేదని మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిధి దాటితో పరిస్థితులు ఘోరంగా ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే ప్రధాని మోదీ.. త్రివిధ దళాలకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇండియా, పాక్ ల మధ్య సీజ్ ఫైర్ వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. పాక్ దేశానికి చెందిన ఒక రెంజర్.. బార్డర్ దాటి మన దేశం భూభాగంలోకి ప్రవేశించాడు. ముహమ్మద్ అల్లాహ్ మన భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించాడు.వెంటనే అతడ్ని ఇండియన్ ఆర్మీ అరెస్ట్ చేసింది. మరొవైపు గతంలో మన దేశానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా.. పాక్ భూభాగంలోకి అనుకొకుండా వెళ్లాడు. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ క్రమంలో మనం పాక్ రెంజర్ ను, పాక్ మన బీఎస్ఎఫ్ జవాన్ ను వదిలిపెట్టాయి.ముఖ్యంగా దౌత్యంతో ఈ సమస్య పరిష్కారం అయ్యింది. ఈ మేరకు పాక్ ఆర్మీ అధికారులు ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఈ మార్పిడి దౌత్య సంబంధాలలో సానుకూల మార్పును సూచిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## చైనా మ్యాపులో అరుణాచల్

### పలు గ్రామాలకు చైనా పేర్లు

### డ్రాగన్‌కు భారత్ ఘాటు హెచ్చరిక

న్యూఢిల్లీ : అరుణాచల్ ప్రదేశ్ అంశంలో చైనా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి ఖండించింది. ఆ రాష్ట్రాన్ని తమ మ్యాప్‌లో చైనా చూపించుకుంటున్నది. ఇక అరుణాచల్‌లోని పేర్లను కూడా చైనా మార్చేసింది. కొత్తగా పేర్లు పెట్టడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. దీనిపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. ఇదో వ్యర్థ ప్రయత్నమని పేర్కొన్నది. అరుణాచల్ ప్రదేశ్ తమ దేశ భూభాగమని ఇండియా వెల్లడించింది. దీనిపై వృథా ప్రయాసలు మానాలని హితువు చెప్పింది. అరుణాచల్‌ను జాంగ్‌నాన్‌గా చైనా రిఫర్ చేస్తున్నది. టిబెట్‌కు దక్షిణ భాగంగా తన మ్యాప్‌లో ప్రదర్శిస్తున్నది. డ్రాగన్ చేస్తున్న ఆ ప్రయత్నాలు ఇండియా కొట్టివేసింది. పేర్లు మార్చే పక్రియపై చర్యలు తీసుకోవాలని గతంలో రెండు దేశాల ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చాయి. భారత్‌లో అరుణాచల్ ప్రదేశ్ భూభాగం అని, ఆ రాష్ట్రాన్ని తమ నుంచి వేరు చేయలేరని విదేశాంగ శాఖ తెలిపింది. చైనా పేర్లను సృష్టిస్తోందని విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది. ఇండియాలో అరుణాచల్ అంతర్గతమని, విడదీయలేదని విదేశాంగ శాఖ తెలిపింది. గత ఏడాది ఏప్రిల్‌లో రెండు దేశాలు అనేక ప్రాంతాలకు పేర్లు పెట్టాయి. అరుణాచల్ ప్రదేశ్‌లో ఉన్న కొన్ని పట్టణాలక చైనా పేర్లు పెట్టింది. దీనికి బదులుగా టిబెట్‌లో ఉన్న 30 ప్రాంతాలకు ఇండియా పేర్లు పెట్టిన విషయం తెలిసిందే. పేర్లు పెట్టే పక్రియతో చైనా రాజకీయం చేస్తున్నట్లు ఇండియా ఆరోపించింది. అంతర్జాతీయ చట్టాలు, ద్వైపాక్షి ఒప్పందాల ప్రకారం ఆ పక్రియ నిలవదన్నారు.

## బిజెపి వాళ్లకు మెదడు మోకాళ్లలో ఉంది

### ప్రభాకర్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం

### ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్ : కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య డీల్ కుదిరిందని, విలీనం ఖాయమంటూ బీజేపీ నేత ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. బీజేపీ వాళ్లకు మెదడు మోకాళ్ళలో ఉందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ వాళ్ళ బుద్ధిలో మార్పు రావడం లేదన్నారు. అబద్ధాలు ప్రచారం చేయడంలో బీజేపీ వాళ్ళు దిట్ట అంటూ మండిపడ్డారు. నియంతలకు అబద్దాల మీద బాగా ప్రేమ ఉంటుందన్నారు. బీజేపీ వాళ్ళు చాలా జోక్‌గా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ ఎందుకు విలీనం అవుతుందని ప్రశ్నించారు. ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఎవరి వర్గం. ఈటెల రాజేందర్, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఎవరి వర్గం నువ్వు. ఈటలను కేసీఆర్ పక్కకు పెట్టినప్పుడు కూడా ఇన్ని మాటలు మాట్లాడలేదు. జూన్ 2 లేదా డిసెంబర్‌లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం కాకపోతే బీజేపీ పార్టీని రాష్ట్రంలో నిషేధిస్తారా..అని సవాల్ విసిరారు. మాతో పోరాటం మీకు చేత కావడం లేదా'అంటూ ధ్వజమెత్తారు. బీజేపీ, బీఆర్ఎస్ డీఎన్ఏ ఒక్కటే అని ఆరోపించారు. ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ గతంలో ఇలాగే కారు కూతలు కూశారని.. అప్పుడు ఏమైందో ఆయనకు తెలుసన్నారు. ఈ టర్మ్ కాదు వచ్చే టర్మ్ కూడా రేవంత్ రెడ్డి మళ్ళీ సీఎం అవుతారని బీజేపీ వాళ్లకు క్లారిటీ ఉందన్నారు. కాంగ్రెస్ ఎప్పటికీ కలవదని... ఈ మాటే రాహుల్ గాంధీ చెప్పారని స్పష్టం చేశారు. బీజేపీతో బీఆర్ఎస్ పార్టీకి చీకటి రాజకీయ ఒప్పందం ఉందని ఆరోపించారు. ఆంధ్రాలో బీజేపీకి వైసీపీ, టీ–డీపీ, జనసేన బీ టీ–మ్స్ అని అన్నారు. కమలం కాడకు గులాబీ పువ్వుతో అంటు– కట్టారంటూ వ్యాఖ్యలు చేశారు. 'కొడకా అని మిమ్మల్ని అంటే ఊరుకుంటారా' అంటూ అద్దంకి దయాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## టర్కీ మార్బుల్స్ దిగుమతి నిలిపివేత

న్యూఢిల్లీ : భారత–పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో, పాకిస్థాన్‌కు మద్దతుగా నిలుస్తున్న టర్కీకి వాణిజ్యపరంగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పుణేలోని వ్యాపార వర్గాలు టర్కీ నుంచి యాపిల్స్ దిగుమతులను నిలిపివేయగా... అదే కోవలో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ మార్బుల్ వ్యాపారులు టర్కీ నుంచి మార్బుల్ దిగుమతులను పూర్తిగా నిలిపివేయాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ చర్య ద్వారా భారత ప్రభుత్వానికి తమ సంఘీభావాన్ని ప్రకటించడంతో పాటు, దేశీయ మార్బుల్ పరిశ్రమకు ఊతమివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆసియాలోనే అతిపెద్ద మార్బుల్ ఎగుమతి కేంద్రంగా పేరుగాంచిన ఉదయ్‌పూర్‌లో, మార్బుల్ ప్రాసెసర్స్ కమిటీ ఈ మేరకు కీలక తీర్మానం చేసింది. కమిటీ అధ్యక్షుడు కపిల్ సురానా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, "పాకిస్థాన్‌కు టర్కీ అందిస్తున్న మద్దతును నిరసిస్తూ, మా కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా టర్కీతో వ్యాపార సంబంధాలను తెంచుకోవాలని నిర్ణయించారు" అని తెలిపారు. భారతదేశానికి దిగుమతి అయ్యే మొత్తం మార్బుల్‌లో దాదాపు 70 శాతం టర్కీ నుంచే వస్తుందని ఆయన గుర్తుచేశారు. ఈ నిర్ణయం కేవలం ఉదయ్‌పూర్‌కే పరిమితం కాకూడదని సురానా ఆకాంక్షించారు. "దేశంలోని అన్ని మార్బుల్ సంఘాలు టర్కీతో వాణిజ్యాన్ని నిలిపివేస్తే, అది ప్రపంచానికి ఒక బలమైన సందేశాన్ని పంపుతుంది. భారత ప్రభుత్వం ఒంటరి కాదని, దేశంలోని పరిశ్రమలు మరియు యావత్ భారతీయులు ప్రభుత్వానికి అండగా నిలుస్తారని స్పష్టమవుతుంది," అని ఆయన అభిప్రాయపడ్డారు. టర్కీతో వాణిజ్యం నిలిచిపోవడం వల్ల భారతీయ మార్బుల్‌కు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని, తద్వారా దేశీయ పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని కపిల్ సురానా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ 'బాయ్‌కాట్ టర్కీ' పిలుపు ఇతర రంగాలకు కూడా విస్తరించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చర్య టర్కీ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపడంతో పాటు, అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌కు మద్దతిచ్చే దేశాలకు ఒక హెచ్చరికగా నిలుస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ను కలిసి మద్దతుగా నిలిచారు. అంతేకాదు, ఓ సైనిక రవాణా విమానం నిండా డ్రోన్లను పాక్ కు అందించినట్టు కథనాలు వచ్చాయి. భారత్ కూల్చిన డ్రోన్లలో టర్కీ తయారీ అసిస్ గార్డ్ సోంగర్ డ్రోన్ల శకలాలు కనిపించడం పాక్ కు టర్కీ సైనిక సాయం నిజమేనని నిర్ధారిస్తోంది. ఈ పరిణామం టర్కీ పట్ల భారత్ లో తీవ్ర వ్యతిరేకతను రాజేస్తోంది.

## యూపీఎస్సీ ఛైర్మన్‌గా అజయ్ కుమార్

### ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్‌ను కేంద్రం నియమించింది. ఏప్రిల్ 29న ప్రీతి సుదన్ పదవీకాలం ముగిసిన తర్వాత యూపీఎస్సీ ఛైర్మన్ పోస్టు ఖాళీగానే ఉంది. దీంతో తాజాగా అజయ్ కుమార్‌ను యూపీఎస్సీ ఛైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నియామకాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. 1985 నాటి ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అజయ్ కుమార్‌ది కేరళ క్యాడర్. 2019 ఆగస్టు 23 నుంచి 2022 అక్టోబర్ 31 వరకు రక్షణశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు ఇతర పరీక్షలను యూపీఎస్సీ నిర్వహించే విషయం తెలిసిందే. యూపీఎస్సీకి ఓ ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం కమిషన్‌లో ఇద్దరు సభ్యుల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇక, యూపీఎస్సీ ఛైర్మన్‌ను ఆరేళ్ల కోసం అపాయింట్ చేస్తారు. లేదా ఆ వ్యక్తి వయసు 65 ఏళ్లు దాటకుండా ఉండాలి.

## పాకిస్థాన్ మాకు నిజమైన మిత్ర దేశం..

### భవిష్యత్తులోనూ అండగా ఉంటాం

### టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ : నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న తరుణంలో, ఆ దేశ అధ్యక్షుడు ఎర్డోగాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ తమకు నిజమైన మిత్రదేశమని, భవిష్యత్తులోనూ ఆ దేశానికి అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. కాల్పుల విరమణకు సంబంధించి టర్కీకి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధన్యవాదాలు తెలిపిన నేపథ్యంలో, ఎర్డోగాన్ ఆయనను అభినందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. "నా విలువైన మిత్రుడు షెహబాజ్ షరీఫ్.. టర్కీ–పాకిస్థాన్‌ల మధ్య సోదరభావం అనేది నిజమైన స్నేహానికి నిదర్శనం. ప్రపంచంలో కొన్ని దేశాలు మాత్రమే దీన్ని కొనసాగిస్తాయి" అని ఎర్డోగాన్ పేర్కొన్నారు. టర్కీలో శాంతి, స్థిరత్వాన్ని కోరుకున్నట్లే పాకిస్థాన్‌లో కూడా కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. వివాదాల పరిష్కారంలో చర్చలు, రాజీకి ప్రాధాన్యం ఇస్తున్న పాక్ ప్రభుత్వ విధానాన్ని తాము అభినందిస్తున్నట్లు చెప్పారు. "గతంలో మంచి, చెడు సమయాల్లో అండగా నిలిచినట్లే.. భవిష్యత్తులోనూ పాక్‌కు అండగా ఉంటాం. పాకిస్థాన్–టర్కీ దోస్తీ జిందాబాద్!" అంటూ ఎర్డోగాన్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా పాక్ ప్రధానిని 'విలువైన మిత్రుడు'గా ఆయన అభివర్ణించడం గమనార్హం. మరోవైపు, పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టినప్పుడు, ప్రతిగా పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. ఈ సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ పూర్తిస్థాయిలో మద్దతు తెలిపింది. డ్రోన్లతో పాటు యుద్ధనౌకను కూడా పంపించినట్లు వార్తలు వచ్చాయి. సైనిక సాయం కూడా చేసిందని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, శత్రుదేశానికి సాయం చేస్తున్న టర్కీపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 'బాయ్‌కాట్ టర్కీ' నినాదంతో సామాజిక మాధ్యమంలో విస్తృత ప్రచారం సాగుతోంది.

# సంపాదకీయం

## కాల్పుల విరమణతో మోడీ ఇమేజ్ పెరిగిందా..తగ్గిందా!

పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రధాని మోడీ రాజకీయ ఇమేజ్‌ను ప్రభావితం చేసిందా అన్న చర్చ దేశ ప్రజల మధ్య తీవ్రంగా సాగుతోంది. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ దాడులతో ఉగ్రవాద వ్యతిరేక యోధుడుగా ఇమేజ్‌ని సొంతం చేసుకున్న మోడీ ఇప్పుడు ఎందుకిలా చేశారు అనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఎంతగానో బెదిరిపోయింది. అది అనివార్యంగా చర్చలకు వచ్చేలా చేసింది. అయితే, యుద్ధ క్షేత్రంలో దాయది పై పూర్తిగా పై చేయి సాధించిన భారత్.. మరోమారు అది వికృత చేష్టలకు పాల్పడకుండా ఎలాంటి ఒప్పందాలు లేకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకుంది అనేది ప్రశ్న. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌ని భయపెట్టగలిగాము..కానీ అది ఎంత కాలం అనే ప్రశ్న అనివార్యంగా వస్తుంది. ఒకవైపు, కాల్పుల విరమణ.. మరోవైపు పాకిస్తాన్ ఎప్పటిలాగే ఎల్ఓసీ వద్ద తన కుక్కబుద్ధి ప్రదర్శన. అది మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసేందుకు అందివచ్చిన అవకాశాన్ని భారత్ ఎందుకు వదులుకుంది? ఏ ఒత్తిడులకు తలొగ్గి కాల్పుల విరమణకు ఒప్పుకుందో ప్రధాని మోడీ ప్రజలకు చెప్పాలంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం రాజకీయ రాజీగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయితే ఈ నిర్ణయం మోడీ దీర్ఘకాల వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుందని అధికార వర్గాలు అంటున్నాయి. కానీ దీనిని అర్థం చేసుకునే స్థితిలో ఇప్పుడు భారత ప్రజలు ఉన్నారా? విమర్శకులు కూడా ఈ నిర్ణయాన్ని మోడీ స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌కు ఎదురుదెబ్బగా చూస్తున్నారు. పాకిస్తాన్ బలహీనత, అంతర్జాతీయ ఒత్తిడి ఈ ఒప్పందానికి దారితీశాయనేది బహిరంగ రహస్యం. ఏదేమైనా, ఆపరేషన్ సిందూర్ తో ప్రధాని మోడీ ఇమేజ్ ఒక్కసారిగా పైకెళ్లి, ఆ తర్వాత ఆయన భక్తులు కూడా ఉస్సూరుమనే పరిస్థితి ఏర్పడిందనేది కళ్లముందు కనిపిస్తున్న నిజం. వారే కాదు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, రక్షణ రంగ నిపుణులు, కళాకారులు, జర్నలిస్టులు ఇలా ప్రతీ ఒక్కరూ తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆత్మరక్షణలో పడిన ప్రధాని మోడీ డ్యామేజీ కంట్రోల్‌కు దిగినట్టు కనిపిస్తోంది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించడం, ఆ మరుసటి రోజే పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించడం ఇందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'కాల్పుల విరమణ'పై ఆగ్రహంతో ఉన్న వారిని తన ప్రసంగంతో దారికి తెచ్చుకోవాలని ప్రధాని మోడీ ఎంతో ప్రయత్నించారు. భావోద్వేగపూరిత సంభాషణలతో స్పీచ్‌ను కొనసాగించారు. అయితే, ప్రజలు, మేధావులు మోడీ నోటివెంట వినాలనుకొన్నది సెంటిమెంట్ స్పీచ్ కాదు. 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని ఎందుకు, ఏ పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందన్న దానిపైనే అందరి ఆసక్తి నెలకొంది. అయితే, తన ప్రసంగంలో ఆ విషయాన్నే మోడీ దాటవేశారు. 'ట్రంప్ వాణిజ్య బెదిరింపుల వ్యాఖ్యల'పై కూడా ఆయన స్పందించలేదు. దీంతో మోడీ వైఖరిపై అందరూ మండిపడ్డారు. ప్రసంగం నిస్తేజంగా ఓ ప్రహసనంలా సాగిందని ధ్వజమెత్తారు. జాతినుద్దేశించి మాట్లాడటం పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యామ్నాయం కాదని, బాధ్యతల నుంచి ప్రధాని తప్పించుకోలేరని ప్రముఖ జర్నలిస్ట్ రాజు పార్లేకర్ వంటి వారు బహిరంగంగానే విమర్శించారు. 'ట్రంప్ వాణిజ్య వ్యాఖ్యల'పై తన ప్రసంగంలో ఒక్కమాట కూడా ప్రధాని ఎత్తలేదు. అయితే, ప్రసంగం అయ్యాక.. అమెరికాతో చర్చల్లో వాణిజ్యం ప్రస్తావనే రాలేదంటూ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఓ మొక్కుబడి ప్రకటనను విడుదల చేశాయి. దీంతో నెటిజన్లు మరింతగా మండిపడ్డారు. మొత్తంగా తన ప్రసంగం కూడా ప్రభావం చూపలేదని గ్రహించిన ప్రధాని మోడీ మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి జవాన్లతో ముచ్చటించారు. పనిలోపనిగా సైనికుల్లో ధైర్యాన్ని నింపేలా ప్రసంగించారు. భారత ఆడపడుచుల సిందూరం తుడిచిన వారి నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశామంటూ మాట్లాడారు. భారత్‌ను, ప్రజలను రక్షించుకోవడానికి ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకొంటామన్నారు. ఐతే, ఈ పర్యటన కూడా బెడిసికొట్టినట్టే కనిపిస్తోంది. జవాన్లతో మోడీ చేసిన వ్యాఖ్యలపై కూడా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'పహల్గాం మహిళల సిందూరాన్ని దూరం చేసిన ఉగ్రవాదులను, వారిని ఎగదోసిన పాక్‌ను విడిచిపెట్టడమేనా మీరు చెప్తున్న ఆ పెద్ద నిర్ణయం' అంటూ నెటిజన్లు మోడీ వీడియోను ట్యాగ్ చేస్తూ ఎద్దేవా చేస్తున్నారు. యుద్దానికి ముందు లేదా యుద్ధం జరుగుతున్నప్పుడు నాయకుడు అనే వాడు సైన్యంలో ధైర్యాన్ని నూరిపోయడం చూశాంగానీ, యుద్ధం పూర్తయ్యాక వెళ్లడమేంటని మోడీని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. లైవ్ స్ట్రీమింగ్, యూట్యూబ్, ఎఫ్‌బీ, ఎక్స్ లైవ్ వీడియోల్లో మోడీ ప్రసంగాల కు వ్యూయర్‌షిప్ భారీగా తగ్గింది. మరోవైపు, 'కాల్పుల విరమణ' నిర్ణయంపై నెటిజన్లు మోడీ సర్కారుపై విమర్శలు చేయడం .. ఇంతలో 'మాదే విజయమ'ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించటం జరిగిపోయాయి. పాక్ సైనికులు మిఠాయిలు పంచుకొంటూ సంబురాలు చేసుకొన్న వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో మోడీ ప్రభుత్వంపై విమర్శల తీవ్రత మరింత పెరిగింది. ఇంటా బయటా ముప్పేట దాడి పెరుగుతుండటం, ఇంతలోనే 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని పక్కనబెట్టి సరిహద్దుల్లో పాక్ మళ్లీ డ్రోన్ల దాడులతో కవ్వింపులకు పాల్పడుతుండటంతో ఎన్డీయే ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. డ్యామేజీ కంట్రోల్ చేసుకోకుంటే పరిస్థితి చేజారే ప్రమాదమున్నదని గ్రహించిన ప్రధాని మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. అయితే, అంతకు ముందే లైన్‌లోని వచ్చిన ట్రంప్.. వాణిజ్యం ఆపేస్తానని బెదిరించడంతోనే భారత్-పాక్ కాల్పుల విరమణకు ఒప్పుకొన్నాయని బాంబు పేల్చారు. దీంతో మోడీ సర్కారు తీవ్ర ఇరకాటంలో పడింది. మొత్తంగా 'కాల్పుల విరమణ' ప్రకటన, దాని తదనంతర పరిణామాలపై ప్రధాని మోడీ ఆత్మరక్షణలో పడి ఇమేజ్ మేకోవర్ కోసం ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయని చెప్తున్నారు. రాబోవు రోజులలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.

# కాల్పుల విరమణ వ్యూహమా? ఒత్తిడినా?




పహల్గాం ఉగ్రదాడి భారతదేశ ప్రజల హృదయాలను తీవ్రంగా గాయపరిచింది. అమాయకులైన పర్యాటకులను మతం పేరు అడిగి మరీ చంపిన విధానాన్ని దేశం జీర్ణించుకోలేకపోయింది. దేశవ్యాప్తంగా ఆందోళనలు, ఆవేదనలు వెల్లువెత్తాయి. ఈ దాడికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఉగ్రవాద స్థావరాలపై సంచలనాత్మక ప్రతీకార చర్యగా నిలిచింది. శత్రు శిబిరాల్లోని వందకు పైగా ఉగ్రవాదులను (%ఱఅఎఱ జం జ్ఞుఎఱర్ఘఅ ఘుతీ%) మట్టుబెట్టడం ద్వారా భారత సైన్యం తమ నిపుణతను, ధైర్యాన్ని మరోసారి నిరూపించింది. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే క్రమంలో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ఒక్కటైన తీరు, రాజకీయాలను వీడి ఏకమైన నాయకుల ప్రవర్తన, ప్రతి భారతీయుడి గుండె చప్పుడులో ఉగ్రవాదాన్ని అణచివేయాలనే ఆకాంక్ష, అన్ని కలిసి దేశంలో జాతీయ చైతన్యాన్ని రగిలించాయి. కానీ, పరిస్థితి ఇక్కడితో ఆగలేదు. సరిహద్దుల్లో పాకిస్తాన్ (%ఱఅఎఱ జం జ్ఞుఎఱర్ఘఅ ఘుతీ%) కాల్పులకు తెరలేపింది. పాకిస్తాన్ ప్రతీ ఒక్క దాడికి భారత సైన్యం అనూహ్య ధైర్యంతో, సమర్థవంతంగా బదులిచ్చింది. ఈ పరిణామాల వల్ల రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉధృత స్థాయికి చేరాయి. ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే, రెండు అణ్వాయుధ దేశాల మధ్య యుద్ధం తప్పదేమోననే భావన అంతర్జాతీయంగా ఆందోళన వెల్లువెత్తాయి. ప్రపంచంలోని దేశాలన్నీ భారత్ -పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఈ ఉద్రిక్తతలు ఎంతవరకు వెళతాయేమోనని ఆందోళన చెందాయి. ఇటువంటి ఉద్విగ్న వాతావరణంలో 'కాల్పుల విరమణ' అనే ప్రకటన ఒక్కసారిగా వినిపించడం దేశప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇది భారత్ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయమా? లేక అంతర్జాతీయ ఒత్తిడికి స్పందనగా వచ్చిన ఫలితమా? అనే సందేహాలు, అనుమానాలు దేశ మొత్తం విస్తరించాయి. దేశ ప్రజలలో నెలకొన్న ఈ సందేహాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్వీట్ మరింత బలపరిచింది.

ఆయన ట్వీట్ కాల్పుల విరమణలో అమెరికా పాత్ర ఉందన్న ఊహాగానాలకు ఊపునిచ్చింది. అమెరికా అధినేత ఈ పరిణామాల్లో భాగం కావడం అనుమానాలకు తావిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో 2025 మే 12న, భారత్ పాకిస్తాన్ మధ్య డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డిజిఎంఒ) స్థాయిలో హాట్‌లైన్ ద్వారా కీలక చర్చలు జరిగాయి. ఈ చర్చలలో ప్రధానంగా చర్చించబడిన అంశాలు, పూర్తి కాల్పుల విరమణ: లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద రెండు దేశాలు కాల్పులు జరగకుండా పరస్పర అంగీకారానికి వచ్చాయి. సైనికుల తగ్గింపు: సరిహద్దు, ముందస్తు ప్రాంతాలలో సైనికుల సంఖ్యను తగ్గించే చర్యలను వెంటనే అంగీకరించారు. శాంతి, స్థిరత్వం: పరస్పర శాంతి, స్థిరత్వాన్ని కాపాడేందుకు, ఎటువంటి శత్రుత్వ చర్యలు లేకుండా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ చర్చలు, 2025 మే 10న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందాన్ని కొనసాగించేందుకు, సరిహద్దు ప్రాంతాలలో శాంతిని పునరుద్ధరించేందుకు కీలకంగా ఉన్నాయి. అయితే, ఈ డిజిఎంఒల చర్చల తర్వాత కొన్ని గంటల్లోనే, లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద కాల్పులు జరిగాయనే వార్తలు కొన్ని వచ్చాయి. భారత్, పాకిస్తాన్ కాల్పుల విరమణ ఉల్లంఘించిందని ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలను పాకిస్తాన్ ఖండించింది. ప్రస్తుతం పరిస్థితి సున్నితంగా ఉంది, రెండు దేశాలు పరస్పరం శాంతిని కాపాడేందుకు చర్చలు కొనసాగిస్తున్నాయి. ఈ చర్చలు మొదటి దశ మాత్రమే. భారత్- పాకిస్తాన్ మధ్య జరిగిన చర్చలు, రెండు దేశాల మధ్య మారుతున్న దృక్పథానికి సంకేతంగా భావించవచ్చు. ఈ చర్చలు ఒక సానుకూల సంకేతంగా కనిపిస్తున్నా వీటి వెనక దాగిన మౌలిక ఉద్దేశం ఏమిటో స్పష్టంగా తెలియడం లేదు. యుద్ధ వాతావరణం నుండి చర్చల దశకు జరిగిన ఈ మార్పు ఒక ఊరట నిచ్చే అంశమే. అయితే, ఈ మార్పు తాత్కాలిక శాంతికి సంకేతమా? లేక దీర్ఘకాలిక సుస్థిరతకు మార్గనిర్దేశమా? అనే ప్రశ్నలకు స్పష్టత రావాల్సి ఉంది. ఇక్కడే మన భారత ప్రధాని నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2025 మే 12న జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై తీవ్రంగా స్పందించారు. ఆ దాడిలో అమాయక ప్రజల ప్రాణాలు పోవడం దేశాన్ని కలిచివేసిందని పేర్కొన్నారు. దానికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని, భారతదేశ సైనికుల వీరత్వానికి నిదర్శనమని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని, భవిష్యత్తులో కూడా దేశ భద్రతకు భంగం కలిగించే శక్తులపై భారత్ తగిన తీరులో స్పందిస్తుందని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే పాకిస్తాన్ కఠిన పరిణామాలకు సిద్ధంగా ఉండాలని మోడీ స్పష్టంగా హెచ్చరించారు. శాంతి కోసం మన ప్రయత్నం కొనసాగుతుంది, కానీ దేశ భద్రతకు భంగం కలిగించే ఎవ్వరినీ విడిచిపెట్టం అనే ప్రధాని మోడీ సందేశం ఒక వైపు శాంతికి మద్దతు ఇస్తూనే, మరోవైపు దేశరక్షణ విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గబోమనే సంకేతాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. శాంతికి మద్దతు, భద్రత విషయంలో రాజీ లేదు అనే ప్రధాని సందేశం మలిదశ చర్చలకు గట్టి పునాది వేసిందని చెప్పవచ్చు. ఈ మొత్తం పరిణామాలను సమగ్రంగా విశ్లేషిస్తే, కాల్పుల విరమణ వెనక వ్యూహాత్మక స్పష్టత ఉందా? లేక అంతర్జాతీయ ఒత్తిడికి లోబడి తీసుకున్న తాత్కాలిక నిర్ణయమా? అనే సందేహం ప్రజల మనసుల్లో ఇంకా మిగిలే ఉంది. శాంతి అత్యవసరం అయినా, అది స్థిరంగా నిలవాలంటే స్పష్టమైన దిశానిర్దేశం, బలమైన కార్యాచరణ అవసరం. శాంతి పేరుతో మౌనంగా తలవంచడం భవిష్యత్‌కి ప్రమాదకరంగా మారవచ్చు. శాశ్వత శాంతికి ధైర్యవంతమైన నిర్ణయాలు, ప్రజల రక్షణను కేంద్రీకరించిన వ్యూహం అవసరం. ప్రపంచ ఒత్తిడుల కంటే దేశ భద్రతే ప్రథమ లక్ష్యం కావాలి. యుద్ధం ఉపశమనం ఇవ్వదు, కానీ శాంతి నిలబడాలంటే దానిని భంగం చేసే శక్తులకు భయం కలిగించే సామర్థ్యం మనకు ఉండాలి. బలహీన దేశాల శాంతి ఎప్పుడూ దాడుల అంచులపై నడిచిందని, శాంతి కోసం మూల్యం చెల్లించాల్సి వచ్చిందని చరిత్ర చెబుతుంది. అందుకే, శాంతిని మాటలతో కాదు, శక్తితో రక్షించాలి. శత్రువు మనపై దాడికి ముందు పది మేరలు ఆలోచించాలంటే, మన దగ్గర అగ్ని పేటిక ఉందనే భయం ఉండాలి. %-% అది అణ్వాయుధం కావచ్చు, అధునాతన సైనికశక్తి కావచ్చు, అంతర్జాతీయ మద్దతు కావచ్చు. కనికరం లేకుండా ఉగ్రవాద దేశాలకు ఇవ్వవలసిన సందేశం ఒకటే: 'మన దేశాన్ని తాకడమంటే చితిమంటకు ఆహ్వానం' పలకడమని. జై భరత మాత.

## భారత ప్రభుత్వం కీలక నిర్ణయం

### చైనా ప్రభుత్వ అధికార మీడియా ఖాతాల నిషేధం

న్యూఢిల్లీ : భారత సాయుధ బలగాలపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నాయన్న కారణంతో భారత ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. చైనా ప్రభుత్వ అధికార మీడియా సంస్థలైన గ్లోబల్ టైమ్స్ మరియు జిన్హువా కు చెందిన ఎక్స్ ఖాతాలను నిషేధించింది. ఈ సందర్భంగా, చైనాలోని భారత రాయబార కార్యాలయం ఇటీవల వాటిని తప్పుడు వార్తల ప్రచారం చేయొద్దని హెచ్చరించినా, అవి తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని కొనసాగించడంతో ఈ చర్య తీసుకుంది. పాకిస్థాన్ అనుకూల ఖాతాలు మరియు కొన్ని అంతర్జాతీయ మీడియా వేదికలు భారత రాఫెల్ యుద్ధ విమానం కూల్చివేశారన్న తప్పుడు వార్తను వైరల్ చేయగా, పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందం దానిని తప్పుడు సమాచారం అని ఖండించింది. పాకిస్తాన్ ప్రచారం చేసిన ఫోటో 2021లో పంజాబ్‌లోని మోగా జిల్లాలో కూలిన మిగ్-21 కు సంబంధించినదని అధికారికంగా స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాల పేర్ల మార్పుపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందన ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు చైనా నకిలీ పేర్లు పెట్టడాన్ని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. "అరుణాచల్ ప్రదేశ్ భారతదేశానికి విడదీయరాని భాగం" అని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ు "చైనా ఎన్నిసార్లు పేర్లు పెట్టినా వాస్తవం మారదు" అని పేర్కొన్నారు.

## జైల్లో అదనపు సౌకర్యాలు కల్పించండి

### గాలి జనార్ధన్ రెడ్డి పిటిషన్

హైదరాబాద్ : ఓబుళాపురం మైనింగ్ కుంభకోణం కేసులో చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న గాలి జనార్ధనరెడ్డి, తనకు జైలులో అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నాంపల్లి సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఓబుళాపురం మైనింగ్ కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం సీబీఐ కోర్టు గాలి జనార్ధనరెడ్డిని దోషిగా నిర్ధారించి ఏడేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. జైలులో ఇప్పటికే అందుతున్న వసతులకు తోడు, మరిన్ని వ్యక్తిగత, ఆరోగ్య సంబంధిత అదనపు సదుపాయాలు కావాలని గాలి జనార్దనరెడ్డి అభ్యర్థించారు. ఇందుకోసం తన న్యాయవాదుల ద్వారా నాంపల్లిలోని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ కోర్టు రిజిస్ట్రీ వద్ద పరిశీలనలో ఉంది. త్వరలో విచారణకు స్వీకరించాలా అనే విషయంలో న్యాయమూర్తి నిర్ణయం తీసుకోనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ స్కాం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో గాలి జనార్దనరెడ్డి, ఆయన సహచరులు అక్రమంగా ఖనిజ సంపదను తవ్వి వేల కోట్ల రూపాయల మేర అక్రమ ఆదాయాన్ని సంపాదించినట్లు సీబీఐ ఆధారాలు సేకరించింది. విచారణ అనంతరం కోర్టు ఆయనకు శిక్ష విధించింది.


## మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం

### పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారిక ప్రకటన

న్యూఢిల్లీ : భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను టార్గెట్ చేసి విరుచుకుపడింది. ఈ వైమానిక దాడుల్లో అనేక మంది టెర్రరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో జైషే మహమ్మద్ అధినేత మసూద్ అజార్ ఫ్యామిలీకి చెందిన 14 మంది మృతి చెందడం గమనార్హం. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రభుత్వం స్పందిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు రూ. కోటి చొప్పున నష్టపరిహారం అందజేస్తామని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారికంగా ప్రకటన చేశారు. ఈ ప్రకారం, మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం వచ్చే అవకాశముంది. వైమానిక దాడుల్లో తన సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య, మరదలు, మరో ఐదుగురు చిన్నారులు మృతిచెందినట్లు మసూద్ అజార్ ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే. మసూద్ అజార్ ఫ్యామిలీలో ప్రస్తుతం అతనొక్కడే బ్రతికి ఉన్నట్లు భావిస్తున్నారు. దీంతో ప్రాణాలు కోల్పోయిన ఆ 14 మందికి అతనే వారసుడు కాబట్టి, పాకిస్థాన్ ప్రభుత్వం ఇచ్చే రూ. 14 కోట్లు అతనికే దక్కుతాయని అంచనా వేస్తున్నారు.

## అర్ణవంలో స్వర్ణ ద్వారక

మూలంలో కాలయవన నారద సంవాదం కానరాదు. జరాసంధుని చివరి- 18వ దాడికి ముందు 'నారద ప్రేషితో వీరో యవనో ప్రత్యదృశ్యత'- నారదుడు పంపిన యవన వీరుడు కనిపించాడని మాత్రమే ఉంది. కాని, తెలుగులో- యవనుడు కోరగా నారద ముని గావించిన మారజనకుని, యదువీరుని సింగారపు స్వరూప స్వభావ వర్ణన అమాత్యుని ఇంపెసలారే- అందమైన పెంపుదలగా వెలుగు చూసింది. జగత్కల్యాణ కారకుడైన కలహప్రియుడు నారదుడు కాలయవనునితో.. 'యవనేశ్వరా! ఆ భువనేశ్వరుడు నీల మేఘశ్యాముడు. నాళీక- కమలాల వంటి కన్నులు కలవాడు. పూర్ణచంద్రుని వంటి మోము వాడు. ఆజానుబాహువు. శ్రీవత్సమనే పుట్టుమచ్చతో చూపట్టు (కనిపించు) విశాలమైన వక్షఃస్థలం కలవాడు. కంఠంలో కౌస్తుభమణి కాంతులీనుతూ ఉంటుంది. సంపత్కరమైన పసుపు పచ్చని పట్టు పుట్టాలు ఆకట్టుకుంటాయి. చెవులలో మకర కుండలాలు చెలువు (అందం)గా కరము (మిక్కిలి) వెలుగుతుంటాయి. ఇంతవాడు, అంతవాడని ఎంతవాడైనా కొంతైనా చెప్పలేని వింత పోకడలతో అంతుచిక్కని వాడు. తాను వెలుగుతూ అన్ని దిక్కులను వెలుగుతో నింపువాడు. త్రికాలా బాధ్యుడు- అన్ని వేళలలో అంతటా వర్తించు- వసించు సర్వవ్యాపకుడు. పట్ట నేర్చిన వానికే కాని లోపడని- పట్టుబడని, లోగుట్టు తెలియని వాడు'. శుకముని- అవనీపతీ! నారదముని ఇలా కృష్ణుని రూపురేఖలు వర్ణించగా విని యవనుడు- 'ముని పుంగవా! యాదవుడనగా ఎంతవాడు? ప్రళయాంతకుడైనా తల ఒగ్గక నన్నెదిరిస్తే కదనంలో అతనిని నా నిశితమైన అస్త్రాల అగ్గిమంటలలో బుగ్గి చేస్తా' అని నారదునితో వీరోక్తులాడి, మూడు కోట్ల మ్లేచ్ఛ (మలేచ్ఛులే- మలమును ఆశించువారే మ్లేచ్ఛులు) వీరులను కూర్చుకొని మధురాపురిని ముట్టడించాడు. అది కని (చూచి) అనిరుద్ధుడు (ఎవ్వని చేతనూ అడ్డగింపబడని) కృష్ణుడు బలరామునితో ఇలాగని ఆలోచించాడు 'అన్నా! కాలయవనుడు అకాలంలో నగరాన్ని ఆక్రమించాడు. ఈ రోజో, రేపో మగధ రాజు కూడ మనపై దాడి చేయవచ్చు.



ఆధ్యాత్మికం

## గుట్టగా మారిన పొట్టకు ఛూమంత్రం.. సరిగ్గా ఆ సమయంలో తాగారంటే వెన్నలా కరగాల్సిందే..




యాపిల్ సైడర్ వెనిగర్‌లో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. మీరు దీన్ని నీటిలో కలిపి ప్రతిరోజూ తాగితే, బరువు తగ్గడంతోపాటు అనేక తీవ్రమైన వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా.. ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కొంచెం గోరు వెచ్చని నీటిలో ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగడం వల్ల కలిగే ఐదు ప్రయోజనాలు, ఎప్పుడు తాగితే మంచిది అనే విషయాలను ఇప్పుడు తెలుసుకోండి.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాపిల్ వెనిగర్ తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రమాదకరమైన బ్యాక్టీరియా నుంచి శరీరాన్ని దూరంగా ఉంచుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది: రీసెర్చ్‌గేట్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. యాపిల్ సైడర్ వెనిగర్ రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ గ్లైసెమిక్ ఎఫెక్ట్, యాంటీ దయాబెటిక్ లక్షణాలు దీనికి కారణం.. జీర్ణక్రియ సమస్యల నుంచి ఉపశమనం: యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సులభం అవుతుంది. ఇది అజీర్ణం, గ్యాస్ వంటి కడుపు సమస్యల నుంచి కూడా ఉపశమనం అందిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది: ఆపిల్ సైడర్ వెనిగర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుంది. బరువు తగ్గడంలో కూడా మేలు చేస్తుంది: యాపిల్ వెనిగర్ ఊబకాయాన్ని తగ్గించడంలో ప్రయోజనకరంగా పరిగణిస్తారు. హార్వర్డ్ హెల్త్ ప్రకారం, 2009లో 175 మందిపై జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, 3 వారాల పాటు 1-2 టీస్పూన్ల వెనిగర్‌ను తీసుకునే వ్యక్తులు 2-4 పౌండ్ల బరువును తగ్గారని కనుగొన్నారు. ఈ సమయంలో తీసుకోవడం వల్ల వేలు జరుగుతుంది.. 1-2 టీస్పూన్ల యాపిల్ వెనిగర్‌ను నీటిలో కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తాగడం చాలా ప్రయోజనకరమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

## మధుమేహ వ్యాధిగ్రస్తులు కుంకుమ పువ్వు తీసుకుంటే.. కేవలం 8 వారాలలో ఈ మార్పు చూడోచ్చు!



ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలా దినుసు ఏదంటే టక్కున గుర్తొచ్చేది కుంకుమపువ్వు. ఈ పువ్వు ఉత్పత్తికి సాగు చేసే విధానం కారణంగా, కుంకుమపువ్వు ధర అత్యధికంగా ఉంటుంది. నిజానికి.. ఇతర మసాలా దినుసుల కంటే కుంకుమపువ్వు వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఎక్కువ. అవేంటో తెలుసుకుందాం.. కొన్నిసార్లు కోపం రావడం, కొన్నిసార్లు ఏడవడం.. ఇలాంటి మానసిక కల్లోలం తరచుగా రావడం అస్సలు మంచిది కాదు. ఈ పరిస్థితిలో కుంకుమపువ్వు సహాయం తీసుకోవచ్చు. కుంకుమపువ్వు మనస్సును ఆరోగ్యంగా ఉంచుతుందని, డిప్రెషన్ లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆందోళనను తగ్గించడంలోనూ కుంకుమ పువ్వు సహాయపడుతుంది. కుంకుమపువ్వులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కుంకుమపువ్వు తినడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఆహారంలో కుంకుమపువ్వును తప్పక తీసుకోవాలి. ముఖ్యంగా కుంకుమపువ్వు మహిళల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రీ-మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్ సమస్యకు కుంకుమపువ్వు మేలు చేస్తుంది. అంటే రుతుక్రమం రాకముందే కలిగే మానసిక, శారీరక అనారోగ్యాన్ని కుంకుమపువ్వు దూరం చేస్తుంది. కాలు నొప్పి, మూడ్ స్వింగ్స్ వంటి లక్షణాలను నియంత్రిస్తుంది. రోజూ కుంకుమపువ్వు కలిపిన టీ లేదా పాలు తాగడం వల్ల బరువు కూడా తగ్గవచ్చు. కుంకుమపువ్వు ఆకలిని అణిచివేసి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ మసాలాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఊబకాయాన్ని నివారిస్తాయి. జీవక్రియ రుగ్మతలను తొలగిస్తాయి. కుంకుమపువ్వు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కుంకుమపువ్వులోని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె సమస్యలను నివారించడానికి ఆహారంలో కుంకుమపువ్వు తీసుకోవచ్చు. రోజువారీ ఆహారంలో కొద్దిగా కుంకుమపువ్వు తీసుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కుంకుమపువ్వు కేవలం 8 వారాలలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది. కుంకుమపువ్వు టైప్-2 దయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి




నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇదిచెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి.అలాగే తగినంత నీళ్లు త్రాగాలి.దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

# సరస్వతి పుష్కరాల్లో హెలికాప్టర్ సేవలు..

◆ తొలిసారి ఏర్పాటు చేసిన అధికారులు యంత్రాంగం ◆ ఇప్పటికే హెలీప్యాడ్ ఏర్పాటు చేసిన అధికారులు ◆ 6 నుంచి 7 నిమిషాలు గగనతలంలో విహరించేలా ప్రణాళిక ◆ ఒక్కొక్కరికీ టికెట్ ధర రూ.4,500 చొప్పున ఫిక్స్ ◆ పుష్కర పనులపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేటి నుండి 26 వరకు జరుగనున్న వేడుక






**జయశంకర్ భూపాలపల్లి, ప్రతినిధి మే 14 (హైదరాబాద్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో తొలిసారి పుష్కరాలకు హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి తీసుకుస్తుంది రేవంత్ సర్కార్. కాళేశ్వరం సరస్వతి పుష్కరాల్లో జాయ్ రైడ్ నిర్వహిస్తున్నారు. భక్తులకు ఈపుష్కరాల్లో హెలికాప్టర్ ఎక్కే సదుపాయం కల్పిస్తున్నారు. దీనిని బెంగుళూరుకు చెందిన ప్రైవేట్ కంపెనీకి అప్పగించారు. ఇప్పటికే అన్ని అనుమతులను సదరు కంపెనీ తీసుకున్నట్లు సమాచారం. ప్ర భుత్వం సైతం అందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే పుష్కరాలకు ప్రభుత్వం దాదాపు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ నెల 15 నుంచి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. తొలిసారి హెలికాప్టర్ సేవలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి సరస్వతి పుష్కరాలకు తొలిసారి హెలికాప్టర్ సేవలు నిర్వహిస్తున్నారు. గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 26 వరకు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. శాశ్వత స్నానపు ఘాట్లను ఏర్పాట్లు.. పుణ్య స్నానాలు ఆచరించేందుకు శాశ్వతంగా స్నానపు ఘాట్లను ఏర్పాట్లు చేస్తున్నది. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నది. వసతుల కల్పన కోసం ప్రభుత్వం రూ.35కోట్లు కేటాయించింది. తొలిరోజు మాధవానంద సరస్వతిస్వామి పుష్కరాలను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. భక్తుల కోసం టీజీఎస్ ఆర్టీసీ స్పెషల్ బస్సు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారికోసం టీజీఎస్ ఆర్టీసీ స్పెషల్ బస్సులను ఏర్పాటు చేసింది. ఆయా ప్రాంతాలను బట్టి ఛార్జీలను ఫిక్స్ చేసింది. కాళేశ్వరంలోని వీఐపీ ఘాట్ వద్ద 20 అడుగుల సరస్వతి మాత విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నారు. ఈ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనుండడంతో అధికా రులు ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం రానుండడంతో నదీ సమీపంలో హెలీప్యాడ్ ఏర్పాటు చేస్తున్నారు. కాళేశ్వరానికి నిత్యం ఒక మంత్రి, ఐదుగురు ఎమ్మెల్యేలు వెళ్లేలా ప్రణాళిక రూపొందించారు. సరస్వతి పుష్కరాల్లో తొలిసారిగా హెలికాప్టర్ ప్రయాణం అందుబాటులోకి తీసుకొస్తున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులు కాళేశ్వరం ఆలయం, పుష్కర ఘాట్లు, చుట్టూ ఉన్న పర్యా టక అందాలను గగనతలం నుంచి వీక్షించేలా రాష్ట్ర ప్రభుత్వం 'జాయ్ రైడ్' ఏర్పాటు చేస్తోంది. ఒకేసారి ఆరుగురు ప్రయాణించేలా ఎయిర్బస్ హెచ్ 125 మోడల్ హెలికాప్టర్ను అందుబాటులోకి తీసుకొస్తున్నది. ఒక్కొక్కరికీ టికెట్ ధర రూ.4,500 చొప్పున ఫిక్స్ చేసింది. 6 నుంచి 7 నిమిషాలు గగనతలంలో విహరించేలా ప్రణాళిక రూపొందించారు. హెలికాప్టర్ ప్రయాణాలకు అవసరమైన సాంకేతిక అనుమతుల ప్రక్రియ పూ ర్తయ్యింది. పుష్కర ఘాట్లకు సమీపంలో హెలికా ప్టర్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండోమెంట్ , టూరిజం శాఖలతోపాటు సివిల్ ఏవియేషన్ విభాగం సంయుక్తంగా హెలికాప్టర్ ప్రయాణాలను పర్యవేక్షించనున్నాయి. బెంగళూరు నుంచి కాళేశ్వరానికి మళ్ళీ ఇక్కడి నుంచి అక్కడకు హెలికాప్టర్ ఖాళీగా వచ్చి, వెళ్లాల్సిన నేపథ్యంలో రూ.20 లక్షలను ప్రభుత్వం చెల్లించనుంది. హెలిప్యాడ్కు దగ్గరలో అంబులెన్సులు, అగ్నిమాపక బృందాలు హెలిప్యాడ్కు దగ్గరలో అంబులెన్సు లు, అగ్నిమాపక బృందాలను అందుబాటులో ఉంచనుంది. హెలికాప్టర్ ప్రయాణ బాధ్యతలను తీసుకున్న సంస్థ గతంలో 15 వేల మంది భక్తుల కు జాయ్ రైడ్లను అందించిందని వెల్లడించింది. హెలికాప్టర్లో ప్రయాణించాలనుకునే భక్తులు 9400399999 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేసి స్లాట్ బుక్ చేసుకోవాలని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి కాళేశ్వరం పర్యటనకు రానున్న సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

◆ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే






**జయశంకర్ భూపాలపల్లి, ప్రతినిధి మే 14 (హైదరాబాద్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గురువారం కాళేశ్వరం పర్యటనకు రానున్న సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ శ కిరణ్ ఖరే, ముఖ్యమంత్రి భద్రతా అధికారి వాసుదేవరెడ్డి తెలిపారు. బుధవారం కాళేశ్వరంలో ఈఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనపై అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలెవ్వరూ అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలికాప్టర్ ద్వారా గురువారం సాయంత్రం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటారని ముఖ్యమంత్రి రవాణా చేయు మార్గంలో పోలీస్ బందోబస్తు, బాంబ్ స్క్వాడ్, ట్రాఫిక్ కంట్రోల్, ఆయా విభాగాల సమన్వయంతో భద్రతా చర్యలుపర్యవేక్షణ చేయాలని తెలిపారు. మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు విజియోగించ నున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యామ్నయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. బందోబస్తు ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ రవి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు

◆ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్



**జయశంకర్ భూపాలపల్లి, ప్రతినిధి మే 14 (హైదరాబాద్ న్యూస్):** 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా విచ్చేయు భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి మాతా విగ్రహం, ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారని, పుష్కర స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకుంటారని, అనంతరం త్రివేణి సంగమంలో మొట్ట మొదటి సారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నదీ హారతిలో పాల్గొంటారని తెలిపారు. మన రాష్ట్రంలో. మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున పుష్కరాలు నిర్వహిస్తున్నామని జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సంక్షేమం అందరి బాధ్యత

◆ ప్రతి పారిశుధ్య కార్మికునికి తప్పనిసరిగా ప్రమాద బీమా కల్పించాలి ◆ ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేయాలి ◆ డిసెంబర్ నాటికి సింగల్ యూసెజ్ ప్లాస్టిక్ పూర్తి స్థాయిలో నిర్మూలించేలా కార్యాచరణ ◆ యూనిసెఫ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల భద్రత రక్షణ గౌరవం అంశంపై ఎంపిడిఓలకు, సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష







**పెద్దపల్లి ప్రతినిధి :** గ్రామ పంచాయతీలలో మల్టీ పర్పస్ వర్కర్లు గా పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమం మనందరి బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యూనిసెఫ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల భద్రత రక్షణ గౌరవం అంశంపై ఎంపిడిఓ లకు , సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మన గ్రామాల పరిశుభ్రతకు, ప్రజల ఆరోగ్య భద్రతకు నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ పారిశుధ్య సిబ్బంది క్షేమం, కుటుంబ భద్రత చూడాల్సిన అవసరం మనందరిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని గ్రామాలలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ లైన ప్రతి పారిశుధ్య కార్మికునికి తప్పనిసరిగా ప్రమాద బీమా గ్రామ పంచాయతీ నిధుల నుంచి ప్రీమియం చెల్లించి తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి.ఎం.జే.జే.బి.వై, పి.ఎం.ఎస్.బి.వై పోస్టల్ వినియోగించుకొని బీమా తప్పనిసరిగా చేయించాలని అన్నారు. పారిశుధ్య కార్మికులకు రెగ్యులర్ గా సమీపంలోనే ఆరోగ్య కేంద్రంలో అవసరమైన హెల్త్ చెకప్ చేయించాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. గ్రామాలలో ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో చెత్తను ఇంటి వద్దనే వేరువేరు చేయుట, తడి చెత్తతో ఎరువుల తయారీ, ఆదాయ ఎలా సమీకరించుకోవాలి వంటి అంశాలను కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. గ్రామాలలో సింగిల్ యూసెస్ ప్లాస్టిక్ నివారణకు కార్యాచరణ సిద్ధం చేయాలని, డిసెంబర్ నాటికి జిల్లాలో ఎక్కడ గ్రామాలలో సింగిల్ చేసేది ప్లాస్టిక్ ఉండటానికి వీలులేదని, రోడ్లపై ఎక్కడ ప్లాస్టిక్ చేత కనపడవద్దని కలెక్టర్ తెలిపారు. అనంతరం పారిశుద్ధ కార్మికులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో యూనిసెఫ్ శిక్షకులు కిషన్ స్వామి , ఫణీంద్ర, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, స్వచ్ఛ భారత్ మిషన్ మేనేజర్ రాఘవులు, ఎంపీడీవోలు మండల పంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**- రైల్వే హమాలి కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**



**పెద్దపల్లి ప్రతినిధి, మే 14, :** మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు. సమ్మె ప్రచార క్యాంపెన్లో భాగంగా బుధవారం పెద్దపల్లి రైల్వే స్టేషన్ వాగన్ లోడింగ్ అన్ లోడింగ్ గూడ్ పేడ్ హమాలీ కార్మికులను కలిసి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులతో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా రైల్వే శాఖలో హమాలీ కార్మికులుగా పనిచేస్తూ వందల కోట్ల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూరుస్తున్న హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్, పెన్షన్,పిఎఫ్,ఈఎస్ఐ లాంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో పాలకవర్గాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రైల్వే హమాలీ కార్మికులందరినీ 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గత 100 సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ ను తెచ్చిందని, ఇవి అమలులోకి వస్తే కార్మిక వర్గం యజమానులకు బానిసలుగా మారే వ్యవస్థ దాపురిస్తుందని, అందుకే దేశంలోని కార్మిక సంఘాలు అన్ని కలిసి మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని, ఈ సమ్మెలో రైల్వే హమాలీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రైల్వే హమాలీల కోపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగ సంపత్, డైరెక్టర్స్ సిహెచ్, మోహన్, శ్రీశైలం, వెంకటేష్, రవి, శ్రీనివాస్, బ్యాచ్ పెద్దమనుషులు రాజేశం, సంపత్, కనుకయ్య, రాజు, రాజకుమార్, రాజేందర్, సభ్యులు బాస్కర్, వీరస్వామి, సందీప్, కుమార్, సాగర్, సురేష్, ఆంజయ్య తరులు పాల్గొన్నారు.

## చెంజర్ల వాసికి "తెలుగు భాష సేవా పురస్కారం"



**మానకొండూర్,మే 14 ,:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లకు చెందిన కవి, రచయిత,జానపద గాయకుడు కొంటు సంపత్ ఈ నెల 10,11వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు పట్టణంలో గల మహాలక్ష్మి వేణుగోపాల స్వామి కళ్యాణ మంటపంలో నిర్వహించిన ప్రపంచ సహితీ సంబరాలు శ్రీ శ్రీ కళా వేదిక సాహిత్య పట్టాభిషేక మహోత్సవంలో తెలుగు భాష సేవా పురస్కారం అందుకున్నారు. కార్యక్రమంలో పాల్గొని కవితా గానం చేసిన కొంటు సంపత్ ప్రతిభను గుర్తించి పూలమాలతో సత్కరించి జ్ఞాపికతో పాటు అవార్డును సంస్థ సిఈఓ కత్తిమండ ప్రతాప్ అందజేశారు. ఈ సందర్భంగా తన ప్రతిభను గుర్తించి అద్భుత అవకాశం కల్పించిన కత్తిమండ ప్రతాప్ కు శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ వేదిక సభ్యులకు కొంటు సంపత్ దన్యవాదాలు తెలిపారు.

## సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ అడ్మిషన్లు ప్రారంభం




**యైటింక్లయిన్ కాలని. మే 14, :** స్థానిక సింగరేణి సెక్టర్.3 ఉన్నత పాఠశాలలో సీబీఎస్ఈ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు రామగుండం రెండవ డివిజన్ జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025. 26 విద్యా సంవత్సరానికి గాను నర్సరీ నుండి 9వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని, అడ్మిషన్లు కావాలనుకున్నవారు ఈ నెల 25 లోపు దరఖాస్తులను పాఠశాలలో అందజేయాలని ఆయన పేర్కొన్నారు. అడ్మిషన్ ప్రక్రియ స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా జరుగుతుందనీ, ఆసక్తి గలవారు పూర్తి వివరాల కొరకు పాఠశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# అకాల వర్షం నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తాం

**- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు - తడిచిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తాం - పంట నష్టం అంచనాలను తయారు చేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశం**



**పెద్దపల్లి ప్రతినిధి :** అకాల వర్షాల కారణంగా జిల్లాలో నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం పూర్తి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బతిన్న పంట వివరాలను సేకరించి రైతులకు చెల్లించాల్సిన నష్ట పరిహారం పై నివేదిక అందించాలని మంత్రి వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాల కారణంగా ఏ రైతు నష్టపోకుండా ప్రభుత్వం తమ వంతు సహకారం అందిస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని మంత్రి ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న గౌడ సంఘ నాయకులు



**మానకొండూర్,మే 14,:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గంగిపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో బుధవారం గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి గోపగోని నవీన్ గౌడ్, రావుల రవి గౌడ్, బుర్ర వీరయ్య గౌడ్, మూల రాజు గౌడ్,మూల కర్ణాకర్ గౌడ్ సంఘసభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్త దాతలే ప్రాణదాతలు..!

**- నేలకొండపల్లి ఎస్సై సంతోష్..- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి భాషా.. - నీ తోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం..**






**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, మే 14,:** ఆపదలో ఉన్న రక్త అవసరత కలిగిన వారికి రక్తదానం చేస్తున్న రక్తదాతలే ప్రాణదాతలని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెరువు మాదారం ప్రభుత్వ పాఠశాలలో నీ తోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. నీ తోడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్ అధ్యక్షత వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని చెరువు మాదారం గ్రామ కార్యదర్శి భాషా ప్రారంభించి,రక్తదానం చేసిన యువకులను అభినందించారు. అనంతరం శిబిరానికి మరో ముఖ్యఅతిథిగా హాజరైన నేలకొండపల్లి ఎస్సై సంతోష్ మాట్లాడుతూ యువకుల్లో చైతన్యాన్ని నింపి రక్త అవసరతపై అవగాహన కల్పించి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన చెరువు మాదారం గ్రామానికి చెందిన నీ తోడు వెల్ఫేర్ సొసైటీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి వూటుకూరి రమేష్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరెందుకు రక్త సాయం చేసేందుకు మరెన్నో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్సై సంతోష్,రమేష్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన రక్త దాతలకు సర్టిఫికెట్లను ఎస్ఐ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జె సీతారాములు, కానిస్టేబుల్ వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పై చెత్త వేస్తే జరిమానాలు తప్పవు

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**- పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి**



**పెద్దపల్లి ప్రతినిధి మే 14, :** రోడ్ల పై చెత్త వేస్తే జరిమానాలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారి ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి పట్టణలోని ప్రగతి నగర్‌లో గల ఇనుప సామాను దుకాణ యజమానికి రోడ్డు పై చెత్త వేసినందుకు గాను 20,000 రూపాయలు జరిమానా విధించినట్లు కమీషనర్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలు మురికి కాలువలో గాని రోడ్లపై గాని చెత్త,ప్లాస్టిక్ కవర్లు వేసినట్లయితే జరిమానాలు తప్పవని అన్నారు . పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లి పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇండ్లలో వెళ్లే తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందజేయాలన్నారు. పొడి చెత్తను ప్రతి మంగళవారం మరియు శుక్రవారం తీసుకోవడం జరుగుతుందని తడి చెత్త(కిచెన్ రూం నుండి వెళ్లే చెత్త) ప్రతిరోజు తీసుకోవడం జరుగుతుందనన్నారు. మీవద్దకు వచ్చే మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు మరియు శానిటేషన్ సిబ్బందికి సహకరించలని కోరారు. మీవార్డు లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మున్సిపల్ టోల్ ఫ్రీ నంబర్ 6303127484 కాల్ చేసినట్లయితే మీసమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లుఅనిల్,ప్రదీప్,సాగర్,సురేష్ నాయక్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన సింగరేణి ఓసీపీ.1



**యైటింక్లయిన్ కాలనీ. మే 14 :** సింగరేణి రామగుండం ఓసిపి.1 ప్రాజెక్టు మరోసారి 5 స్టార్ రేటింగ్ సాధించింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి జె. రాజశేఖర్ మాట్లాడుతూ.. బొగ్గు లిగ్నైట్ గనుల పనితీరును స్వీయ మూల్యాంకనం చేయడం, బొగ్గు లిగ్నైట్ కోసం స్టార్ రేటింగ్ విధానం భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ చే రూపొందించబడి 01.04.2019 నుండి అమలు చేస్తుందన్నారు. 2023-24 పూర్తయిన ఆర్థిక సంవత్సరానికి, కోల్ కంట్రోలర్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్, భారత ప్రభుత్వ ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ కార్యాలయం వారు ఉత్తమ పనితీరు కనబరచిన గనులలో సింగరేణి నుండి ఓసిపి.1 ప్రాజెక్టును 5 స్టార్ రేటింగ్ గా ప్రకటించిందనీ, సింగరేణి సంస్థలో ఉన్న అన్ని ఓసీపీ ప్రాజెక్ట్ లలో రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ.1 ప్రాజెక్ట్ మొత్తం 92 పాయింట్లు సాధించి వరుసగా రెండవ సారి మొదటి స్థానంలో నిలిచిందని తెలియ జేయుటకు సంతోషంగా ఉందన్నారు. గత సంవత్సరం కూడా ఈ ప్రాజెక్టు 91 పాయింట్లు సాధించి 5 స్టార్ రేటింగ్ సాధించిన విషయం తెలిసిందేనన్నారు. ఈ మూల్యాంకనలో గని కార్య కలాపాలు పర్యావరణం, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక పనితీరు, ఆర్ ఆర్, ఉద్యోగి సంక్షేమం, రక్షణ, ఉద్యోగ భద్రత వంటి ప్రమాణాలలో ఉత్తమ పనితీరును కనబరిచి 5 స్టార్ రేటింగ్ సాధించేందుకు కృషి చేసిన ప్రాజెక్టు మేనేజర్, ఇతర అధికారులను, సూపర్వైజర్లను, ఉద్యోగులను, సహకరించిన, కార్మిక సంఘాలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అలాగే 5 స్టార్ రేటింగ్ సాధించడంలో కృషి చేసిన ప్రాజెక్టు అధికారినీ, అన్ని తరగతుల ఉద్యోగులను, కార్మిక సంఘాల నాయకులను డివిజన్ జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర్ రావు అభినందిస్తూ, మునుముందు కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రాజెక్టుకు, డివిజన్ కు, తద్వారా సంస్థకు గుర్తింపును చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని కోరారు.

## ఓసీపీ.3 బేస్ వర్క్ షాప్ పిట్ కమిటీ ఎంపిక



**యైటింక్లయిన్ కాలనీ. మే 14 :** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ ఓసీపీ.3 ప్రాజెక్ట్ బేస్ వర్క్ షాప్ లో బుధవారం ఐఎన్టియూసి పిట్ కమిటీ ఎంపిక జరిగింది. ఉదయం బేస్ వర్క్ షాప్ ఆవరణలో నాయకులు కరిక శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన వర్క్ షాప్ కార్యకర్తల సమావేశంలో యూనియన్ డివిజన్ ఉపాధ్యాక్షులు బి.శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి ఎండి.అక్రమ్ ముఖ్య అతిథులుగా హాజరై, బేస్ వర్క్ షాప్ పిట్ కమిటీని ఎంపిక చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కమిటీ ఎంపిక చేయడం జరిగిందన్నారు. అలాగే నూతనంగా ఎంపికైన పిట్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి బర్ల రవీందర్, బ్రాంచ్ సలహాదారులు రమేష్, దిలీప్, సహాయక ఫిట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, మాతంగి రాయమల్లు, సంజీవరెడ్డి, నరేష్, తిరుపతి, బాణాకర్, కె.శ్రీనివాస్, అంజయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులు, ముఖ్య ఆర్గనైజింగ్ కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, స్పెషల్ ఇన్వైట్ సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇలాంటి ఛాతీ నొప్పిని నమ్మితే డేంజర్..!

### అది ప్రాణాంతక గుండె జబ్బులకు సంకేతం కావొచ్చు..!



హార్ట్ ఎటాక్, గుండెపోటు ప్రస్తుతం ఇలాంటి ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ రోజుల్లో చాలా మంది గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. కానీ, మన శరీరంలో ఈ గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన కొన్ని సంకేతాలు ముందుగానే కనిపిస్తాయని, వాటిని మనం పెద్దగా పట్టించుకోకపోవటం వల్లే గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కానీ, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలకు ముందు కనిపించే లక్షణాలు, సంకేతాలలో ఛాతీ నొప్పి ఒకటి. అయితే, మనలో చాలా మందికి ఛాతీ నొప్పి అనిపిస్తుంది.. కానీ, కొన్ని రకాల చాతీ నొప్పి ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఇలాంటి చాతి నొప్పి కొన్నిసార్లు అకస్మాత్తుగా చాలా తీవ్రంగా మారుతుంది. ఆ తర్వాత తగ్గిపోతుంది. అలాగే, కొన్నిసార్లు ఇది తక్కువ వ్యవధిలో జరుగుతుంది. తేలికపాటిగా వచ్చిపోతుంది.. నొప్పితో పాటు, కొందరికీ ఛాతీలో మంటగా అనిపిస్తుంది. అయితే, కొన్ని రకాల ఛాతీ నొప్పి గుండె జబ్బులకు సంకేతం కావచ్చు.. దానిని విస్మరిస్తే అది ప్రాణాలకే ప్రమాదం అవుతుంది. ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధుల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గుండె జబ్బుల విషయంలో శరీరంలో కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా సమయానికి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు.. అందులో భరించలేనంతగా వచ్చే ఛాతీ నొప్పి చిన్నదే. దీంతో పెద్దగా ముప్పు ఏమీ ఉండదు. కానీ కొన్ని సందర్భాల్లో నొప్పి మెడ, దవడకు, తరువాత వెనుకకు లేదా కిందకి, ఒకటి లేదా రెండు చేతులకు వ్యాపిస్తుంది. మీరు ఈ రకమైన నొప్పిని అనుభవిస్తున్నట్లయితే, దానిని అస్సలు విస్మరించకూడదని వైద్య ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఈ నొప్పి గుండె సంబంధిత సమస్యలకు ప్రత్యక్ష కారణం కావచ్చునని చెబుతున్నారు. వీటిని నిర్లక్ష్యం చేయడం వల్ల గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో, వివిధ రకాల ఛాతీ నొప్పి, దానితో సంబంధం ఉన్న వ్యాధుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. గుండె సంబంధిత ఛాతీ నొప్పి.. నిపుణుల ప్రకారం.. ఛాతీ నొప్పి సాధారణంగా గుండె జబ్బులతో ముడిపడి ఉంటుంది. అయితే గుండె జబ్బులు ఉన్న చాలా మంది వ్యక్తులు తేలికపాటి అసౌకర్యాన్ని అనుభవిస్తుంటారు. వారు వాస్తవానికి నొప్పిని వర్ణించలేరు. అటువంటి పరిస్థితిలో గుండెపోటు లేదా ఏదైనా ఇతర గుండె సమస్య కారణంగా ఛాతీ అసౌకర్యానికి గురవుతుంటారు. ఈ క్రింది లక్షణాలు ఉంటే విస్మరించకండి.. వికారం లేదా వాంతులు చల్లని చెమట శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. గుండె వేగంగా కొట్టుకుంటుంది మైకము లేదా బలహీనత ఛాతీలో ఒత్తిడి, భారం, దహనం లేదా బిగుతు వెన్ను, మెడ, దవడ, భుజాలు, ఒకటి లేదా రెండు చేతులను నలిపివేస్తున్నట్టుగా, కత్తితో పొడిచేస్తున్నట్టుగా నొప్పి నొప్పి కొన్ని నిమిషాల కంటే ఎక్కువ ఉంటుంది. చర్యతో మరింత తీవ్రమవుతుంది, కొంతకాలం తర్వాత వెళ్లి తిరిగి వస్తుంది. ఇతర రకాల ఛాతీ నొప్పి.. ఛాతీలో నొప్పి గుండెకు సంబంధించినదా లేక మరేదైనా కారణమా అని చెప్పడం కష్టం. అటువంటి పరిస్థితిలో మీరు దానిని గుర్తించడం ద్వారా నొప్పిని గుర్తించవచ్చు. సాధారణంగా, మీరు ఈ క్రింది లక్షణాలను అనుభవిస్తే గుండె సమస్య కారణంగా ఛాతీ నొప్పి వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. మింగడానికి ఇబ్బందిగా ఉంటుంది. నొప్పి ఎక్కువ సమయం ఉంటుంది. మీరు మీ శరీర స్థితిని మార్చినప్పుడు తగ్గిపోవటం గానీ, లేదంటే మరింత తీవ్రంగా గానీ, మారుతుంది. పుల్లని రుచి లేదా ఆహారం నోటిలోకి తిరిగి రావడం గుండెల్లో మంట క్లాసిక్ లక్షణాలు రొమ్ము ఎముక వెనుక బాధాకరమైన, మండే అనుభూతి కలుగుతుంది. గుండె లేదా కడుపు సమస్యల వల్ల సంభవించవచ్చు.

# పారదర్శకంగా యువ వికాసం అర్హుల జాబితా ఎంపిక

- బ్యాంకర్లు యువ వికాసం పథకం క్రింద అర్హుల జాబితాను వెంటనే అందించాలి
- కాల్వల రిన్నోవేషన్ పనులను గుర్తించి ప్రతిపాదనలు అందించాలి
- రాజీవ్ యువ వికాసం, నీటి పారుదల శాఖ కాల్వల రిన్నోవేషన్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి :** రాజీవ్ యువ వికాసం కోసం పథకం క్రింద అర్హుల జాబితా ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రాజీవ్ యువ వికాసం, నీటి పారుదల శాఖ కాల్వల రిన్నోవేషన్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అర్హులైన దరఖాస్తుల వివరాలను బ్యాంకర్లు వెంటనే సంబంధిత ఎంపీడీఓ లకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకర్లు అందించిన జాబితాను ఎంపిడిఓ పరిశీలించి గత ఐదు సంవత్సరాలలో కార్పొరేషన్ ద్వారా ఇతర రుణాలు, యూనిట్ల ఏమైనా పొందు ఉన్నారా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉందో పరిశీలించి తుది అర్హుల జాబితాను పారదర్శకంగా ఎంపిక చేసి ఎమ్మెల్యేలకు త్వరితగతిన రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోనీ వివిధ సాగునీటి ప్రాజెక్టుల కింద ఉన్న కాల్వల రిన్నోవేషన్, కాల్వలలో ఉన్న పిచ్చి మొక్కలు,చెత్త తొలగింపు, అక్కడక్కడ మరమ్మత్తు పనులను గుర్తించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత



అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శామీర్ పేట మిని స్టేడియంలో రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలు..

- తెలంగాణ కార్యదర్శి బి. శిరీషా రాణి



**శామీర్ పేట, మే 14 (ది క్రైమ్ న్యూస్) :** ఈ నెల 15 నుంచి 18 వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు 48 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని నెట్ బాల్ అసోసియేషన్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు డి ప్రకాష్, ఎం సంగీతలు తెలిపారు. బుధవారం శామీర్ పేట మిని స్టేడియంలో రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికలు జరిగాయి. ఈ ఎంపిక పోటీలకు ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి 100 పైనే క్రీడాకారులు హాజరయ్యారు. ఈ క్రీడా పోటీల ఎంపికలకు నెట్ బాల్ అసోసియేషన్ తెలంగాణ కార్యదర్శి బి. శిరీషా రాణి మేడమ్ గౌరవ అతిథిగా హాజరై ప్రారంభించారు. అలాగే నెట్ బాల్ సీనియర్ ప్లేయర్ డి.ఓం ప్రకాష్ కూడా హాజరయ్యారు. వీరి అధ్వర్యంలో మేడ్చల్ కార్యదర్శి ఇ. ప్రకాష్, రంగారెడ్డి కార్యదర్శి ఎం. సంగీతలు ఎంపికలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నిక చేసారు. 8వ జాతీయ సబ్-జూనియర్స్ ఛాంపియన్‌షిప్ రాష్ట్ర స్థాయి పోటీలు 15 నుండి 18 వరకు జనగామలో నిర్వహించడం జరుగుతుందని, ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి నెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల ద్వారా వృద్ధాశ్రమం నిర్వహణ

- 70 లక్షల రూపాయలతో వృద్ధాశ్రమం నిర్మాణం
- వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిది మే 14 :** మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పెద్దపల్లి జిల్లాలో వృద్ధాశ్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్‌లో వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళా సంఘాలు పొదుపు తదితర విషయాలే కాకుండా సామాజిక సేవకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం 70 లక్షల రూపాయల ఖర్చుతో వృద్ధాశ్రమాన్ని నిర్మించామని ఆయన తెలిపారు. వృద్ధాశ్రమంలో నిరాదరణ లో ఉన్న 50 వయోవృద్ధులు మందికి ఆశ్రయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఈ ఆశ్రమాన్ని నిర్వహించటానికి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు కోరగా అర్హతగల సంస్థలు ఏవీ రాకపోవడంతో జిల్లా మహిళా సమాఖ్య వారికి ఈ బాధ్యతను అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమాన్ని నిర్వహించడమే కాకుండా సంవత్సరానికి సుమారు ఆరు లక్షలు వృద్ధుల కోసం మహిళా సంఘం ఖర్చు చేయడానికి ముందుకు రావడం వారి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తుందని కలెక్టర్ అన్నారు. అనంతరం వృద్ధాశ్రమం నిర్వహణ విషయమై జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాలరావు తో జిల్లా



సమాఖ్య అధ్యక్షురాలు స్నేహ కార్యదర్శి శోభ ,కోశాధికారి స్వప్న అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్ డబ్ల్యూ జే జాతీయ అధ్యక్షులు కే. విక్రమ్ రావుకు ఘన నివాళులు..

**జమ్మికుంట మే 14 :** ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షులు కె.విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల. యోహాన్, ఏ బూసి సంపత్ అన్నారు. బుధవారం రోజున జమ్మికుంట ఫెడరేషన్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తెలుగు వారైన విక్రమ్ రావు జర్నలిజంలో దాదాపు నలభై ఏళ్లుగా అనేక హొదాల్లో పని చేసి జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. ఆయన ఎప్పటికప్పుడు జాతీయ స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టుల గొంతుకను బలంగా వినిపించారన్నారు. సామాజిక అంశాలకు సంబంధించిన అనేక సమస్యలను ఆయన బహిర్గతం చేశారన్నారు. ఇంగ్లీష్, హిందీ అన్ని భాషలపై అపారమైన పట్టు కలిగిన కె. విక్రమ్



రావు దేశంలోని ప్రధాన మీడియా సంస్థల్లో పనిచేశారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నాయకుడుగా, అధ్యక్షుడుగా నలభై ఏళ్లు దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమాన్ని విస్తరించి జర్నలిస్టులను జాగృతం చేశారన్నారు. జర్నలిస్టు సమస్యలపై దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న విక్రమరావు మరణం జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు. ఆయనకు పలవురు జర్నలిస్టు నేతలు అక్షర నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, భూపతి సంతోష్, జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్, ఖాజ ఖాన్, రాజు, అంబాల రాజు, కొలుగూరి నరేష్, రచ్చ రవి కృష్ణ, పెద్ది సంతోష్, జీడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో మూగజీవాల మృతి

- ఈదురు గాలులకు తెగిపడ్డ విద్యుత్ తీగలు
- సుమారు 5 లక్షల నష్టం
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి, గంట రాములు యాదవ్





**ఓదెల, మే 14 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెగి గొర్రెల మందపై పడడంతో వేల్పుల రాజకొమురయ్య కు చెందిన 14 మేకలు, 11 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. దీంతో గొర్రెల పెంపకమే జీవనాధారంగా బతుకుతున్న కుటుంబం ఒక్కసారిగా రోడ్డుపాలయింది. సుమారు 5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు తెలియజేశాడు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సంబంధిత విద్యుత్, మరియు ఇతర శాఖల అధికారులతో మాట్లాడి బాధితులు చాలా నిరుపేదలని, కేవలం ఈ మూగజీవాల పెంపకం మీదనే ఆధారపడి బతుకుతున్నారని ఆకుటుంబానికి నష్టపరిహారం అందేలాగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి మనోహర్ రెడ్డి తో పాటు ఓదెల తాజా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మేడగోని శ్రీకాంత్ గౌడ్, నోముల ఇంద్రారెడ్డి, గొర్ల కుమార్, సదారెడ్డి, క్రాంతి, మల్లయ్య, లింగమూర్తి, నరేష్, రవీందర్, ఐలయ్య, శ్రీధర్, సత్యనారాయణరెడ్డి, కొమురయ్య, సమ్మయ్య, సదయ్య,రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా శశికుమార్ నియామకం



**యైటింక్లయిన్ కాలని. మే 14 :** భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ మండల అధ్యక్షులుగా, కాలనీ వాసి, సీనియర్ కార్యకర్త ఆకుల శశికుమార్ నియమితులయ్యారు. ఇటీవల పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్యుల సమావేశంలో, పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి శశికుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు. విద్యార్థి దశలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) కళాశాల అధ్యక్షుల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు, బీజేవైఎం, ఓబిసి మోర్చా మంథని నియోజకవర్గ కన్వీనర్ స్థాయిలో ఆయన బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా శశికుమార్ మాట్లాడుతూ.. బిజెపి పార్టీ తనకు అప్పగించిన మండల స్థాయి బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానన్నారు. ఇక తనను అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, కాశిపేట లింగయ్య, పార్టీ జిల్లా ఇంచార్జి ఎర్రబెల్లి రఘునాథ్, ఎస్.సి మోర్చా జాతీయ కార్యదర్శి, ఎస్.కుమార్, రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యా రాణి, రాష్ట్ర నాయకులు మెరుగు హన్మంత్ గౌడ్, బల్మూరి వనిత, మూకిరి రాజు, కోమల్ల మహేష్ లకు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## నేటి నుంచి 26వ తేదీ వరకు సరస్వతి పుష్కరాలు

- సీఎం రేవంత్ రెడ్డి సరస్వతి మాత విగ్రహాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారు
- సరస్వతి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్

**భూపాలపల్లి/కాళేశ్వరం/మే -14::** 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా విచ్చేయు భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి మాతా విగ్రహం, ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారని, పుష్కర స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకుంటారని, అనంతరం త్రివేణి సంగమంలో మొట్ట మొదటి సారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నదీ హారతిలో పాల్గొంటారని తెలిపారు. మన రాష్ట్రంలో. మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున పుష్కరాలు నిర్వహిస్తున్నామని జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# కోతల్లేని కొనుగోళ్లు.... కోతలే(నా)?

- జిల్లాలో అకాల వర్షాలు ఈదురు గాలులు ◆ కొట్టుకుపోతున్న ధాన్యపురాశులు.
- కొనుగోళ్లు ఆలస్యంగా ప్రారంభించడమే ప్రధాన కారణం
- పేరుకే కటింగ్ లేకుండా తడిసిన ధాన్యం కొనుగోళ్లు.
- మిల్లుకు చేరాక నిలువు దోపిడి. ◆ పట్టించుకోని నాయకులు.
- అకాల వర్షాలకు నిండ మునిగిన రైతులపై ప్రత్యేక కథనం మీకోసం.....



**(హైదరాబాద్ )బ్యూరో, మే 14:** కర్ణుడి చావుకు కారణాలు నూరు అన్న చందంగా అకాల వర్షం లో తడిసి ముద్దయిన ధాన్యానికి నూరు కారణాలు ఉన్నా కూడా నాయకులకు చిత్తశుద్ధి లేకపోవడం, అధికారుల అలసత్వాన్ని ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. చివరి గింజ వరకు, గింజ కటింగ్ లేకుండా.. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటం, ఒక్క రూపాయి కూడా రైతులకు నష్టం జరగనివ్వం.. ఇది ప్రజా ప్రభుత్వం, రైతుల ప్రభుత్వం, రైతు ముఖంపై చిరునవ్వును తొలగనివ్వం, ఇది గత ప్రభుత్వము కాదు, ఇప్పుడున్నది గత నాయకులు కాదు, మీకు మేమున్నాము అని మర్చిపోకండి అంటూ ఊదరగొట్టి ఉద్దెర మాటలు చెప్పిన నాయకుల ప్రసంగాలకు.... ప్రస్తుతం కొనుగోళ్లలో జరుగుతున్న నిలువు దోపిడీకి ఏ మాత్రం సంబంధం లేదు. ఈ నాయకులు చెప్పిన గొప్పలను మాత్రమే ప్రచురిస్తున్న మీడియా సంస్థలు రైతులకు జరుగుతున్న దోపిడీని మాత్రం చెప్పడం లేదు. కొనుగోలు సెంటర్లలో తూకాలు అనుకున్న విధంగానే జరిగినా కూడా... మిల్లుల దగ్గర పేచీలు తప్పడం లేదు. ఎండిన ధాన్యాన్ని కూడా నాణ్యత లోపించిందని, తాలు తప్ప అధికంగా ఉన్నదని ఇలా రకరకాల కొర్రీలు పెట్టి మిల్లు యాజమాన్యాలు అడ్డగోలు కోతలు పెడుతున్నాయి. మిల్లుకు చేరిన తర్వాత మీ ధాన్యం మాకు అక్కర్లేదు తిరిగి మీ సొమ్ము మీరే తీసుకెళ్లండి అంటూ బెదిరిస్తున్నారు. దిక్కుతోచని రైతులు కొందరు అధికార పార్టీ నాయకులకు ఫోన్ చేస్తే కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదు అంటూ తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో కూడా కొందరు రైతులునిరసన గళాలను వినిపిస్తున్నారు. అయినా పట్టించుకున్న నాథుడు లేడు. దీంతోఇక తడిసిన ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొంటరు అనే నమ్మకం రైతుల్లో పూర్తిగా సన్నగిల్లింది. ఏ మేరకు కోతలు పెడతారో అని ఆందోళన చెందుతున్నారు. ఇటీవల పెద్దపల్లి జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు సెంటర్లలో రవాణా జరగక పేరుకుపోయిన ధాన్యపు రాశులు నీటిలో తడిసి ముద్దయ్యాయి. చాలామంది రైతుల వద్ద కుప్పలు నీటిలో కొట్టుకొని పోయాయి. జిల్లా కేంద్రంలోని ప్రధాన వ్యవసాయ మార్కెట్లో పోసిన ధాన్యానికే దిక్కులేనప్పుడు, ఇక జిల్లాలోని మిగతా సెంటర్ లలో ఉన్న ధాన్యం గురించి వేరేగా చెప్పడం ఎందుకు? ఏప్రిల్ మొదటి వారంలోనే కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించి ఉంటే ఇలా మేము నష్టపోయే వాళ్ళము కాదు కదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. కనీసం ప్రారంభించినప్పటి నుంచి కూడా ధాన్యం సేకరణలో వేగం లేకపోవడం పూర్తిగా అధికారుల, నాయకుల నిర్లక్ష్యమే అంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ధాన్యం రవాణా వేగం కనీసం తాబేలుతో కాదు నత్తతో పోటీ పడుతున్నదని చెప్పక తప్పదం లేదు నిబంధనల ప్రకారం ఉన్న ధాన్యాన్ని 24 గంటల్లో మిల్లుకు కు తరలించాలని జిల్లా కలెక్టర్ సైతం ఆదేశాలు ఇచ్చినా ఆచరణ మాత్రం భూతద్దం కాదు కదా మైక్రోస్కోప్లో పెట్టి వెతికినా జిల్లాలో ఎక్కడా కనిపించదు. నెల రోజులుగా ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోసుకున్నా కూడా నేటికీ రవాణా కాకపోవడమే ఈరోజు రైతుల నష్టానికి ప్రధాన కారణం. దీనిమీద నాయకులు ఎన్నిసార్లు సానుభూతి మాటలు చెప్పినా... సంజాయిషీలు ఇచ్చినా ప్రయోజనం ఏమిటి? రుణమాఫీ ఇయ్యరు . రైతుబంధు వెయ్యరు.. కనీసం పండిన పంటను కూడా టైం మీద కొనరా? అని రైతులు నిలదీస్తున్నారు. ఎండల్లో ఏకులడికి ... వానల్లో వడ్లు దంచినట్టు చేయాల్సిన సమయంలో పనులు చేయడం చేతగాక ఈరోజు ప్రభుత్వమే రైతును నిండా ముంచింది అనడంలో సందేహం లేదు. తడిసిన ధాన్యాన్ని నాయకులు చెప్పిన విధంగా ఏ కటింగ్ లేకుండా కొననియెడల రోడ్డుకు ఎక్కడానికి సిద్ధంగా ఉన్నామని అంటున్నారు. అప్పటికి ఈ ప్రభుత్వం మాకు సహకరించనిచో పరిణామాలను రుచి చూపిస్తామంటూ ది క్రైమ్ న్యూస్ తో చెప్పుకొచ్చారు. .

# గతం కంటే ఎన్నో రెట్లు వేగవంతంగా కొనుగోలు చేస్తున్నాం

- చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- 13 మే నాటికి 2024 లో 2,11,449 మెట్రిక్ టన్నులు, 2023 లో 88,930 మెట్రిక్ టన్నుల వద్ద కొనుగోలు
- ప్రస్తుత సంవత్సరం 2 లక్షల 18 వేల 392 మెట్రిక్ టన్నుల వద్ద కొనుగోలు పూర్తి
- చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తాం ◆ రైతులు అనవసర ఆందోళన చెందవద్దు
- ధాన్యం కొనుగోలు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గతం కంటే ఎన్నో రెట్లు వేగవంతంగా రైతుల పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్ల కొనుగోలు జరుగుతుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ మే 13 నాటికి 2022-23 లో 11 వేల 26 మంది రైతుల నుంచి 88 వేల 930 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 11 శాతం చెల్లింపులు, 2023-24 లో 28 వేల 427 మంది రైతుల నుంచి 2 లక్షల 11 వేల 449 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 72 శాతం చెల్లింపులు చేయగా ప్రస్తుత సంవత్సరం 29 వేల 206 మంది రైతుల నుంచి 2 లక్షల 18 వేల 392 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి 82% చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు.మే 13 నాటికి గతం కంటే ఎన్నో రెట్లు అధికంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యంలో రైతులకు వడ్ల డబ్బులు సకాలంలో చెల్లిస్తున్నామని తెలిపారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు పట్ల రైతులు అనవసర ఆందోళనలకు గురి చేయవద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.



# కట్టు బానిసలుగా మార్చేందుకు "మోడీ" కుట్రలు

## - కార్మికసంఘాల ఐక్యవేదిక ఆరోపణ



**యైటింక్లయిన్ కాలనీ. మే 14 :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వర్గం పట్ల అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని ఎత్తిచూపుతూ, దేశ వ్యాప్తంగా అన్ని జాతీయ, ప్రాంతీయ విప్లవ సంఘాలు ఈ నెల 20న తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలంటూ, సింగరేణి రామగుండం ఓసీపీ.3 ప్రాజెక్ట్ లో బుధవారం సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ద్వారా సమావేశం నిర్వహించింది. ఉదయం ప్రాజెక్ట్ ఆవరణలో నిర్వహించిన ద్వారా సమావేశంలో పాల్గొన్న ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.. దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ధనిక వర్గాలు, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు పూనుకున్న కేంద్ర ప్రభుత్వం, అందుకు అనువుగా 29 కార్మిక చట్టాలను 4 కోడ్ లు గా ప్రవేశ పెడుతుందని దుయ్యబట్టారు. 4 లేబర్ కోడ్ లు ప్రవేశ పెట్టడం వల్ల కార్పొరేట్ శక్తుల ముందు కట్టు బానిసలుగా, మారడమే కాకుండా 8 గంటల పనిదినాలు 12 గంటల పనిదినాలుగా మారుతుందని, ఒకవైపు పరిశ్రమల మనుగడకు, మరో వైపు కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిలుతుం దని, తద్వారా దేశంలో నిరుద్యోగ పురుడు పోసుకుంటుందని దుయ్యబట్టారు. నాడు ఎందరో కార్మికులు తమ ప్రాణాలు పణంగా పెట్టీ సాధించిన కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు సమ్మె తప్పా మరో మార్గం లేదన్నారు. ముందుకు వచ్చి బాధ్యతగా కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, వ్యతిరేక చర్యలను ఎండగడుతూ, ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో విధిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నియంతృత్వ పోకడలకు పోతున్న కేంద్ర ప్రభుత్వానికి సమ్మెతోనే సరైన సమాధానం చెబుదామన్నారు. ఈ ద్వారా సమావేశంలో ఐక్యవేదిక నాయకులు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఎల్. ప్రకాష్, కె. రాజారత్నం, జిగురు రవీందర్, సాంబశివరావు, బుర్ర తిరుపతి, ఐఎన్టియూసీ బ్రాంచ్ ఉపాధ్యాక్షులు బి. శంకర్ నాయక్, కొంగర రవీందర్, ఎస్. మల్లేష్, ఎం. శ్రీనివాస్, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజా రెడ్డి, మాదాసు రామ్మూర్తి, ఐలి శ్రీనివాస్, బి. చంద్రయ్య, ఎ. శ్రీనివాస్ రెడ్డి, ఎం. అనిల్ రెడ్డి, హరి ప్రసాద్, సీఐటీయూ అధ్యక్షులు టి. రాజారెడ్డి, కె. ప్రవీణ్ కుమార్,ఎస్. వెంకన్న, రాంప్రసాద్, భూమయ్య, సారంగం, వినేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్

# బుమ్రాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశం?

రోహిత్ శర్మ భారతీయ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ కూడా అదే బాటలో పయనించి టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. భారతీయ క్రికెట్ జట్టులోని ఈ ఇద్దరు గొప్ప ఆటగాళ్ళు టెస్ట్ మ్యాచ్‌ల నుంచి రిటైర్ అవ్వడంతో భారతీయ క్రికెట్ బోర్డుకు అతి పెద్ద సవాల్‌గా మారింది. వారి తర్వాత ఆటగాళ్లను భర్తీ చేసుకోవడంతోపాటు కెప్టెన్‌ను నియమించడం కూడా టఫ్ టాస్క్ అని చెప్పాలి. ఇప్పుడు జట్టు నాయకత్వాన్ని ఎవరికి అప్పగించాలి అనే చర్చ అటు బోర్డులో ఇటు సోషల్ మీడియా, మిగతా ప్లాట్‌ఫామ్స్‌లో నడుస్తోంది. అలాంటి సమయంలో భారతీయ క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పేరు ఎక్కువగా వినిపిస్తోంది. జస్ప్రీత్ బుమ్రా ప్రమాదకర బౌలింగ్ ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లలో భయాన్ని రేపుతుంది. బుమ్రా భారతదేశంలో మాత్రమే కాదు, విదేశీ గ్రౌండ్‌పై కూడా అద్భుతమైన బౌలింగ్ చేస్తాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ నుంచి దక్షిణాఫ్రికా వరకు బుమ్రా తన బౌలింగ్‌తో తన సత్తా చాటుకున్నాడు. బుమ్రా వికెట్లు తీయడంతోపాటు రన్స్ ఇవ్వకుండా చాలా పొదుపుగా బౌలింగ్ చేసే జాగ్రత్తలు తీసుకుంటాడు. ప్రత్యర్థి జట్టుకు అతని బంతులను ఆడటం సులభం కాదు. బుమ్రా భారతదేశం మాత్రమే కాదు, ప్రపంచంలోని ఉత్తమ బౌలర్లలో ఒకడు. జస్ప్రీత్ బుమ్రాను భారతీయ టెస్ట్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా చేయడానికి అతని మానసిక స్థితి ఒక పెద్ద కారణం. బుమ్రా కెప్టెన్‌గా ఉంటూ జట్టును చక్కగా నిర్వహిస్తాడు. బుమ్రా 2024 బార్డర్-గావస్కర్ ట్రోఫీ మొదటి మ్యాచ్‌లో భారత జట్టుకు కెప్టెన్సీ చేశాడు. ఆస్ట్రేలియాలోని పెర్త్




మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారతదేశం 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బుమ్రా కెప్టెన్‌గా 8 వికెట్లు తీశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసుకుని ఆస్ట్రేలియాలో తన ముద్ర వేశాడు. జస్ప్రీత్ బుమ్రా చాలావరకు చాలా కూల్‌గా ఉన్నట్టు కనిపిస్తాడు, కానీ ప్రత్యర్థి జట్టుతో సమానంగా పోటీ పడే మ్యాచ్‌లలో బుమ్రా అగ్రెసివ్‌నెస్ కూడా కనిపిస్తుంది. విరాట్, రోహిత్ కెప్టెన్సీలో కనిపించే వాడివేడి బుమ్రా కెప్టెన్సీలో కూడా కనిపించవచ్చు. కానీ ఇంకా బుమ్రా కెప్టెన్ అవ్వడం గురించి బీసీసీఐ నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. టెస్ట్ జట్టు కెప్టెన్ పోటీలో శుభ్‌మన్ గిల్ పేరు కూడా ఉంది. బుమ్రాకు తరచూ ఫిట్‌నెస్ ఇష్యూలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇది మైనస్ అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు. సిరీస్ అంతటా నిలకడగా ఆడగల వ్యక్తిని సెలెక్టర్లు నియమించే అవకాశం ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. సెలెక్టర్లు త్వరలోనే నిర్ణయాన్ని ఖరారు చేస్తారని భావిస్తున్నారు,

## ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి ముస్తాఫిజుర్ రెహ్మాన్

ఐపీఎల్ 2025 సీజన్ పున:ప్రారంభానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది. విధ్వంసకర ఓపెనర్ జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్ స్థానంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తీసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లోని మిగిలిన మ్యాచ్‌లను ఆడేందుకు జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్ ఇండియాకు వచ్చేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతని స్థానాన్ని ముస్తాఫిజుర్ రెహ్మాన్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ భర్తీ చేసింది. ఈ మేరకు ఐపీఎల్ నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రూ. 6 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ తీసుకుంది. ఓపెనర్ స్థానంలో పేసర్‌ను ఎంచుకోవడంపై అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సీజన్‌లో జేక్ ఫ్రెజర్-మెక్‌గర్క్ దారుణంగా విఫలమయ్యాడు. 6 మ్యాచ్‌ల్లో 9.17 సగటుతో 55 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. పేలవ ప్రదర్శనతో తుది జట్టులో చోటు కూడా కోల్పోయాడు. గత సీజన్‌లో జేక్ ఫ్రెజర్ మెక్ గర్క్ మెరుగైన ప్రదర్శన చేశాడు. 234.04 స్ట్రైక్‌రేట్‌తో 330 పరుగులు కొట్టాడు. దాంతో అతన్ని మెగా వేలంలో రైట్ టూ మ్యాచ్ కార్డ్ వాడి మరి ఢిల్లీ కొనుగోలు చేసింది. కానీ అతను మాత్రం అంచనాలను అందుకోలేకపోయాడు. ముస్తాఫిజుర్ రెహ్మాన్ ఇప్పటి వరకు 57 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి 61 వికెట్లు తీసాడు. అతను ఇప్పటి వరకు సీఎస్‌కే, రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించాడు. కీలక ప్లే ఆఫ్స్ ముంగిట బలహీనంగా మారిన బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు ముస్తాఫిజుర్‌ను తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 సీజన్‌ను వారం పాటు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరగడంతో ఐపీఎల్ 2025 సీజన్‌ను రీస్టార్ట్ చేసేందుకు బీసీసీఐ సిద్ధమైంది. శనివారం నుంచి ఐపీఎల్ 2025 సీజన్ పున:ప్రారంభం కానుంది. ఇప్పటికే రివైజ్డ్ షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ 11 మ్యాచ్‌ల్లో 6 విజయాలతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే మరో 3 మ్యాచ్‌ల్లో రెండు గెలవాలి. రివైజ్డ్ షెడ్యూల్ ప్రకారం ఢిల్లీ క్యాపిటల్స్.. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.



## రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల జీతాల్లో కోత పెడుతుందా?



భారత క్రికెట్ జట్టులోని ఇద్దరు దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇటీవల టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. టీమిండియా కెప్టెన్లుగా సేవలు అందించిన ఈ స్టార్ బ్యాట్స్‌మెన్ గత ఏడాది టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత టీ20 ఇంటర్నేషనల్ నుంచి తప్పుకున్నారు. అంటే వారు టీ20, టెస్టుల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించరు. కేవలం వన్డేల్లో మాత్రమే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారు. దాంతో వారిద్దరికి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కేటగిరీ మారుతుందా? అనే చర్చ జరుగుతోంది. ఇటీవల బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను విడుదల చేసింది. అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మను %గా%ం కేటగిరీలో ఉన్నారు. ఇప్పుడు వారు టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. కేవలం వన్డేల్లో మాత్రమే అడతారు. అలాంటప్పుడు బీసీసీఐ వారిద్దరి జీతాలను తగ్గిస్తుందా లేదా అని వారి అభిమానులు ఆలోచిస్తున్నారు. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా విరాట్ కోహ్లీ, రోహిత్ సెంట్రల్ కాంట్రాక్ట్ కేటగిరీపై పెద్ద అప్‌డేట్ ఇచ్చారు. బీసీసీఐ కార్యదర్శి మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లోని %గా%ం కేటగిరీలోనే ఉంటారని చెప్పారు. ఇప్పుడు వారి జీతాలలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టమవుతోంది. వారిద్దరికీ బీసీసీఐ ఏడాదికి ఏడు కోట్ల రూపాయలు ఇస్తుంది. తరువాత కాంట్రాక్ట్ ఇచ్చే సమయంలో వారి కాంట్రాక్ట్ మారే అవకాశం ఉంది. కనీసం 3 టెస్టులు, 8 వన్డేలు లేదా 10 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఒక సంవత్సరంలో ఆడిన ఆటగాళ్లను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో చేర్చుతుంది. ఒక ఆటగాడు టెస్ట్ ఆడకపోయినా, వన్డే, టీ20 ఆడితే, అతన్ని సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చేర్చుతారు.

## 2025 ఐపీఎల్ టైటిల్ ఆర్‌సీబీదే..

### టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజేతగా నిలుస్తుందని టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ జోస్యం చెప్పాడు. ఈ సీజన్‌లో ఆ జట్టు అద్భుతంగా రాణిస్తుందని తెలిపాడు. భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 సీజన్‌ను వాయిదా వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య పరిస్థితులు చక్కబడటంతో శనివారం నుంచి ఐపీఎల్ పున:ప్రారంభం కానుంది. శనివారం జరిగే తొలి మ్యాచ్‌లో ఆర్‌సీబీ, కేకేఆర్ బెంగళూరు వేదికగా తలపడనున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సీజన్‌లో ఆర్‌సీబీ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. 11 మ్యాచ్‌ల్లో 8 విజయాలు సాధించి పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఆర్‌సీబీకి టైటిల్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఫ్యాన్స్, మాజీ క్రికెటర్లు కామెంట్ చేస్తున్నారు. తాజాగా ఆర్‌సీబీ ప్రదర్శన గురించి మాట్లాడిన మహమ్మద్ కైఫ్.. ఆ జట్టుపై ప్రశంసల జల్లు కురిపించాడు. య 'ఆర్‌సీబీ ఈసారి చాలా అద్భుతంగా ఆడుతోంది. సమష్టిగా రాణిస్తోంది. గతంలో ఆర్‌సీబీ బ్యాటింగ్ విభాగంపైనే ఎక్కువగా ఆధారపడేది. కానీ ఈసారి బౌలర్లు కూడా అద్భుతంగా రాణిస్తున్నారు. రజత్ పటీదార్ తన బౌలర్లను అద్భుతంగా ఉపయోగించుకుంటున్నాడు. ప్రత్యర్థులను తక్కువ స్కోరుకే కట్టడి చేస్తున్నాడు. కోహ్లీ ఎప్పటిలాగే బ్యాట్‌తో నిలకడగా రాణిస్తున్నాడు. కానీ ఈ సారి బౌలర్లు కూడా తమ వంతు ప్రదర్శన చేస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. టైటిల్ గెలవగలమనే నమ్మకాన్ని ఇచ్చారు. బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ సమతూకంగా ఉన్న జట్టుకే విజయం సాధించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ సీజన్‌లో ఆర్‌సీబీ విజేతగా నిలుస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ప్రజాదరణ పొందిన జట్లలో ఆర్‌సీబీ ఒకటి. స్టార్ ఆటగాళ్లతో కూడిన ఈ జట్టు.. ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. 2009, 2011, 2016 సీజన్లలో ఫైనల్ చేరిన ఆ జట్టు తృటిలో టైటిల్ చేజార్చుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక సార్లు ప్లే ఆఫ్స్ చేరిన మూడో జట్టుగాను ఆర్‌సీబీ చరిత్రకెక్కింది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో 9 సార్లు ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్ చేరింది. చెన్నై సూపర్ కింగ్స్ 12 సార్లు ప్లే ఆఫ్స్ చేరి టాప్‌లో ఉండగా.. ముంబై 10 సార్లు ప్లే ఆఫ్స్ చేరి ఆర్‌సీబీ కంటే ముందుంది. ఈ రెండు జట్లు ఐదేసి టైటిళ్లు సొంతం చేసుకున్నాయి.



## చాలా అద్భుతం మహారాజా..

**మీ ఉద్యోగం రోజులను లెక్కించుకోండి**
**రిటైర్మెంట్‌కు ఇంకా ఎంత సమయం ఉంది**
**ఆ తర్వాత మా గురించి ఆలోచించండి**
**మీలాంటి వారు నా కెరీర్ నాశనం చేశారు**
**కొంచెం మంచి విషయాలు ప్రజలకు చెప్పండి**
**రిటైర్మెంట్ కథనాలపై మహ్మద్ షమీ ఆగ్రహం**

భారత క్రికెట్ జట్టు త్వరలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. కానీ ఐపీఎల్ 2025 కొనసాగుతుండగానే స్టార్ట్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికారు. వారం రోజుల వ్యవధిలో దశాబ్దానికి పైగా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఇద్దరు క్రికెటర్లు టెస్టు ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. జూన్ 20న 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. కీలకమైన ఇంగ్లాంట్ టూర్‌కు ముందు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించగా.. తాజాగా మరో స్టార్ క్రికెటర్ సైతం రిటైర్మెంట్ ప్రకటించారని ప్రచారం జరిగింది. స్టార్ పేసర్ మహ్మద్ షమీ సైతం టెస్టులకు వీడ్కోలు పలికేందుకు సిద్ధంగా ఉన్నారని, అందుకే రిటైర్మెంట్ ప్రకటించనున్నాడని సోషల్ మీడియాలో పోస్టులు కనిపించాయి. ఇది నిజమని కొన్ని మీడియాలు సైతం పేసర్ షమీ రిటైర్మెంట్ కు సిద్ధమని, ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాడని వచ్చిన కథనాలపై భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ కోపంగా ఉన్నాడు. తన కెరీర్ నాశనం చేసేందుకు కొందరు ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తర్వాత ఇప్పుడు మహ్మద్ షమీ కూడా టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నాడని ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ గురించి ఒక వెబ్‌సైట్ కథనం రాసింది. సోషల్ మీడియాలోనూ షమీ రిటైర్మెంట్ అంశం తెరమీదకు వచ్చింది. ఆ విషయంపై షమీ స్పందించాడు. అవన్నీ కట్టుకథలేనని, తాను రిటైర్మెంట్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. రిటైర్మెంట్ గురించి కనీసం ఆలోచించలేదని.. సోషల్ మీడియాలో తన కోపాన్ని వెళ్లగక్కాడు. తప్పుడు రాతలు రాసి కెరీర్ నాశనం చేయొద్దు అన్నాడు. తన రిటైర్మెంట్ గురించి వచ్చిన వార్త స్క్రీన్‌షాట్‌ను మహ్మద్ షమీ షేర్ చేస్తూ ఇలా రాసుకొచ్చాడు. "చాలా అద్భుతం మహారాజా, మీ ఉద్యోగం రోజులను లెక్కించుకోండి. రిటైర్మెంట్‌కు ఇంకా ఎంత సమయం ఉంది. ఆ తర్వాత మా గురించి ఆలోచించండి. మీలాంటి వారు నా కెరీర్ నాశనం చేశారు. కొంచెం మంచి విషయాలు ప్రజలకు చెప్పండి. సారీ.. నేటి అత్యంత చెత్త కథనం." అని షమీ పేర్కొన్నాడు. ఐపీఎల్ తాజా సీజన్ జూన్ 3న ముగుస్తుంది. రోహిత్, కోహ్లీల రిటైర్మెంట్ తో జట్టు సమీకరణాలు మారిపోతున్నాయి. అయితే గిల్ పేరును కెప్టెన్‌గా ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ టెస్ట్ సిరీస్ కు మహ్మద్ షమీ సెలెక్ట్ అవుతాడని అంతా భావిస్తున్నారు. కీలక పేసర్ ఆడటం జట్టుకు కలిసి రానుంది. 34 ఏళ్ల మహ్మద్ షమీ 64 టెస్ట్ మ్యాచ్‌లాడగా 122 ఇన్నింగ్స్‌లలో 229 వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ 3.30 ఉంది. ఈ ఫార్మాట్‌లో అతను 6 సార్లు 5 వికెట్ల ఇన్నింగ్స్ తో సత్తా చాటాడు. 2013లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన పేసర్ షమీ 108 వన్డేలు, 25 టి20 మ్యాచ్‌లలో వరుసగా 206 వికెట్లు, 27 వికెట్లు తీశాడు.

## మహారాష్ట్ర సీఎంతో రోహిత్ భేటీ

### రాజకీయాల్లోకి వచ్చే అవకాశం!

టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?తో మర్యాదపూర్వకంగా కలిశాడు. మంగళవారం ముఖ్యమంత్రి అధికారిక నివాసం 'వర్ష'లో? సీఎంతో రోహిత్? ముచ్చటించాడు. అయితే రోహిత్ టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించిన వారంలోనే ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం ఫడణవీస్ క్రికెటర్ హిట్?మ్యాన్?కు బొకే ఇచ్చి స్వాగతం పలికారు. రోహిత్?ను ఆయన శాలువాతో సత్కరించారు. తర్వాత కాసేపు ఇద్దరు సరదాగా మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సీఎం ఫడణవీస్ తన అఫీషియల్ ఎక్స్ అకౌంట్?లో పోస్ట్ చేశారు. 'భారత క్రికెటర్ రోహిత్ శర్మను నా అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశాను. టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్? ఇచ్చిన సందర్భంగా అతడికి నా అభినందనలు. అలాగే ఫ్యూచర్ కెరీర్?కు ఆల్? ది బెస్ట్' అని ఫడణవీస్ రాసుకొచ్చారు. సీఎంతో రోహిత్ భేటీ అయిన ఫొటోలు సోషల్ మీడియాలో ఫుల్? వైరల్ అయ్యాయి. టెస్టుల్లోంచి రిటైర్ అయ్యాక వారంలోనే ముఖ్యమంత్రిని కలువడం వల్ల రోహిత్ రాజకీయంలోకి చేరబోతున్నాడా? అంటూ నెటిజన్లు చర్చించుకుంటున్నారు. అయితే అలాంటిది ఏమీ లేదని తెలుస్తోంది. ఈ భేటీలో కేవలం రోహిత్ ప్రొఫెషనల్ కెరీర్? గురించి మాట్లాడుకున్నట్లు సమాచారం.

# టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్ పొజిషన్..

## చరిత్ర సృష్టించిన జడేజా

టీమ్ఇండియా ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా నయా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ క్రికెట్?లో ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాని రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు. బుధవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్?లో టాప్ పొజిషన్? పదిలం చేసుకున్నాడు. ప్రస్తుతం జడ్డూ 400 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే జడేజా టెస్టు చరిత్రలోనే అరుదైన రికార్డ్ సాధించాడు. టెస్టు ర్యాంకింగ్స్?లో? ఆల్?రౌండర్ విభాగంలో అత్యధిక రోజులు టాప్ ప్లేస్?లో ఉన్న ప్లేయర్?గా ఘనత సాధించాడు. గత 1151 రోజుల నుంచి జడేజానే టెస్టు ఆల్?రౌండర్ల విభాగంలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు చరిత్రలో టాప్? ప్లేస్?లో కొనసాగడం ఇదే అత్యధికం. కాగా, 2022లో రవీంద్ర జడేజా టెస్టు ఆల్?రౌండర్ల లిస్ట్?లో అగ్ర స్థానంలోకి దూసుకొచ్చాడు. అప్పుడు వెస్టిండీస్ మాజీ కెప్టెన్ జేసన్ హోల్డర్?ను వెనక్కినెట్టి జడ్డూ టాప్?లో స్థిరపడ్డాడు. అప్పట్నుంచి మూడేళ్లకుపైగా ఆ స్థానాన్ని పదిలం చేసుకుంటూ వస్తున్నాడు. గతేడాది అద్భుతమైన గణాంకాలతో జడ్డూ ఆకట్టుకున్నాడు. 2024లో 29.27 యావరేజ్?తో 527 పరుగులు బాదాడు. అలాగే బౌలింగ్?లోనూ రాణించిన జడేజా 24.29 సగటుతో 48 వికెట్లు నేలకూల్చాడు. ఈ క్రమంలోనే 2024 ఐసీసీ టెస్టు టీమ్ ఆఫ్ ది ఇయర్?లో చోటు దక్కించుకున్నాడు. ఈ జట్టులో భారత్ నుంచి యశస్వీ జైస్వాల్, జడేజా, జస్ప్రీత్ బుమ్రా ముగ్గురికే చోటు దక్కింది. 2012లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన జడేజా టీమ్ఇండియాకు



ఇప్పటిదాకా 80 మ్యాచ్?ల్లో ప్రాతినిధ్యం వహించాడు. ముఖ్యంగా భారత్ పిచ్?లపై బంతిని గింగిరాలు తిప్పుతూ ప్రత్యర్థుల వికెట్లు నేలకూల్చుతాడు. ఇప్పటివరకు జడ్డూ 3370 పరుగులు బాదాడు. ఇందులో 4 సెంచరీలు, 22 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అటు బంతితోనూ అదరగొట్టి 323 వికెట్లు నేలకూల్చాడు. ఇందులో మూడుసార్లు 10 వికెట్లు, 15సార్లు 5 వికెట్లు ప్రదర్శనలు ఉన్నాయి.

# రక్తపోటును నియంత్రించే సూపర్ ఫుడ్ ఇదొక్కటే..



## రోజూ తింటే మీ శక్తి రెట్టింపు!

సగ్గుబియ్యం.. చాలామందికి ఇష్టమైన ఆహారం. వీటిని పాయసం, కిచిడీ, వడలు వంటి వివిధ రకాల వంటకాల్లో ఉపయోగిస్తారు. సగ్గుబియ్యం చూడటానికి తెల్లగా గుండ్రంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పిండి పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. సగ్గుబియ్యం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శక్తిని పెంచుతుంది: సగ్గుబియ్యంలో పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. శారీరక శ్రమ చేసేవారికి, క్రీడాకారులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నీరసంగా అనిపించినప్పుడు సగ్గుబియ్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. దీనిలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారికి ఇది ఒక మంచి ఆహారం. సగ్గుబియ్యం తేలికగా జీర్ణమవుతుంది. కాబట్టి కడుపు నొప్పి, అజీర్తి వంటి సమస్యలు ఉండవు. ఇన్నర్ వేర్ చూపించిన కీర్తి సురేశ్ ..జాకెట్ ఓపెన్ చేసి మరీ రచ్చ ఎముకలను బలంగా చేస్తుంది: సగ్గుబియ్యంలో కాల్షియం, ఐరన్ మరియు విటమిన్ కె వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా చేయడానికి సహాయపడతాయి. పిల్లలకు, వృద్ధులకు ఇది చాలా మంచి ఆహారం. ఎముకల సాంద్రతను పెంచడానికి సగ్గుబియ్యం ఉపయోగపడుతుంది. దీనిలో కేలరీలు అధికంగా ఉంటాయి. బరువు పెరగాలనుకునే వారికి ఇది ఒక మంచి ఎంపిక. బలహీనంగా ఉన్నవారు సగ్గుబియ్యంతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన బరువును పొందవచ్చు. రక్తపోటును నియంత్రిస్తుంది: సగ్గుబియ్యంలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఇది ఒక ఆరోగ్యకరమైన ఆహారం. ఇది రక్తనాళాలను వెడల్పు చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. సగ్గుబియ్యంలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది గర్భిణీ స్త్రీలకు చాలా అవసరం. ఇది పుట్టబోయే బిడ్డలో జన్యుపరమైన లోపాలను నివారిస్తుంది. గర్భిణీ స్త్రీలు సగ్గుబియ్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. శరీరానికి చలువ చేస్తుంది: సగ్గుబియ్యం శరీరానికి చలువ చేస్తుంది. వేసవి కాలంలో దీనిని తీసుకోవడం వల్ల శరీరం వేడి నుండి ఉపశమనం పొందుతుంది. సగ్గుబియ్యం పాయసం, సగ్గుబియ్యం జావ వంటివి వేసవిలో తీసుకోవడానికి మంచి ఎంపికలు. సగ్గుబియ్యంలో ప్రోటీన్లు కూడా ఉంటాయి. ఇవి కండరాలను బలపరచడానికి సహాయపడతాయి. వ్యాయామం చేసేవారికి, కండరాల పెరుగుదల కోసం ప్రయత్నించే వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. దీనిలో ఉండే కొన్ని విటమిన్లు మరియు ఖనిజాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇది శరీరాన్ని వ్యాధుల నుండి కాపాడుతుంది. సగ్గుబియ్యం ఒక ఆరోగ్యకరమైన , పోషకమైన ఆహారం. దీనిని మీ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అయితే, మితంగా తీసుకోవడం మంచిది. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే సగ్గుబియ్యం తీసుకోవడం ఉత్తమం..



## బొప్పాయితో ఈ సీడ్స్ కలిపి తీసుకుంటే మీ శక్తి రెట్టింపు.. రెచ్చిపోతారు ఇక!

ఆరోగ్యంపై శ్రద్ధ చూపే ప్రతి ఒక్కరికీ ప్రకృతి ఎన్నో అద్భుతమైన వరాలను అందిస్తోంది. అలాంటి వాటిలో బొప్పాయి, చియా విత్తనాలు ముఖ్యమైనవి. ఇవి రెండూ విడివిడిగా ఎన్నో పోషక విలువలను కలిగి ఉంటాయి. మరి ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే మీ శరీరంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో తెలుసా? ఇది నిజంగా ఒక అద్భుతమైన ఆరోగ్య కలయిక అని చెప్పవచ్చు! జీర్ణక్రియకు ఊతం: బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇక చియా విత్తనాల్లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచడమే కాకుండా మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఈ రెండూ కలిసి మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, ఆహారం నుండి పోషకాలు బాగా గ్రహించబడేలా చేస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గిపోతాయి. శక్తిని పెంచే సహజ వనరు: ఉదయం బొప్పాయి , చియా విత్తనాలను కలిపి తీసుకుంటే రోజంతా మీకు కావాల్సిన శక్తి లభిస్తుంది. బొప్పాయిలో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తినిస్తాయి. చియా విత్తనాల్లో ఉండే ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఆ శక్తిని ఎక్కువసేపు నిలబెడతాయి. దీంతో మీరు నీరసంగా అనిపించకుండా ఉత్సాహంగా ఉంటారు. బరువు తగ్గడానికి సహాయం: బరువు తగ్గాలనుకునే వారికి ఈ కలయిక ఒక గొప్ప వరం. చియా విత్తనాలు నీటిని పీల్చుకొని కడుపులో ఉబ్బినట్లుగా అనిపిస్తాయి. దీనివల్ల ఎక్కువసేపు ఆకలి వేయదు, మీరు తక్కువ ఆహారం తీసుకుంటారు. బొప్పాయిలో ఉండే తక్కువ కేలరీలు , ఫైబర్ బరువు నియంత్రణకు తోడ్పడతాయి. %ూశ్రీంశీ =ఘుం% ఈ అలవాట్లను మార్చుకోకపోతే.. డాక్టర్లు కూడా మిమ్మల్ని రక్షించలేరు! గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: చియా విత్తనాల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ రెండూ కలిసి మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ సౌందర్యానికి మెరుగు: బొప్పాయిలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి యవ్వనంగా ఉంచడానికి సహాయపడతాయి. చియా విత్తనాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మానికి తేమను అందించి కాంతివంతంగా చేస్తాయి. ఎముకలను దృఢంగా చేస్తుంది: చియా విత్తనాల్లో కాల్షియం, ఫాస్పరస్ , మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా చేయడానికి, ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో ఉండే విటమిన్ కె కూడా ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. రక్తపోటును నియంత్రించే సూపర్ ఫుడ్ ఇదొక్కటే.. రోజూ తింటే మీ శక్తి రెట్టింపు! ఈ అద్భుతమైన ప్రయోజనాలను పొందడానికి బొప్పాయి ముక్కలను, నానబెట్టిన చియా విత్తనాలను కలిపి నేరుగా తీసుకోవచ్చు లేదా స్మూతీస్, సలాడ్లలో కలుపుకొని తినవచ్చు. కాబట్టి, మీ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి బొప్పాయి, చియా విత్తనాలను మీ ఆహారంలో భాగంగా చేసుకోండి. ఇది మీ శరీరానికి అందించే ఒక అద్భుతమైన బహుమతి. అయితే, ఏదైనా కొత్త ఆహారాన్ని ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఎముకల పుష్టి ఈ ఆహారాలతో...
# నిర్లక్ష్యం చెయ్యొద్దు!



ప్రతి మనిషి శరీరంలోను ఎముకలకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. మన ఎముకలు దృఢంగా ఉంటేనే మనం దృఢంగా కనిపిస్తాం. వయసు పెరుగుతున్న కొద్దీ ఎముకలు బలహీనపడతాయి. శరీరంలో కాల్షియం లెవెల్స్ తగ్గడంతో ఎముకలు పట్టుత్వాన్ని కోల్పోతాయి. ఎప్పుడు దృఢమైన ఎముకలు ఉండాలంటే కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇక ఎముకలు దృఢంగా ఉండాలంటే ఏం చేయాలి? ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఎముకలు ధృడంగా ఉండాలంటే ఇలా చెయ్యండి ఎముకలు దృఢంగా ఉండడం కోసం మంచి పౌష్టికాహారం తీసుకోవాలి. మన జీవనశైలి అలవాట్లు మార్చుకోవాలి. ఆరోగ్యకరమైన ఎముకలు ఉండాలంటే ఆకుకూరలు కూరగాయలు తినడం మాత్రమే కాకుండా పాలు తాగడం మంచిది. పాలల్లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పాలల్లో దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి కాబట్టి ఇవి మన ఎముకలను దృఢంగా ఉంచడానికి సహాయపడతాయి. ఎముకల బలం కోసం ఇవి తినండి ఎముకలు దృఢంగా ఉండాలంటే మన ఆహారంలో నువ్వులను కూడా ఒక భాగంగా చేసుకోవడం మంచిది. నువ్వులలో పాలకంటే అదనంగా 13% ఎక్కువ క్యాల్షియం ఉంటుంది. 100 గ్రాముల నువ్వులలో 1450 గ్రాముల కాల్షియం ఉంటుంది. అటువంటి నువ్వులను ప్రతిరోజు ఒక గుప్పెడు తింటే మన శరీరానికి కావలసిన క్యాల్షియం లభిస్తుంది. ఇది మన ఎముకలను దృఢంగా ఉంచుతుంది. ఎముకల బలానికి ప్రోటీన్ ఎముకలు దృఢంగా ఉండాలంటే మనకు కావాల్సినంత ప్రోటీన్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. దాదాపు 50% ఎముక ప్రోటీన్ తోనే తయారవుతుంది. చాలామంది తక్కువ ప్రోటీన్ తీసుకోవడం వల్ల కూడా క్యాల్షియం సమస్య వస్తుంది. ఎముకలు బలంగా ఉండడానికి తగినంత ప్రోటీన్ తీసుకుంటే మంచిది. అలాగే ఉడకబెట్టిన గుడ్లు మన ఆహారంలో భాగంగా ఉండేలాగా చూసుకోవాలి. ఉడకబెట్టిన కోడి గుడ్లు కూడా ఎముకల బలానికి బాగా దోహదం చేస్తాయి. బరువు తగ్గటం కోసం చీట్ కోడ్స్.. మీరూ ట్రై చెయ్యండి! ఎముకల ఆరోగ్యానికి డ్రై ఫ్రూట్స్ అంతేకాదు ఎముకలు బలంగా ఉండాలంటే డ్రై ఫ్రూట్స్ ని కూడా మనం ఆహారంలో భాగంగా చేసుకోవాలి. జీడిపప్పు, బాదం పప్పు, వాల్నట్ వంటి వాటిని ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఎముకలు దృఢంగా ఉంటాయి. కనుక మనం దృఢంగా ఉండాలంటే మన ఎముకలు పుష్టిగా ఉండాలి. ఎముకలు పుష్టిగా ఉండాలంటే తీసుకునే ఆహారంలోనూ పైన పేర్కొన్న వాటిని తీసుకుంటే మంచిది.

## వేసవిలో చర్మ సౌందర్యం కోసం చెయ్యాల్సిందిదే!!

వేసవికాలం రానే వచ్చింది. వేసవికాలం చెమట, చిరాకుతో చాలామంది ఇబ్బంది పడుతూ ఉంటారు. ఎండలో బయటకు వెళ్లి వచ్చినవారు చర్మ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. అయితే వేసవికాలంలో ఎటువంటి చర్మ సమస్యలు వస్తాయి? చర్మ సంరక్షణ కోసం ఏం చేయాలి? వంటి అనేక వివరాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చర్మ సంరక్షణ కోసం ఇలా చెయ్యండి వేసవికాలంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు చర్మాన్ని కాపాడుకోవాలి అని భావించేవారు సూర్యుని ఎండకు నేరుగా గురికాకుండా ఉండాలి. బయటకు వెళ్ళినప్పుడు సన్ స్క్రీన్ లోషన్స్ ఉపయోగించాలి. క్యాప్, గొడుగు, సన్ గ్లాసెస్ వంటివి ధరించాలి. అంతేకాదు ఎండాకాలం చర్మ సంరక్షణ కోసం తరచూ నీటిని తాగాలి. శరీరం డిహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. వేసవికాలం చర్మాన్ని కాపాడుకోవాలంటే ఇవి తప్పనిసరి శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకుంటే చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యానికి తేలికపాటి మాయిశ్చరైజర్స్ ఉపయోగించాలి. చల్లని నీళ్లతో స్నానం చేయాలి. ఎండాకాలం రోజుకు రెండు సార్లు ముఖం కడుక్కోవాలి. చెమట ఎక్కువగా పడుతున్న వారు రోజుకు రెండుసార్లు స్నానం చేయాలి. వదులుగాను ఫ్రీగానూ ఉండే కాటన్ దుస్తులను ధరించాలి. ఇక ఎండాకాలంలో జిడ్డు,కారం ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి. ఈ ఆహారాలతో చర్మ సంరక్షణ విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. తాజా పండ్లను, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి. ఇక రసాయనాలు ఎక్కువగా ఉండే సౌందర్య సాధనాలను ఉపయోగించకూడదు. చర్మానికి సరిపడే ఉత్పత్తులను మాత్రమే చర్మ సంరక్షణ కోసం వాడాలి. ఇక ఎండాకాలంలో ముఖం మీద వచ్చే మొటిమలను గిల్లటం, నొక్కటం వంటివి చేయకూడదు. అవి సెప్టిక్ అయ్యే ప్రమాదం ఉంటుంది.



# మార్కెట్

## వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. 23వేలకు చేరువలో నిఫ్టీ..!

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య మార్కెట్లు ఉదయం సానుకూలంగా మొదలయ్యాయి. బ్లూ-చిప్, ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు మార్కెట్‌పై ఒత్తిడిని కలిగించాయి. ఫైనాన్షియల్ షేర్లలో కొనుగోళ్లు మార్కెట్‌కు దన్నుగా నిలిచాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 75,473.17 పాయింట్ల లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 75,201.48 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 75,568.38 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 147.79 పాయింట్లు పెరిగి.. 75,449.05 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.30 పాయింట్లు పెరిగి 22,907.60 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,894 షేర్లు లాభాలను నమోదు చేశాయి. 988 షేర్లు క్షీణించగా.. మరో 110 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో అత్యధికంగా శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, అపోలో హాస్పిటల్స్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్ప్ లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, ఐటీసీ, ఇన్ఫోసిస్, బ్రిటానియా ఇండస్ట్రీస్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 2 శాతానికిపైగా పెరిగాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ మినహా, మిగతా అన్ని రంగాల సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, క్యాపిటల్ గూడ్స్, రియాల్టీ, ఆయిల్, గ్యాస్, మీడియా, మెటల్, పవర్, సీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి 2.8 శాతం దాకా పెరిగాయి.



# క్రెడిట్ కార్డు యూజర్లకు షాక్ ఇచ్చిన ఎస్‌బీఐ..!



ఈ కార్డుల రివార్డు పాయింట్లలో భారీగా కోత..! ప్రస్తుత కాలంలో క్రెడిట్‌కార్డులు భారీగా వాడుతున్నారు. బ్యాంకులతో పాటు ఆర్థిక సంస్థలు సైతం పెద్ద మొత్తంలో కార్డులను జారీ చేస్తున్నాయి. క్రెడిట్‌కార్డులతో ప్రయోజనాలు ఉండడంతో చాలామంది తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే, బ్యాంకులు క్రికెట్‌కార్డులకు సంబంధించిన రూల్స్‌ను మారుస్తుంటూ వస్తుంటాయి. మారిన ఈ రూల్స్ త్వరలోనే అమలులోకి రానున్నాయి. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్‌కార్డుల యూజర్లకు షాక్ ఇచ్చింది. తాజాగా బ్యాంకు క్రెడిట్ కార్డు రూల్స్‌ను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన కార్డులపై రివార్డు పాయింట్లలో భారీగా కోత విధించింది. స్విగ్గీ, ఎయిర్ ఇండియా టికెట్ల బుకింగ్‌లపై రికార్డుల్లో కోత విధించింది. ఎస్‌బీఐ సింప్లీక్లిక్ క్రెడిట్ కార్డ్, ఎయిర్ ఇండియా ఎస్‌బీఐ ప్లాటినం కార్డ్, ఎయిర్ ఇండియా సిగ్నేచర్ కార్డ్ హోల్డర్స్‌కు ఏప్రిల్ నుంచి రానున్న రివార్డుల్లో కోత విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ జారీ చేస్తున్న ప్రముఖ క్రెడిట్ కార్డుల్లో సింప్లీ క్లిక్ కార్డ్ ఒకటి. ప్రస్తుతం ఈ కార్డ్ యూజర్స్ ఇప్పటి వరకు స్విగ్గీలో లావాదేవీలపై 10 రివార్డులు పొందుతూ వచ్చారు. ఇక ఏప్రిల్ నుంచి 5%ఇ% మాత్రమే రివార్డు పాయింట్లు అందనున్నాయి. అయితే, అపోలో, బుక్ మైషో, క్లియర్ ట్రిప్, డామినోస్, మింత్రా, నెట్‌మెడ్స్, యాత్ర ప్లాట్‌ఫామ్స్ తదితర ఆన్‌లైన్ కొనుగోళ్లకు మాత్రం గతంలో మాదిరిగానే 10 రివార్డు పాయింట్స్ వస్తాయని చెప్పింది. ఇక ఎయిర్ ఇండియా ప్లాటినం కార్డు హోల్డర్స్‌కు ఎయిర్ ఇండియా టికెట్ బుకింగ్స్‌పై ప్రతి రూ.100కి 15 రివార్డు పాయింట్లు వచ్చేవి. ఎయిర్ ఇండియా మొబైల్ యాప్, వెబ్‌సైట్ ద్వారా కొనుగోళ్లకు రివార్డ్స్ వర్తించేవి. తాజాగా ఏప్రిల్ నుంచి కేవలం 5 రివార్డు పాయింట్లు మాత్రమే రానున్నాయి. ఎయిర్ ఇండియా సిగ్నేచర్ క్రెడిట్ కార్డు హోల్డర్స్‌కు ప్రస్తుతం ఎయిర్ ఇండియా టికెట్‌ను బుక్ చేస్తు ప్రతి రూ.100కు 30 రివార్డు పాయింట్లు ఇస్తుంది. నెలాఖరు నుంచి రూ.100కి కేవలం పది రివార్డు పాయింట్లు మాత్రమే ఇవ్వనున్నది. రూల్స్‌కు మార్పు గురించి ఎస్‌బీఐ అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది.

## లాభాలతో ముగిసిన భారత స్టాక్ మార్కెట్..

### వరుసగా మూడో రోజు లాభపడ్డ దేశీయ రక్షణ రంగ షేర్లు



న్యూఢిల్లీ : దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నాటి ట్రేడింగ్‌ను లాభాలతో ముగించాయి. మెటల్, స్థిరాస్తి, మరియు సాంకేతిక రంగాల షేర్లలో కనిపించిన కొనుగోళ్ల ఆసక్తి మార్కెట్లకు దన్నుగా నిలిచింది. ముఖ్యంగా, దేశీయ రక్షణ రంగ షేర్లు వరుసగా మూడో సెషన్‌లోనూ తమ లాభాల పరంపరను కొనసాగించడం గమనార్హం. ఈ రంగంలో పెట్టుబడిదారుల నుంచి స్థిరమైన కొనుగోళ్ల మద్దతు లభించింది. ఆరంభంలో కొంత ఒడిదొడుకులు ఎదురైనప్పటికీ, ఇన్వెస్టర్ల సెంటిమెంట్ సానుకూలంగా ఉండటంతో కీలక సూచీలు లాభాల్లో స్థిరపడ్డాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 182 పాయింట్లు (0.22 శాతం) పెరిగి 81,330.56 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 88 పాయింట్లు (0.36 శాతం) వృద్ధి చెంది 24,666 వద్ద ముగిసింది.నిఫ్టీలో కీలక ఆప్షన్ స్థాయిలను పరిశీలిస్తే, 25,000 మరియు 25,500 స్థాయిలు ప్రధాన కాల్ రెసిస్టెన్స్‌లుగా, 24,000 మరియు 24,500 స్థాయిలు పుట్ సపోర్ట్‌లుగా ఉన్నాయని నిపుణులు తెలిపారు. ఆషికా ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీకి చెందిన సుందర్ కేవత్ మాట్లాడుతూ, 0.72 వద్ద ఉన్న పుట్-కాల్ నిష్పత్తి (పీసీఆర్) మార్కెట్లో స్వల్ప ప్రతికూల ధోరణిని సూచిస్తోందని అన్నారు.సెన్సెక్స్ 30 షేర్లలో, టాటా స్టీల్ 3.88 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాతి స్థానాల్లో ఎటర్నల్ (2.18 శాతం), టెక్ మహీంద్రా (2.02 శాతం), మారుతీ సుజుకీ ఇండియా (1.66 శాతం) తదితర షేర్లు లాభపడ్డాయి. మరోవైపు, ఏషియన్ పెయింట్స్ షేరు 1.78 శాతం నష్టపోయి రూ. 2,283.65 వద్ద ముగిసి, అత్యధికంగా నష్టపోయిన షేరుగా నిలిచింది. టాటా మోటార్స్ (1.26 శాతం), కోటక్ మహీంద్రా బ్యాంక్ (1.11 శాతం) కూడా నష్టాలను చవిచూశాయి.ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్లు మెరుగైన పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.13 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 1.36 శాతం చొప్పున పెరిగాయి. ఇది మధ్య, చిన్న తరహా షేర్లపై ఇన్వెస్టర్ల ఆసక్తిని ప్రతిఫలించింది.ఏప్రిల్ నెలకు గాను దేశ రిటైల్ ద్రవ్యోల్బణం గత ఆరేళ్లలో కనిష్ఠ స్థాయికి చేరడం మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత బలపరిచింది. ప్రధానంగా ఆహార పదార్థాల ధరలు తగ్గడం ఇందుకు దోహదపడింది. ఈ పరిణామం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలను పెంచింది.అంతర్జాతీయంగా కూడా సానుకూల సంకేతాలు అందాయి.

# పిఓకె మనకు దక్కుతుందా?

పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి సాధించుకోవాలన్న పట్టుదలతో భారత ప్రభుత్వం ఉంటోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను (%ఝింప్త్రఎఆతీ ర్శీతీఎ% ) అప్పగించడం మినహా మరో విషయం లేదని, అంతకు మించి మాట్లాడేది లేదని స్పష్టం చేసింది. కశ్మీర్ సమస్య పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చొరవ చూపించినా దానికి భారత్ ఒప్పుకోవడం లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదని కరాఖండీగా చెప్పింది. చారిత్రాత్మకంగా ఒకప్పుడు కశ్మీర్ రాచరిక రాష్ట్రంలో భాగమైన పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఓకె)ను 1947లో పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు భారతదేశంలో లేదా పాకిస్థాన్‌లో చేరడం లేదా స్వతంత్రంగా ఉండటం అనే ఎంపికకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు (%ఝింప్త్ర-ఎఆతీ ర్శీతీఎ% ) బ్రిటిష్ వారు అవకాశం కల్పించారు. ఆ సమయంలో జమ్మూకశ్మీర్ పాలకుడు మహారాజు హరిసింగ్ స్వతంత్ర రాజ్యంగా ఉండాలనే హోదాను ఎంచుకున్నారు. అయితే 1947లో పూంచ్‌లో హరిసింగ్ ఆ ప్రాంత రైతులపై విధించిన శిక్షాత్మక పన్నుల కారణంగా తిరుగుబాటు తలెత్తింది. అదే సంవత్సరం అక్టోబర్‌లో వాయువ్య సరిహద్దు ప్రావిన్స్‌కు చెందిన వేలాది మంది పష్టున్ గిరిజనులు మహారాజా పాలన నుంచి జమ్మూకశ్మీర్‌కు విముక్తి కల్పించాలన్న లక్ష్యంతో పాకిస్తాన్ సైన్యం మద్దతుతో పోరాటం సాగించారు. పరిస్థితిని అదుపు చేయడంలో మహారాజా హరిసింగ్ సైన్యం విఫలమైంది. ఫలితంగా తిరుగుబాటుదారులు పూంచ్ జిల్లాలో ఎక్కువ భాగాన్ని తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. ముజఫరాబాద్, బారాముల్లాలను స్వాధీనం చేసుకోవడంలో విజయం సాధించారు. ఇక చేసేదిలేక భారత ప్రభుత్వ సహాయాన్ని మహారాజా కోరారు. దానికి భారత ప్రభుత్వం ఒక షరతు విధించింది. భారతదేశంలో జమ్మూకశ్మీర్ విలీనం ఒప్పందానికి అంగీకరిస్తూ సంతకం చేయాలని సూచించింది. దాంతో మహారాజు హరిసింగ్ అంగీకరించారు. జమ్మూకశ్మీర్ రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, కమ్యూనికేషన్ నియంత్రణను భారత ప్రభుత్వానికి అప్పగించారు. దీంతో భారత్,




పాకిస్తాన్ మధ్య యుద్ధం సంభవించింది. ఫలితంగా రెండు ప్రాంతాలపై స్థిరనియంత్రణ లభించింది. పాకిస్తాన్ మద్దతుగల తిరుగుబాటుదారుల ప్రభావంలో ఉన్న ప్రాంతం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌గా ఇప్పుడు పిలవబడుతున్నది. పేరుకే స్వయం పరిపాలనా ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతాన్ని పాకిస్తాన్ పరిపాలిస్తోంది. పాకిస్తాన్ ఈ ప్రాంతాన్ని ఆజాద్ కశ్మీర్‌గా వ్యవహరిస్తోంది. దీనికి సరిహద్దులుగా ఉత్తరాన గిల్గిట్ బల్టిస్థాన్ (గిల్గిట్ బల్టిస్థాన్ ఆజాద్ కశ్మీర్‌లో భాగం కాదు). దక్షిణాన పాకిస్తాన్ పంజాబ్, పశ్చిమాన ఖైబర్ పఖ్తూన్‌క్వాలు ఉన్నాయి. తూర్పు వైపున జమ్మూకశ్మీర్ ఉంది. ఈ రెండింటి మధ్య నియంత్రణ రేఖ (ఎల్ఓసి) ఉంది. ఇది భారత, పాకిస్తాన్ మధ్య వాస్తవ సరిహద్దుగా పనిచేస్తుంది. భౌగోళికంగా ఈ భూభాగం మొత్తం వైశాల్యం 13,297 కి.మీ (5134 చదరపు మైళ్లు). ముజఫరాబాద్ నగరం దీని రాజధాని. 2017 జాతీయ జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభా 40,45,366. దాదాపు జనాభా అంతా ముస్లింలే. పిఓకెలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఉంది. అధ్యక్షుడు రాజ్యాంగబద్ధమైన దేశాధినేత కాగా, ప్రధాన మంత్రి, మంత్రుల మండలి మద్దతుతో కార్యానిర్వాహకత్వం వహిస్తారు. ఏకసభ లెజిస్లేటివ్ అసెంబ్లీ ప్రధాన మంత్రి, రాష్ట్రపతి ఇద్దరినీ ఎన్నుకుంటుంది. స్వంత సుప్రీం కోర్టు, హైకోర్టు ఉన్నాయి. అయితే పాకిస్తాన్ ప్రభుత్వ కశ్మీర్ గిల్గిత్ బాల్టిస్థాన్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, పాకిస్థాన్ ప్రభుత్వానికి, పిఓకె ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా పనిచేస్తుంది. అయితే దీనికి పాకిస్తాన్ పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేదు. పిఓకెలోని ఉత్తరభూభాగం తరచుగా తీవ్ర భూప్రకంపనాలకు గురవుతుంది. 2005లో సంభవించిన భారీ భూకంపం వల్ల లక్షమంది మృతి చెందగా, మరో 30 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. దీనివల్ల ఈ ప్రాంతం మౌలిక సదుపాయాలు, ఆర్థిక వ్యవస్థ విధ్వంసమయ్యాయి. వ్యవసాయం, పర్యాటకం, సేవలు పైనే ఈ ప్రాంతం ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. ఒకవంక పాకిస్తాన్, మరోవంక విదేశీ సాయాలతోనే పిఓకె మనుగడ సాగిస్తోంది. దాదాపు 87% పిఓకె కుటుంబాలకు వ్యవసాయ భూములు ఉన్నాయి. పిఓకెలో ద్రవ్యోల్బణ ఒత్తిడి ఎక్కువగానే ఉంది. దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు తలెత్తుతున్నాయి. పాకిస్తాన్ ప్రభుత్వ ఉదారవాద విధానాలు, నిరుద్యోగం, అధిక వలసలు ఇవన్నీ తీవ్ర సమస్యలుగా వెంటాడుతున్నాయి. నిరుద్యోగ రేటు 33% వరకు ఉంది. ఉపాధి కోసం యువత గల్ఫ్‌దేశాలకు వలసపోతున్నారు.గత కొన్ని రోజులుగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది.అసలే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటం, పిఓకెలో ఉన్న వనరులను స్థానిక ప్రజలకు కాకుండా పాక్‌లోని ఇతర ప్రాంతాలకు ప్రభుత్వం తరలించుకుపోతుండడంతో స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోంది. ఇక్కడి జలవిద్యుత్‌ను పాకిస్థాన్‌లోని ఇతర ప్రాంతాలు, నగరాలకు సరఫరా కోసం తరలిస్తున్నారని స్థానికులు ధ్వజమెత్తుతున్నారు. హక్కుల కోసం ప్రజలు వీధికెక్కుతున్నారు. ఈ పరిణామాలన్నీ పిఓకెపై పాకిస్థాన్ ప్రభుత్వ పట్టుకోల్పోడానికి దోహదం చేస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ గమనించి పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తమ పాలన లోకి తెచ్చుకోవాలని భారత ప్రధాని మోడీ ఆకాంక్షిస్తున్నారు. అంతేకాదు చర్చల్లో ఇదే ప్రధాన అజెండాగా నిలుస్తోంది.

## వైసీపీకి మరో బిగ్ షాక్..!

### మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ రాజీనామా

రాయచోటి : వైఎస్ఆర్ సీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఏపీలో ఇదివరకే ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు ఇదివరకే పార్టీని వీడారు. తాజాగా వైసీపీకి మరో ఎమ్మెల్సీ రాజీనామా చేశారు. ఏపీ శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం వైఎస్ఆర్సిపి కి రాజీనామా చేశారు. మరోవైపు ఎమ్మెల్సీ పదవికి సైతం ఆమె రాజీనామా చేశారు, ఈ మేరకు మండలి చైర్మన్ కు లేఖ సైతం రాశారు. వ్యక్తిగత సిబ్బంది ద్వారా తన రాజీనామా లేఖను మండలి చైర్మన్ కు ఆమె పంపినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో 2020 జూలైలో ఎమ్మెల్సీగా జాతీయ ప్రాణం ను గవర్నర్ నామినేట్ చేశారని తెలిసింది. రాయలసీమలోని అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన జకియాఖానం గత కొంతకాలం నుంచి వైసీపీలో అసంతృప్తిగా ఉన్నారు. ఇదివరకే ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, కళ్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జయ మంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. తాజాగా జకియా ఖానం సైతం రిజైన్ చేయడంతో రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీల సంఖ్య ఆరుకు చేరింది.

## జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

### భూకబ్జా కేసులో సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్

### దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని షరతులు

న్యూఢిల్లీ : ఆర్మూర్ మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డికి సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. మొయినాబాద్ ప్రాంతంలో ప్రైవేటు భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ వ్యవహారంలో దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. గతంలో ఇదే భూ వివాదానికి సంబంధించి జీవన్ రెడ్డి దాఖలు చేసుకున్న పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దర్యాప్తు ప్రక్రియకు సంపూర్ణంగా సహకరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జీవన్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.సుప్రీంకోర్టులో ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, జీవన్ రెడ్డి తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది, ఇదే కేసుకు సంబంధించి ఆయన కుటుంబ సభ్యులకు ఇప్పటికే బెయిల్ లభించిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం, జీవన్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని, విచారణ ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు కల్పించరాదని స్పష్టం చేసింది. ఒకవేళ దర్యాప్తునకు సహకరించని పక్షంలో, సంబంధిత విచారణాధికారులు చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సుప్రీంకోర్టు వెసులుబాటు కల్పించింది.

## వైసీపీకి వరుస షాక్‌లు

### కడప మేయర్ సురేశ్‌బాబుపై అనర్హత వేటు

ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా వైసీపీ నేత, కడప మేయర్ సురేశ్‌బాబుపై ఏపీ ప్రభుత్వం అనర్హత వేటు వేసింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయనను మేయర్ పదవి నుంచి తొలిగించింది. అవినీతి ఆరోపణలతో పాటు ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డిని అవమానించడం, కుటుంబ సభ్యులకు అక్రమంగా కాంట్రాక్టులు కట్టబెట్టడంపై గత మార్చి 24న సురేశ్‌బాబుకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఇప్పటికే ఆయనపై రూ. 35లక్షల మేర అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 23న ఏడుగురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. అయితే, వారిని సురేశ్‌బాబు సస్పెండ్ చేయడం తీవ్ర రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆయనను విజిలెన్స్ నివేదిక ఆధారంగా మేయర్ బాధ్యతల నుంచి తప్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల సమావేశం

న్యూఢిల్లీ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ సహా త్రివిధ దళాధిపతులు భేటీ అయ్యారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను సైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి సమర్పించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధ దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, కట్టుదిట్టమైన చర్యలను ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ప్రశంసించారు."రక్షణ దళాల అధిపతి జనరల్ అనిల్ చౌహాన్, సైన్యాధ్యక్షుడు జనరల్ ఉపేంద్ర ద్వివేది, వైమానిక దళాల అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావికా దళాల అధిపతి అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారతదేశం యొక్క ప్రతిస్పందనను అద్భుతమైన విజయంగా మార్చిన సాయుధ దళాల శౌర్యం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు" అని రాష్ట్రపతి భవన్ తన ట్వీట్‌లో పేర్కొంది.

## బేగంపేట పైవంతెనకు త్వరలో మరమ్మతులు

### రూ.14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టనున్న బల్దియా

హైదరాబాద్ : బేగంపేట పైవంతెనకు మంచి రోజులు రాబోతున్నాయి. వాహనదారులు బయటికి వెళ్లే సమయంలో ట్రాఫిక్? ఎక్కువగా ఉండడం అలాగే అక్కడి రోడ్లు బాగోలేకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్కడ జరిగే ప్రమాదాలను తగ్గించేందుకు రూ.14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టాలని బల్దియా నిర్ణయించింది.బేగంపేట పైవంతెన నిర్మించేందుకు పనులు మొదలు పెట్టాలని, దీంతో ప్రాజెక్టుల విభాగం టెండరు నోటిఫికేషన్ విడుదల చేశారు. కంటోన్మెంట్‌లోని ఆర్.కె.పురం ఆర్వోబీ మరమ్మతులకూ టెండరు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పైవంతెన పనులను ఏడాదిన్నరలోగా పూర్తి చేయాలనుకుంటోంది. పనుల సమయంలో వంతెనపై వాహనాల రాకపోకలు నిలిపివేసి ట్రాఫిక్?కి ఎలాంటి ఇబ్బందులు రాకుండా దారి మళ్లింపు చేపట్టాల్సి ఉంది.బేగంపేట రైల్వేస్టేషన్ వద్ద 1980లో పైవంతెనకు అప్పటి సీఎం టి.అంజయ్య శంకుస్థాపన చేశారు. మూడేళ్లకు పూర్తయింది. సికింద్రాబాద్, బేగంపేట మధ్య రాకపోకలకు అడ్డంకి తొలగినా రోజురోజుకూ రద్దీ పెరిగిపోయింది. దీంతో కొన్నేళ్లకు పాత సీఎం క్యాంపు కార్యాలయం నుంచి ఆర్వోబీని అనుసంధానం చేస్తూ మరో వంతెనను నిర్మించారు.40 ఏళ్ల కిందటి పిల్లర్ల మధ్య స్లాబుల అంచులు దెబ్బతిన్నాయి. స్లాబుల మధ్య ఎక్కువ దూరం పెరగడం, పిల్లర్లపై బేరింగులు బాగా దెబ్బతినడంతో ప్రమాదకరంగా మారింది. సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనాలు తరచూ అదుపుతప్పి పడిపోతున్నాయి. బేగంపేట వైపు వచ్చే వాహనాలు విభాగినిని ఢీకొంటున్నాయి. బేరింగులను మార్చి స్లాబులు, గడ్డర్లను చక్కదిద్దుతామని, ఇంజక్షన్ విధానంలో ఫైన్ సిమెంట్‌ను దెబ్బతిన్న కాంక్రీటు దిమ్మెల్లోకి జొప్పించి మైక్రో కాంక్రీటింగ్‌తో పగుళ్లను త్వరలో పూర్తి చేస్తామని ఇంజినీర్లు తెలిపారు.బేగంపేట ఆర్వోబీ కింద రెండు నిరాశ్రయుల కేంద్రాలున్నాయి. దాదాపు 200 మంది వాటిలో ఆశ్రయం పొందుతున్నారు. కొంతమందిని వేరే కేంద్రాలకు తరలించాలని కోరుతూ యూసీడీ(అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్) అధికారులకు బల్దియా ఇంజినీర్లు లేఖ రాశారు. కొత్త పైవంతెనపై ఈ రెండేళ్లపాటు ఆయా కేంద్రాలను ఇతర ప్రాంతాల్లో నిర్వహించడం లేదా పూర్తిగా తొలగించే మార్గాలపై జీహెచ్ఎంసీ ఆలోచిస్తోంది.ఈసీఐఎల్, సైనిక్‌పురిని కంటోన్మెంట్‌తో కలిపే ఆర్.కె.పురం ఆర్వోబీ వరకు కొన్ని సంవత్సరాల నాటిది. పగుళ్లు, స్లాబుల మధ్య ఎక్కువ దూరం పెరగడంతో వాహనాల రాకపోకలకు సమస్యగా మారింది. లాలాపేట, అడిక్‌మెట్ ఆర్వోబీల మాదిరి ఆర్.కె.పురం ఆర్వోబీకి రూ.4.6 కోట్లతో మరమ్మతులు నిర్వహిస్తామని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.

## వేములవాడలో వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛదంగా బంద్

### వేములవాడ ఆలయం వివాదంపై బంద్‌కు పిలుపు

### అందరితో చర్చించండంటూ మంత్రి దిశానిర్దేశం

వేములవాడ : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే శంకుస్థాపన చేసింది. పనులు కూడా ప్రారంభించింది. దాదాపు.. రెండెళ్ల వరకు కూడా భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం ఉండదు. అయితే.. పూజాలు, అభిషేకాలు మాత్రం జరుగుతుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ క్రమంలో రాజన్న ఆలయం డెవ్ లప్ మెంట్ పనుల్ని స్వాగతిస్తునే.. మరోవైపు స్థానిక ప్రజలు, భక్తులు.. రెండెళ్ల పాటు స్వామి వారి దర్శనం కల్పించకుండా ఉండే నిర్ణయంను వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. ఇది తమ మనోభావాలకు చెందిన అంశమన్నారు. ఈరోజు వేముల వాడ వ్యాప్తంగా వ్యాపారులు, భక్తులు, స్థానికులు బంద్ ను పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో వేముల వాడలో ఎక్కడికక్కడ శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు గట్టి బందో బస్తు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా.. వేముల వాడ వివాదంపై తాజాగా...మంత్రి కొండా సురేఖ రియాక్ట్ అయ్యారు. రాజన్న దేవాలయ కమిషనర్, ఈవో ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజన్న ఆలయం విస్తీర్ణం పెంపుపై అపోహాలపై చర్చించారు. కేవలం భక్తుల సౌకర్యం కోసమే.. ఆలయం విస్తీర్ణం పెంపును చేపట్టామని దేవాలయ అధికారులు స్పష్టం చేశారు. ఆలయం విస్తీర్ణంపై ప్రజల్లో ఉన్న అపోహల్ని తొలగించి, అన్ని వర్గాల ప్రజలతో చర్చించాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## భర్త అక్రమ సంబంధం భార్య పట్ల క్రూరత్వం కిందికి రాదు

### ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ : భర్తకు వివాహేతర సంబంధం ఉన్నంత మాత్రాన అది భార్య పట్ల క్రూరత్వంగానీ, ఆమె ఆత్మహత్యకు ప్రేరేపణగానీ కాబోదని ఢిల్లీ హైకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. మృతురాలిని ఉద్దేశపూర్వకంగా వేధించినట్లు లేదా హింసించినట్లు నిరూపించనంత వరకు దీనిని నేరంగా పరిగణించలేమని పేర్కొంది. వివాహం జరిగిన ఐదేళ్ల లోపే, 2024 మార్చి 18న అత్తవారింట్లో అనుమానాస్పద రీతిలో మరణించిన భార్య కేసులో, ఐపీసీ సెక్షన్లు 498%ూ% (క్రూరత్వం), 304-%దీ% (వరకట్న మరణం), 306 (ఆత్మహత్యకు ప్రేరేపణ) కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడైన భర్తకు ఈ సందర్భంగా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కేసులో నిందితుడైన భర్తకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. ఇందుకు మద్దతుగా కొన్ని వీడియోలు, చాట్ రికార్డులను కూడా కోర్టు ముందుంచారు. అయితే, జస్టిస్ సంజీవ్ నరులా ధర్మాసనం ఈ వాదనలను పరిశీలించింది. "ఒకవేళ అలాంటి సంబంధం ఉందనుకున్నప్పటికీ, ఆ సంబంధాన్ని మృతురాలిని వేధించేలా లేదా హింసించేలా కొనసాగించినట్లు రుజువు చేస్తే తప్ప, కేవలం వివాహేతర సంబంధం ఉన్నంత మాత్రాన అది ఐపీసీ సెక్షన్ 498%ూ% కింద క్రూరత్వంగానీ, సెక్షన్ 306 కింద ఆత్మహత్యకు ప్రేరేపణగానీ కాదని చట్టం స్పష్టం చేస్తోంది" అని కోర్టు వ్యాఖ్యానించింది. అంతేకాకుండా, వివాహేతర సంబంధం అనేది ఐపీసీ సెక్షన్ 304%దీ% (వరకట్న మరణం) కింద నిందితుడిని దోషిగా నిర్ధారించడానికి తగిన ఆధారం కాదని కోర్టు అభిప్రాయపడింది. వేధింపులు లేదా క్రూరత్వం అనేవి వరకట్న డిమాండ్లతో ముడిపడి ఉండాలని, లేదా మరణానికి కొంతకాలం ముందు జరిగిన నిరంతర మానసిక హింస అయి ఉండాలని స్పష్టం చేసింది. నిందితుడు మార్చి 2024 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడని, దర్యాప్తు పూర్తయి చార్జిషీట్ కూడా దాఖలు చేసినందున, ఇకపై అతడిని నిర్బంధంలో ఉంచడం వల్ల ప్రయోజనం లేదని కోర్టు పేర్కొంది. విచారణ కూడా సమీప భవిష్యత్తులో ముగిసే అవకాశం లేదని తెలిపింది. సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం గానీ, నిందితుడు పారిపోయే అవకాశం గానీ లేదని కోర్టు వ్యాఖ్యానించింది. బెయిల్ మంజూరు చేయడం అనేది శిక్షించడం లేదా నిరోధించడం కాదని, అది నిందితుడి హక్కు అని గుర్తు చేసింది. మృతురాలి కుటుంబ సభ్యులు మాత్రం, నిందితుడికి తన సహోద్యోగినితో వివాహేతర సంబంధం ఉందని, ఈ విషయంపై ప్రశ్నించినందుకు ఆమెను శారీరకంగా హింసించాడని ఆరోపించారు. అంతేకాకుండా, తాను కొన్న కారు ఈఎంఐలను మృతురాలి కుటుంబం నుంచి చెల్లించాలని తరచూ ఒత్తిడి తెస్తూ, గృహహింసకు పాల్పడేవాడని కూడా వారు తెలిపారు. అయితే, మృతురాలు బతికున్నప్పుడు గానీ, ఆమె కుటుంబ సభ్యులు గానీ వరకట్న వేధింపులకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు చేయలేదని కోర్టు గమనించింది. ఈ అంశం, వరకట్న సంబంధిత వేధింపుల ఆరోపణల తక్షణతను, విశ్వసనీయతను ప్రాథమికంగా బలహీనపరుస్తోందని కోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో, రూ.50,000 వ్యక్తిగత పూచీకత్తుతో పాటు, అంతే మొత్తానికి ఇద్దరు హామీదారులు సమర్పించాలన్న షరతుపై నిందితుడిని విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది.

## ఆంధ్రప్రదేశ్ గ్రూప్1 పేపర్లను ప్రైవేటు టీచర్లతో దిద్దించారా?

ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్- 1 పరీక్షల జవాబు పత్రాల వాల్యుయేషన్ కేసుకు సంబంధించి పోలీసులు కోర్టుకు వెల్లడించిన అంశాలు చర్చనీయాంశంగా మారాయి. యూనివర్సిటీ ప్రొఫెసర్లతో దిద్దించాల్సిన గ్రూప్-1 పేపర్లను.. నిబంధనలు పక్కనపెట్టి, ప్రైవేటు టీచర్లతో మొక్కుబడిగా దిద్దించినట్టు తమ విచారణలో తేలిందని పోలీసులు చెబు తున్నారు. ఏపీపీఎస్‌సీ సమక్షంలో వర్సిటీల్లోని కళాశాలల్లో మూల్యాంకనం చేయాల్సిన పేపర్లను అసలు సంబంధం లేని ఓ థర్డ్ పార్టీతో దిద్దించారని కోర్టుకు నివేదించారు. అయితే, నిబంధనల మేరకే మూల్యాంకనం చేయించామని ఈ కేసులో ఏ- గా ఉన్న ఐపీఎస్ అధికారి, అప్పట్లో ఏపీపీఎస్‌సీ కార్యదర్శిగా ఉన్న సీతారామాంజనేయులు న్యాయాధికారి వద్ద హాజరు పరిచిన సమయంలో చెప్పారు. ఈ కేసులో ఏ2గా ఉన్న మధుసూదన్.. సీతారామాంజనేయులు ఒత్తిడి చేయడం వల్లే ఈ మూల్యాంకనం కాంట్రాక్టు తీసుకున్నానని చెప్పినట్లు పోలీసులు న్యాయాధికారికి ఇచ్చిన రిపోర్టులో పేర్కొన్నారు. .అసలేం జరిగింది? ఆంధ్రప్రదేశ్‌లో 2018 డిసెంబర్ 31న 169 గ్రూప్-1 పోస్టుల భర్తీకి అప్పటి టీడీపీ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చింది. అదే ఏడాది మే 26న గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించారు, నవంబర్ 1న ఫలితాలు విడుదలయ్యాయి. 9,679 మంది అర్హత సాధించగా 6,807 మంది 2020 డిసెంబరు 14 నుంచి 20 వరకు జరిగిన మెయిన్స్ పరీక్షలు రాశారు. అప్పట్లో కోవిడ్ ఉధృతంగా ఉండటంతో సంప్రదాయ విధానంలో కాకుండా డిజిటల్ విధానంలో మూల్యాంకనం చేసి ఫలితాలు విడుదల చేస్తామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు 2021 ఏప్రిల్ 28న ఏపీపీఎస్‌సీ ఫలితాలను విడుదల చేసింది. అయితే డిజిటల్ మూల్యాంకనం గురించి నోటిఫికేషన్‌లో పేర్కొనలేదని కొందరు అభ్యర్థులు వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు, ఫలితాల వెల్లడిపై స్టే విధించి, సంప్రదాయ విధానంలోనే మూల్యాంకనం చేయాలని ఆదేశాలిచ్చింది. కేసు ఎప్పుడు పెట్టారంటే.. ఏపీపీఎస్‌సీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపణలు చేసిన తెలుగుదేశం.. అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ చేపట్టింది. ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి అందిన నివేదిక మేరకు సీతారామాంజనేయులు, మధుసూదన్‌పై కేసు నమోదు చేసి విచారణ జరపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ డీజీపీకి ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలోనే పి.సీతారామాంజనేయులుపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో గత నెలాఖరులో కేసు నమోదైంది. మోసం, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, సాక్ష్యాల తారుమారు, నేరపూరిత కుట్ర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, విచారణాధికారిగా నందిగామ ఏసీపీ ఏడీజీ తిలక్‌కి బాధ్యతలు అప్పగించారు. ప్రత్యేక బృందాలతో విచారణ చేపట్టిన తిలక్... హైదరాబాద్‌లో ఉన్న ఏ?2 పమిడి కాల్వ మధుసూదన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. ఇప్పటికే ముంబయి నటి జత్వానీ కేసులో రిమాండ్‌లో ఉన్న సీతారామాంజనేయులును ఈ కేసులో పీటీ వారెంట్ కింద విజయవాడలోని ఒకటో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో గత గురువారం హాజరుపరచగా, ఏపీపీ వాదనల తర్వాత న్యాయాధికారి మే 22 వరకు రిమాండ్ విధించారు. 'నాకు తెలియకుండానే అన్నీ చేశారు' '2021 నవంబర్ 26 వరకు నేను ఏపీపీఎస్‌సీ ఛైర్మన్‌గానే ఉన్నాను. నేను ఉన్నప్పుడే మెయిన్స్ పరీక్షలు జరిగాయి. నేను ఛైర్మన్‌గా ఉండగానే నాకు సంబంధం లేకుండా అన్నీ చేసేవాళ్లు. ఆ తర్వాత కార్యదర్శిగా పీఎస్ఆర్‌ను నియమించారు. దీంతో అంతా ఆయన ఇష్టారాజ్యమైంది' అని గతంలో ఏపీపీఎస్‌సీ ఛైర్మన్‌గా పనిచేసిన ఉదయభాస్కర్ అంటున్నారు. గ్రూప్ పరీక్షలు రాసిన అభ్యర్థుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నపై మాట్లాడుతూ.. 'ప్రస్తుతం ఆ విషయం కోర్టులో ఉంది. ఇప్పటికే అపాయింట్‌మెంట్‌లు అయిపోయాయి. మొదట ప్రభుత్వం, సర్వీస్ కమిషన్ అండర్ టేకింగ్ తీసుకుని, అపాయింట్‌మెంట్‌లకు అనుమతిచ్చింది కోర్టు. ఆ తర్వాత విచారణలో నియామకాల్ని రద్దు చేసింది సింగిల్ జడ్జి బెంచీ. దీంతో, తీర్పును డివిజన్ బెంచీలో అప్పీల్ చేసింది ఏపీపీఎస్‌సీ. విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది ' అని వివరించారు.

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

### 48 మంది పౌరుల మృతి, భారీ ప్రాణ నష్టం

గాజా : పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న ఘర్షణలతో గాజా ప్రాంతం మరోసారి దాడులతో దద్దరిల్లుతోంది. ఉత్తర గాజాలోని నివాస ప్రాంతాలపై మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర గాజాలోని జబాలియా ప్రాంతంలో ఇళ్లపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దుర్ఘటనలో 48 మంది పౌరులు మరణించగా, వారిలో 22 మంది చిన్నారులు ఉన్నారని స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అనేక నివాస భవనాలు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన ఒప్పందంలో భాగంగా హమాస్ ఒక ఇజ్రాయెల్-అమెరికన్ బందీని విడుదల చేసిన కొద్దిసేపటికే ఈ దాడులు జరగడం గమనార్హం. మరోవైపు, గాజాలో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. దీంతో యుద్ధ విరమణ ఒప్పందంపై నెలకొన్న ఆశలు సన్నగిల్లాయి. ఇటీవల ఇజ్రాయెల్‌పై హూతీలు జరిపిన దాడుల పట్ల నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హూతీలను కచ్చితంగా ఎదుర్కొంటామని, గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను వారు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈసారి దాడులు తీవ్రంగా ఉంటాయని, బాంబుల మోతలతో హోరెత్తిస్తామని ఆయన అన్నారు.




# ఓజీ నుంచి క్రేజీ అప్‌డేట్..!

పవన్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న సినిమా ఓజీ. రాజకీయాల్లో బిజీగా మారిన తర్వాత పవన్ వెండి తెరపై పెద్దగా కనిపించలేదు. అయితే ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను శరవేగంగా పూర్తి చేసే పనిలో పడ్డారు పవన్. ప్రస్తుతం పవన్ నటిస్తున్న చిత్రాల్లో ఓజీ ఒకటి. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు సంబంధించిన ప్రీలుక్ ఇప్పటికే చిత్రంపై భారీగా అంచనాలను పెంచేసిన విషయం తెలిసిందే. ఆ తరవాత విడుదలైన గ్లింప్స్ వీడియోతో టాలీవుడ్‌ను మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. నిజానికి ఈ సినిమాను గతేడాది విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే పవన్ రాజకీయాల్లో బిజీగా మారడంతో సినిమా విడుదల వాయిదా పడింది. ఇటీవల కొన్ని వారాలుగా షూటింగ్ నిలిచిపోయిన ఈ చిత్రం తిరిగి సెట్స్ పైకి వచ్చేసింది. కెమెరా టీమ్‌లోని ఒక సభ్యుడు ట్విట్టర్ ద్వారా "ఈ రోజు %నూ+% షూటింగ్ తిరిగి మొదలైంది" అంటూ ఓ ట్వీట్ చేయగా, అదే ట్వీట్‌ను %ఉఒ% ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా రీట్వీట్ చేస్తూ "మళ్లీ మొదలైంది.. ఈసారి మోగిపోద్ది" అంటూ పవన్ ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహం రేపింది. దీంతో 'ఒ%నూ+అండుఏఎ%' అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నారు. గతంలో 'పంజా' సినిమాలో కొద్దిగా గ్యాంగ్‌స్టర్ షేడ్స్ ఉన్న పాత్ర చేసిన పవన్, ఈసారి పూర్తి స్థాయి బ్రూటల్ గ్యాంగ్‌స్టర్‌గా తెరపై సందడి చేయనున్నారు. అంతే కాదు, ఈ చిత్రంలో పవన్ మూడు విభిన్న పాత్రలతో కనిపించబోతున్నట్లు సమాచారం.



# ఆమెలో నాకు అదే నచ్చింది

**కొత్త గర్ల్‌ఫ్రెండ్ గురించి చెప్పిన అమీర్‌ఖాన్**





బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ ఆమీర్ ఖాన్. సినిమాలతో పాటు తన వ్యక్తిగత జీవితంతోనూ నిత్యం వార్తల్లో నిలుస్తోన్న ఆయన ఇప్పుడు మరోసారి నెట్టింట ట్రెండ్ అవుతున్నారు. ఇప్పటికే రెండు సార్లు పెళ్లి చేసుకుని, తన ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన ఆమీర్ ఖాన్ జీవితంలోకి మళ్లీ కొత్త ప్రేమ ప్రవేశించిందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఆమీర్ ఖాన్ ఓ యువతితో డేటింగ్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తుంది. ఆమె పేరు గౌరి. ఆమీర్ ఖాన్ రీసెంట్ గా తన 60వ పుట్టినరోజు సందర్భంగా కొత్త స్నేహితురాలిని పరిచయం చేశాడు. ఇప్పుడు గౌరి ఆమీర్ ఖాన్ లో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించింది. ఈకామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ముందుగా ఆమీర్ ఖాన్ మాట్లాడుతూ.. గౌరీలో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించాడు. 'నన్ను ప్రశాంతంగా ఉంచే, నాకు పీస్ ను ఇచ్చే భాగస్వామి కోసం నేను వెతుకుతున్నాను.' గౌరికి ఆ లక్షణాలు ఉన్నాయి అనిఆమీర్ ఖాన్ అన్నారు. అలాగే గౌరీ మాట్లాడుతూ.. 'నాకు మంచి వాడు, సౌమ్యుడైన, శ్రద్ధగల వ్యక్తి అవసరం.' "అప్పుడు నేను ఆమీర్ ఖాన్ ను కలిశాను" అని గౌరి తెలిపింది. ఆమీర్ ఖాన్, గౌరీ 25 సంవత్సరాలుగా ఒకరికొకరు తెలుసు. 25 సంవత్సరాలుగా తెలిసినప్పటికీ ఇద్దరి మధ్య అంతగా మాటలు ఉండేవి కావు. "మేము ఒకటిన్నర సంవత్సరం క్రితం మళ్ళీ పరిచయమయ్యాము" అని ఆమీర్ ఖాన్ అన్నారు. గౌరి బెంగళూరులో పెరిగింది. అతను సౌత్ సినిమాల అభిమాని. ఆమె పెద్దగా హిందీ సినిమాలు చూడలేదు. గౌరీ ఏదాది క్రితం ఆమీర్ నటించిన 'దిల్ చాహ్తా హై', 'లగాన్' సినిమాలు చూసిందట. ఇక ఆమీర్ ఖాన్ మార్చి 14, 1965న జన్మించాడు. అదేవిధంగా, గౌరి ఆగస్టు 21, 1978న జన్మించింది. ఇద్దరి మధ్య దాదాపు 14 సంవత్సరాలగ్యాప్ ఉంది. ఈ విషయం గురించి బాలీవుడ్ లో చాలా చర్చ జరుగుతోంది.

# క్రికెటర్‌తో ప్రేమలో తమన్నా!!

తమన్నా గురించి సౌత్ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తన అందం, అభినయంతో తనకంటూ ప్రత్యేక పేరు సంపాదించుకుంది. ఈ క్రమంలో గతంలో ఈ హీరోయిన్ గురించి వైరల్ అయిన ఒక వార్త ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సౌత్ ఇండియాలో అన్ని భాషల్లో నటించింది హీరోయిన్ తమన్నా. ఇక సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా తనకంటూ మంచి పేరు సంపాదించుకుంది. ముఖ్యంగా తమిళ, తెలుగు ఇండస్ట్రీలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది ఈ హీరోయిన్. ప్రస్తుతం సినిమాలతోనే కాకుండా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల్లో కూడా వెబ్ సిరీస్ తో తన హవా కొనసాగిస్తుంది. ఇక తమన్నా గత కొద్దిరోజులు నుంచి విజయవర్మతో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తమ ప్రేమని అధికారికంగా వెల్లడించడమే కాకుండా ఎన్నో ఈవెంట్స్ లో కలిసి కనిపించి మీడియా ముందర హల్చల్ చేశారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ కొద్దిరోజుల నుంచి మాత్రం వీరిద్దరూ బ్రేకప్ అయ్యారు అనే వార్త తెగ వైరల్ అవుతుంది. అయితే తమన్నా గురించి రూమర్స్ కొత్తేమీ కాదు. గతంలో కూడా ఒక పెద్ద రూమర్ తెగ వైరల్ అయింది. అదేమిటి అంటే స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ.. తమన్నా అప్పట్లో ప్రేమించుకున్నారు అని తెగ వినిపించింది. అయితే వీరిద్దరూ కూడా ఈ విషయం గురించి ఎప్పుడూ అధికారికంగా వెల్లడించలేదు. ఇక ఆ తరువాత కొన్ని విభేదాలు వల్ల విడిపోయారని అప్పుడే విరాట్ కోహ్లీ అనుష్క శర్మతో ప్రేమలో పడి పెళ్లి చేసుకున్నారు అన్న వార్తలు వచ్చాయి.. ఇట్లో నిజం ఎంతుందో తెలియదు కానీ ఈ మధ్య విరాట్ కోహ్లీ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సమయంలో.. ఈ రూమర్ కూడా మరోసారి వినిపిస్తోంది.

# యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'వర్జిన్ బాయ్స్'

ఫ్యామిలీతో చూసే సినిమాలు కొన్ని ఉంటే... స్నేహితులతో కలిసి చూసే ఫిలిమ్స్ కొన్ని ఉంటాయి. యూత్ చూసే మూవీస్ కొన్ని ఉంటాయి. 'వర్జిన్ బాయ్స్' అయితే యూత్ చూసే సినిమా అని చెప్పాలి. గీతానంద్, మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'వర్జిన్ బాయ్స్'. ఇందులో శ్రీహాన్, రోనిత్, జెన్నిఫర్, అన్షులా, సుజిత్ కుమార్, అభిలాష్ ఇతర ప్రధాన తారాగణం. ఇదొక యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ. ఈ సినిమాకు దయానంద్ దర్శకత్వం వహించారు. రాజ్ గురు ఫిల్మ్స్ పతాకం మీద రాజా దరపునేని ప్రొడ్యూస్ చేశారు. ఈ మూవీ టీజర్ తాజాగా రిలీజ్ అయ్యింది. అవుట్ అండ్ అవుట్ యూత్ ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా 'వర్జిన్ బాయ్స్'ను తీసినట్టు టీజర్ చూస్తుంటే అర్థం అవుతోంది. రొమాన్స్ అండ్ అడల్ట్ కామెడీని గట్టిగా దట్టించారు. స్మరణ్ సాయి సంగీతం టీజర్‌లో జోష్ పెంచగా... వెంకట ప్రసాద్ సినిమాటోగ్రఫీ ఎస్సెట్‌గా నిలిచింది. గీతానంద్, మిత్రా శర్మ మధ్య కెమిస్ట్రీ యూత్ ఆడియన్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. మోడ్రన్, న్యూ ఏజ్ కాలేజ్ లైఫ్ - యూత్ లైఫ్ స్టైల్ చూపించే సినిమా అని అర్థం అవుతోంది. 'బిగ్ బాస్' ఫేమ్ శ్రీహాన్ క్యారెక్టర్ - కామెడీ టైమింగ్ జనాలకు నచ్చేలా ఉంది. వేసవిలో 'వర్జిన్ బాయ్స్'ను థియేటర్లలోకి తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'వర్జిన్ బాయ్స్' నిర్మాత రాజా దరపునేని మాట్లాడుతూ... "యూత్ అందరికీ కనెక్ట్ అయ్యేలా మా సినిమాను తీర్చిదిద్దాం. యూత్ ఫుల్ సినిమాలకు భిన్నంగా కొత్త కథతో ఈ సినిమా తీశాం. రొటీన్ మూవీ అన్నట్టు కాకుండా మిగతా సినిమాలకు భిన్నంగా ఉంటుంది సినిమా" అని చెప్పారు.





# ఓటీటీలోకి హిట్ 3..

యువ హీరో నాని లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్ థియేటర్లలో ఘన విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. వాల్‌పోస్టర్ సినిమా, యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ప్రశాంతి త్రిపిర్నేని, నానిలు ఈ చిత్రాన్ని నిర్మించారు. రిలీజ్‌కి ముందే టీజర్స్, పోస్టర్లు, ట్రైలర్ ద్వారా భారీ అంచనాలు ఏర్పడిన ఈ సినిమా, మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. విడుదలైన తొలి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్‌తో దూసుకెళ్తున్న ఈ మూవీ, బాక్సాఫీస్ వద్ద 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. కొంతమంది విమర్శకులు సినిమాలో రక్తపాతం, హింస అధికంగా ఉన్నట్లు వ్యాఖ్యానించినప్పటికీ, నాని క్రేజ్ వల్ల ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తున్నారు. ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్స్ వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది.ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం మేరకు, నెట్‌ఫ్లిక్స్ హిట్-3 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది.

# భారీ హిట్ దిశగా సింగిల్

చిన్న సినిమాగా వచ్చి సంచలన విజయం సాధించింది సింగిల్. కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు హీరోగా కేతికా శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించారు. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు.. గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ పతాకాలపై విద్య కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరిలు సంయుక్తంగా సింగిల్ చిత్రాన్ని నిర్మించారు. వెన్నెల కిశోర్, వీటీవీ గణేష్, కల్పలత తదితరులు ఇతర కీలకపాత్రలు పోషించారు. సింగిల్ సినిమా బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? ఐదు రోజుల్లో ఈ సినిమా ఎన్ని కోట్లు వసూలు చేసింది ? అనే వివరాల్లోకి వెళితే.. సింగిల్ చిత్రాన్ని సుమారుగా 15 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందించగా, ఈ సినిమాకు దాదాపు 7 కోట్ల రూపాయలు జరిగినట్లుగా ఫిలింనగర్ వర్గాలు తెలిపాయి. సింగిల్ చిత్రం లాభాల్లోకి రావాలంటే రూ.8 కోట్ల షేర్.. రూ.16 కోట్ల గ్రాస్ వసూలు చేయాలని ట్రేడ్ పండితులు విలువ కట్టారు. మే 9న సుమారుగా తెలుగు రాష్ట్రాల్లో 400 స్క్రీన్లలో, ప్రపంచవ్యాప్తంగా 700 స్క్రీన్లలో సింగిల్ సినిమాను రిలీజ్ చేశారు. సింగిల్ మూవీకి తొలి రోజు ఇండియాలో రూ.2.5 కోట్ల ఓపెనింగ్స్ రాగా.. ప్రపంచవ్యాప్తంగా రూ.4.15 కోట్ల వసూళ్లు వచ్చినట్టు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. హీరో శ్రీవిష్ణు కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్స్ రాబట్టిన సినిమాగా సింగిల్ నిలిచింది. ఆ తర్వాత రెండో రోజు రూ.3.5 కోట్ల నెట్, మూడో రోజు రూ.3.55 కోట్ల నెట్, నాలుగో రోజు రూ.1.7 కోట్ల చొప్పున నాలుగు రోజుల్లో సింగిల్ మూవీ రూ.11 కోట్ల నికర వసూళ్లు సాధించింది. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన సింగిల్ మూవీకి యువత బ్రహ్మరథం పడుతున్నారు. శ్రీవిష్ణు - వెన్నెల కిషోర్ కామెడీతో థియేటర్లలో ప్రేక్షకులు పడిపడి నవ్వుకుంటున్నారు. ఐదో రోజైన మంగళవారం సింగిల్ మూవీకి 24.34 శాతం థియేట్రికల్ ఆక్యుపెన్సీ నమోదైనట్లు సాక్‌నిల్క్ తెలిపింది. ఐదో రోజు హైదరాబాద్‌లో 328, బెంగళూరులో 155, విజయవాడలో 99, విశాఖలో 119 షోలు పడినట్లు వెల్లడించింది. మంగళవారం సింగిల్ మూవీ ఇండియాలో నికరంగా రూ.1.33 కోట్లు రాబట్టింది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com